




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 14.05.2024 | సంపుటి : 10 సంచిక : 305 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# పోలింగ్ ప్రశాంతం

## తెలంగాణలో ముగిసిన ఓటింగ్ • సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం నమోదు

- 6 గంటల వరకు 75 శాతం వరకు నమోదు!
- తుది పోలింగ్ శాతంపై నేడు స్పష్టత
- హైదరాబాద్‌లో అతి తక్కువగా పోలింగ్
- అమరచింతలో మొరాయించిన ఈవీఎంలు
- కొడంగల్‌లో ఓటేసిన సీఎం రేవంత్ రెడ్డి
- చింతమడకలో ఓటేసిన కేసీఆర్ దంపతులు
- ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థులు, సినీ ప్రముఖులు



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ సమయం ముగిసింది. 6గంటల సమయానికి క్యూలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ ఉత్సాహంగా ప్రజలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో గతంలో కంటే పోలింగ్ శాతం పెరుగుతుందని ఎన్నికల అధికారులు అంచనా వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఉండటంతో రాత్రి 10 గంటల వరకు కొనసాగే అవకాశం కనిపిస్తోంది. పోలింగ్ సమయం ముగిసే సరికి దాదాపు75 శాతం పోలింగ్ నమోదైనట్టు తెలుస్తోంది. తుది పోలింగ్ శాతంపై మంగళవారం ఉదయానికి పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ చెదురుమదురు ఘటనల మినహా ప్రశాంతంగా ముగిసింది. మావోయిస్టు ప్రభావితప్రాంతాలైన ఐదు ఎంపీ నియోజకవర్గాల పరిధిలోని 13అసెంబ్లీ సెగ్మెంట్లు సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వరావుపేటలో సాయంత్రం 4గంటలకు పోలింగ్ ముగిసింది. జగిత్యాల జిల్లాలో ఓటేస్తూ ఫొటో తీసుకున్న జయరాజ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ పక్రియ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో

మిగతా 2లో..

## వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

### ఆదర్శంగా నిలిచిన సంగాయిపేట తండా

### 100 శాతం పోలింగ్ నమోదు

**మెదక్(జనంసాక్షి):** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటింగ్‌లో మెదక్ జిల్లాలోని సంగాయిపేట తండా వాసులు ఆదర్శంగా నిలిచారు. కొల్చారం మండలం సంగాయిపేట తండాలో 100 శాతం పోలింగ్ నమోదైంది. ఈ తండాలో

మిగతా 2లో..

## పోలింగ్‌కు విశేష స్పందన

- తెలంగాణలో ప్రశాంతంగా ఓటింగ్
- భద్రత మధ్య ఈవీఎంల తరలింపు
- రాష్ట్రవ్యాప్తంగా 38 కేసులు నమోదు
- సీఈవో వికాస్‌రాజ్ వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని సీఈవో వికాస్‌రాజ్ పేర్కొన్నారు. తుది ఓటింగ్ శాతం అనే వివరాలను రేపు వెల్లడిస్తామని తెలియజేశారు. ఇవాళ వివిధ కారణాలపై 38 కేసులు నమోదు చేసినట్లుగా

మిగతా 2లో..





## వందరోజుల పాలనకు ఈ ఎన్నికలు

# రెఫరెండం

### కేంద్రంలో ఇండియా కూటమి విజయం సాధిస్తోంది

### 75 ఏళ్ల మోడీకి పదవి ఎలా ఇస్తారు?: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కొడంగల్(జనంసాక్షి):** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 33.5 శాతం ఓట్లు వచ్చాయని.. ఈ ఎన్నికల్లో అంతకు మించివస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండమని తెలిపారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్‌లో కుటుంబస మేతంగా సీఎం రేవంత్ ఓటేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెప్టెంబర్

మిగతా 2లో..

## మాధవీలతపై కేసు నమోదు

ముస్లిం మహిళల నకాబ్ ఎత్తి చూసినందుకు ఎన్నికల అధికారుల చర్యలు

**హైదరాబాద్(జనంసాక్షి):** నాలుగో విడత లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీలత తన నియోజకవర్గంలోని ఓ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ సరళని పరిశీలించారు. బూత్‌లో కూర్చున్న ముస్లిం ఓటర్ల బురఖాలను తొలగించమని

మిగతా 2లో..

## అధికారమిస్తే దేశ మహిళల జీవితాలు మార్చేస్తాం

### కాంగ్రెస్ గ్యారంటీలతో పేదలకు మేలు • వీడియో సందేశంలో సోనియా గాంధీ



**దిల్లీ(జనంసాక్షి):** తమ మ్యానిఫెస్టోలో పేర్కొన్న గ్యారంటీలతో దేశంలో మహిళల స్థితిగతులు పూర్తిగా మారిపోతాయని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తెలిపారు. దేశంలో నెలకొన్న తీవ్ర సంక్షోభం వల్ల మహిళలు గడ్డుకాలం ఎదుర్కొంటున్నారని సోమవారం విడుదల చేసిన వీడియో సందేశంలో అన్నారు. అలాంటి వారందరికీ కాంగ్రెస్ హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల లబ్ధి చేకూరుతుందని తెలిపారు."స్వాతంత్ర్య సంగ్రామం మొదలుకొని నేటి ఆధునిక భారత నిర్మాణం వరకు మహిళల కృషి మరువలేనిది. కానీ, ద్రవ్యోల్బణం వల్ల నేడు వారు తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్నారు. వారి కష్టానికి న్యాయం చేకూర్చేందుకు కాంగ్రెస్ విప్లవాత్మక గ్యారంటీతో ముందుకొచ్చింది. మహాలక్ష్మి పథకంతో ప్రతి పేద మహిళకు సంవత్సరానికి రూ.1 లక్ష లభిస్తాయి" అని సోనియా గాంధీ హామీ ఇచ్చారు.తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే తాము అమలు చేస్తున్న గ్యారంటీల వల్ల అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని సోనియా పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు, ఆహార భద్రత వంటి విప్లవాత్మక చర్యల ద్వారా కోట్లాది మంది భారతీయులకు

మిగతా 9లో..



## భాజపాకు మళ్లీ అధికారం అసాధ్యం

### మోదీ ఈసారి గెలిస్తే దేశంలో మళ్లీ ఎన్నికలుండవు: ఖర్గే

**రాంచీ(జనంసాక్షి):** భాజపా మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి ముప్పు ఉందన్న ఆయన, ఈసారి మోదీ విజయం సాధిస్తే భవిష్యత్తులో ఎన్నికలు ఉండవన్నారు.ఝార్ఖండ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఖర్గే.. కేంద్ర ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు. 'రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయి. ప్రజలు ప్రమాదంలో ఉన్నారు. ప్రాథమిక హక్కులు లేకుంటే పౌరులు బానిసలుగా మారుతారు. మోదీ మరోసారి విజయం సాధిస్తే భవిష్యత్తులో ఎన్నికలు నిర్వహించరు.

మిగతా 2లో..

## రాయ్‌బరేలితో మా బంధం విడదీయలేనిది:రాహుల్

### భాజపా రిజర్వేషన్లు రద్దు చేసి, రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తోంది : కాంగ్రెస్ అగ్రనేత

### ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదు • రాయబరేలి ప్రచారంలో ప్రజల ప్రశ్నలకు రాహుల్ స్పందన



**లక్నో(జనంసాక్షి):** బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా రాయ్‌బరేలితో కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.ఇందిరా గాంధీ, సోనియా గాంధీ ఇక్కడి నుంచే పోటీ చేశారన్న రాహు ల్.. ఇది తమకు కర్మభూమి లాంటిదన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ మొన్నటి వరకు పోటీ చేస్తూ వచ్చారు. ఆమె స్థానంలో రాహుల్ గాంధీ పోటీలో ఉన్నారు. ఈ క్రమంలో సోమవారం ప్రియాంక గాంధీతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బీజేపీ, ఎన్డీయే సర్కారు వైఖరిపై ఆయన తీవ్రంగా స్పందించారు. కాగా ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఉత్తరప్రదేశ్ రాయ్‌బరేలీలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగిన విషయం తెలిసిందే. కేరళ వయనాడ్ ఎంపీ స్థానం మరోసారి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ ఆయన సిట్టింగ్ ఎంపీ. అలాగే,

మిగతా 9లో..

### ఇండియా కూటమి అధికారంలోకి వస్తే

## జూన్ 5నే నా విడుదల



కేజ్రీవాల్ ఆశాభావం

**దిల్లీ(జనంసాక్షి):** విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తాను తిహాడ్ జైలు నుంచి బయటకు వస్తానని దిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న విషయం తెలిసిందే. ఇండియా కూటమికి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగే మెజారిటీ వస్తే జూన్ 5నే తాను జైలు నుంచి విడుదలవుతానని ఆప్ కౌన్సిలర్లతో సోమవారం జరిగిన సమావేశంలో కేజ్రీవాల్ అన్నారు.దిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం నిమిత్తం జూన్ 1 వరకు

మిగతా 2లో..

## ముంబైలో గాలి వాన బీభత్సం

### భారీ హోర్డింగ్ కూలి 8 మంది మృతి.. 60 మందికి గాయాలు



**హైదరాబాద్(జనంసాక్షి):** ముంబయిలో ఈదురుగాలులతో కూడిన వర్షం పెను భీభత్సం సృష్టించింది. ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవేపై పంత్‌నగర్ వద్ద పోలీస్ గ్రౌండ్ పెట్రోల్ పంప్‌లో భారీ హోర్డింగ్ కూలిపోయింది.దీంతో

మిగతా 2లో..

## రోడ్డేస్తారా.. అయితేనే ఓటేస్తాం

### పలు జిల్లాల్లో కనీస మౌలిక వసతుల కోసం డిమాండ్లు

కనీస వసతుల కోసం ఓటర్లు భీష్మించారు. పోలింగ్ బూతులకు రాకుండా రహదారులపై ఆందోళనకు దిగారు. రోడ్డు కావాలంటూ ఒకచోట.. నీళ్లు, కరెంట్ కావాలని మరో చోట.. ఇతర పలు సమస్యలు పరిష్కరించాలని ఇంకోచోట స్థానికులు డిమాండ్లు వినిపించారు. ఏండ్ల తరబడి తిప్పలుపడుతున్నా పట్టించుకోకపోవడంతో ఆగ్రహం చెంది, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయకుండా నిరసన గళం వినిపించారు.



యాదాద్రి జిల్లాలో ధాన్యం కొనాలని రహదారిపై ధర్నా చేస్తున్న అన్నదాతలు

- ఓటేయకుండా ధర్నాలు, రహదారులపై బైఠాయింపులు
- తాగునీరు, విద్యుత్ సౌకర్యం లేదని నిరసనలు
- ధాన్యం కొంటేనే ఓటేస్తామని భీష్మించిన అన్నదాతలు



**జనంసాక్షి నెట్‌వర్క్, మే 13 (హైదరాబాద్)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బావోజిపేటలో గ్రామస్తులు ఓటింగ్‌ను బహిష్కరించడంతో ఓటింగ్ నిలిచిపోయింది. గ్రామానికి చేరుకునేందుకు రోడ్డు వేయాలని డిమాండ్ చేయాలని, త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు. ఇక ఓటింగ్ బహిష్కరించిన గ్రామస్తులతో చర్చించేందుకు అధికారులు రంగంలోకి దిగి.. వారితో చర్చలు జరిపారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం జగన్నాథపూర్ గ్రామ పంచాయితీ పరిధి బోరిగా గ్రామస్తులు ఓటింగ్‌ను బహిష్కరించారు. ప్రభుత్వాలు

మిగతా 2లో..



## ఎన్డీఏకు 400 సీట్లు పక్కా

### ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు చూస్తే అదే స్పష్టమవుతోంది

### ధీమా వ్యక్తం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

**పాట్నా(జనంసాక్షి):** ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు చూస్తే.. ఎన్డీఏ కూటమికి 400 సీట్లు వస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ దీమా వ్యక్తంచేశారు.ఎండలు లెక్క చేయకుండా ప్రజలు దేశం కోసం ఓటింగ్‌లో పాల్గొంటారన్నారు. ఆయన ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ కూటమికి 400 సీట్లు దాటవని, మోదీ పీఎం కాలేరన్న రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. "నేను ఆ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాను. దీనిపై చర్చ అవసరమే. బహుశా రాహుల్ ఎన్డీఏకు 399 లేదా 398 వస్తాయనుకుంటున్నాడేమో. అతడికి 400 ప్రామాణికం అనుకుంటా.. అందుకే అవి రావు అంటున్నాడు. మేము వస్తాయి అంటున్నాం. ఇదే తేడా..!ఇక ప్రధాని నేను అవుతానో లేదో అన్న వాదన విషయంలో మీరు రాహుల్‌వి, నావి 2014, 2019 ఎన్నికల ప్రసంగాలు, ప్రకటనలను ఒకసారి చూడండి. వారి పెద్ద నేత

మిగతా 2లో..

## లోక్‌సభ ఎన్నికలకు

# విశేషస్పందన

తెలిపారు.: రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లుగా తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన వికాస్‌రాజ్, రాష్ట్రంలో పోలింగ్ శాతం బాగానే నమోదైందని పేర్కొన్నారు. తుది ఓటింగ్ శాతం ఎంత అనేది రేపు వెల్లడిస్తామని తెలిపారు. ఇవాళ వివిధ కారణాలపై 38 కేసులు నమోదు చేశామని వివరించారు. జీపీఎస్ ఉన్న వాహనాల్లో ఈవీఎంలు తరలిస్తామన్నారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి రూ.330 కోట్లు సొత్తు స్వాధీనం చేసుకున్నట్లుగా వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 14 వందల కేంద్రాల్లో పోలింగ్ కొనసాగుతోందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాట్లు చేసినట్లుగా వివరించారు. ఈవీఎంలు తెల్లవారుజాము వరకు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరతాయని తెలిపారు. కచ్చితమైన పోలింగ్ శాతం రేపు మధ్యాహ్నం వరకు తెలుస్తుందన్నారు. పోలింగ్‌పై మంగళవారం స్క్రూటినీ ఉంటుందని, ఎక్కడైనా రీ-పోలింగ్ అవసరమైతే రేపు తెలుస్తుందని వివరించారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 6 గంటల లోపు క్యూలో ఉన్నవారికి అధికారులు ఓటువేసే అవకాశం కల్పించారు. క్యూలో నిలబడిన వారు పూర్తయ్యే వరకు పోలింగ్ కొనసాగింది. ఎన్నికల అధికారులు ఇప్పటికే ఈవీఎంలను సీజ్? చేశారు. పోలింగ్? కేంద్రాల నుంచి ఈవీఎంలను తరలించే ప్రక్రియ ప్రారంభమయ్యింది. ఎన్నికలు విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో యువత, సినీ, రాజకీయ ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద సందడి కనిపించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది. మావోయిస్టు ప్రాభల్యమున్న ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది.

## సీబీఎస్ఈ ఫలితాలు విడుదల

**– పదో తరగతిలో 93.60.. 12వ తరగతిలో 87.98శాతం ఉత్తీర్ణత**

**దిల్లీ(జనంసాక్షి):** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10, 12వ తరగతి ఫలితాలు వచ్చేశాయి.ఈ ఉదయం పన్నెండో తరగతి ఫలితాలను ప్రకటించిన బోర్డు.. తాజాగా పదో తరగతి రిజల్ట్స్‌ను ప్రకటించింది. విద్యార్థులు తాము సాధించిన స్కోరును వెబ్‌సైట్‌ల ద్వారా తెలుసుకోవచ్చు. రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. అలాగే, డిజీలాకర్, ఉమాంగ్ మొబైల్ యాప్‌ల ద్వారా కూడా రిజల్ట్స్ పొందొచ్చు. పదో తరగతిలో మొత్తం 93.60శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 2.12లక్షల మందికి 90శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. ఇందులో 47,983 మంది 95శాతానికి పైగా స్కోరు సాధించారు. అత్యధికంగా తిరువనంతపురంలో 99.75శాతం, విజయవాడలో 99.60 శాతం, చెన్నైలో 99.30శాతం, బెంగళూరులో 99.26శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఇక, ఈ ఏడాది 12వ తరగతిలో మొత్తం 87.98శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 91.52శాతం ఉత్తీర్ణతతో అమ్మాయిలు రాణించారు. 85.12శాతం మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. 1.16లక్షల మంది విద్యార్థులకు 90శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. ఇందులో 24,068 మంది విద్యార్థులు 95శాతానికి పైగా స్కోరు సాధించినట్లు బోర్డు వెల్లడించింది. అత్యధికంగా తిరువనంతపురంలో 99.91శాతం, విజయవాడలో 99.04శాతం, చెన్నైలో 98.47శాతం, బెంగళూరులో 96.95శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు 12వ తరగతి పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. విద్యార్థుల్లో అనారోగ్యకరమైన పోటీని నివారించేందుకు సీబీఎస్ఈ బోర్డు గత కొన్నేళ్లుగా మెరిట్ జాబితాలను వెల్లడించకూడదని నిర్ణయించిన విషయం తెలిసిందే.

## సీఎం పదవి నుంచి తొలగించాలనడం అవివేకం

**కేజ్రీవాల్‌కు వ్యతిరేక పిటిషన్‌పై సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ(జనంసాక్షి): కేజ్రీవాల్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని వేసిన పిటిషన్‌ని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం కేజ్రీవాల్‌ని ఈడీ, సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయన ఇటీవలే బెయిల్‌పై బయటకి వచ్చారు. అయితే జైలు శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని పేర్కొంటూ కాంతి భాటీ అనే వ్యక్తి ఏప్రిల్‌లో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ విచారణకు హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీం తలుపు తట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కేజ్రీవాల్‌ని సీఎం పదవి నుంచి తొలగించాలని అడిగే చట్టపరమైన హక్కు పిటిషనర్‌కి లేదని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీంతో కేజ్రీవాల్‌కి భారీ ఊరట లభించినట్లైంది.

## నార్త్ కొరియాలో వింత ఆంక్షలు

**లిప్‌స్టిక్‌వాడకంపై నిషేధం..**

**మేకప్‌లపైనా అక్కడ ఆంక్షలు**

**ప్యోంగ్యాంగ్(జనంసాక్షి):** ఉత్తర కొరియాలో కఠిన చట్టాలు అమలులో ఉన్నాయి. ఫ్యాషన్ అంశంలో కూడా వాటిని పాటిస్తున్నారు. కాస్మటిక్స్ యూజర్స్‌కు పెనాల్టీ విధిస్తున్నారు. ఎరుపు రంగు లిప్‌స్టిక్ పై ఉత్తర కొరియాలో తాజాగా నిషేధం విధించారు. నిజానికి ఎరుపు రంగుకు కమ్యూనిజంతో లింకు ఉన్నా.. ఆ రంగు లిప్‌స్టిక్‌ను నార్త్ కొరియా బ్యాన్ చేయడం గమనార్హం. ఎక్కువగా మేకప్ వేసుకున్నవాళ్లను నార్త్ కొరియన్లు పట్టించుకోరు. మేకప్ వేసుకోవడాన్ని పశ్చిమ దేశాల సంస్కృతిగా ఉత్తర కొరియన్లు భావిస్తున్నారు. ఎరుపు రంగు లిప్‌స్టిక్ వేసుకున్నవాళ్లు ఎక్కువ అట్రాక్టివ్‌గా కనిపిస్తారని కొరియన్లు భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ వైఖరికి విరుద్ధమన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మహిళలు సాదాసీదాగా ఉండాలన్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకం అన్న విధానాన్ని పాటిస్తున్నారు. అందుకే అక్కడి చట్టాల ప్రకారం.. మహిళలు అతి తక్కువ స్థాయిలో మేకప్ ధరించాల్సి ఉంటుంది.రెడ్ లిప్‌స్టిక్ ఒక్కటే కాదు.. వ్యక్తిగతంగా అందంగా కనిపించాలన్న అంశాలపై ఉత్తర కొరియాలో అనేక ఆంక్షలు ఉన్నాయి. ఇటీవల కాలంలో కిమ్ జాంగ్ ఉన్ సర్కారు అనేక కాస్మటిక్ వస్తువులను బ్యాన్ చేసింది. మహిళలు స్కిన్నీ, బ్లూ జీన్స్ వేసుకోరాదు. బాడీ పియర్సింగ్, హెయిర్‌స్టైయిల్స్, ముల్లెట్స్, పొడుగైన కురులు ఉండరాదు. కేవలం సర్కారు అనుమతి ఇచ్చిన హెయిర్‌స్టైయిల్స్‌లో మాత్రమే మహిళలు, పురుషులు కనిపించాల్సి ఉంటుంది. కొన్ని సిద్ధాంతపరమైన ఆంక్షలు కూడా నార్త్ కొరియాలో ఉన్నాయి. బ్లాక్ ట్రెంచ్ కోట్లను ధరించరాదు. ఎందుకంటే కిమ్ వేసుకున్న స్టైయిల్ డ్రెస్సులను మరొకరు వేసుకోరాదు. తనను ఎవరూ కాపీ కొట్టరాదన్న అభిప్రాయాన్ని కిమ్ వ్యక్తం చేశారు. ఫ్యాషన్ విషయంలో ఎవరు ఎలా ఉంటున్నారో పర్యవేక్షించేందుకు ప్రత్యేక పోలీసులు బృందాలు నిఘా పాటిస్తుంటాయి. ఒకవేళ ప్రజలు ఎవరైనా ఆ ఆంక్షలను ఉల్లంఘిస్తే, వాళ్లు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆడవాళ్లు బ్లూ జీన్స్ వేసుకుంటే వాళ్లకు శిక్ష తప్పదు. కొన్ని సందర్భాల్లో ÷న్ వేస్తారు. కొన్ని సందర్భాల్లో వాళ్ల దుస్తుల్ని చింపేస్తారు. దీని వల్ల వాళ్లు మరోసారి ఆ డ్రెస్సు వేసుకోరన్న అభిప్రాయం ఉన్నది.

# పోలింగ్ ప్రశాంతం

6 గంటలలోపు నిల్చున్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు.అక్కడక్కడ చెదురుముదురు సంఘటనలు మినహా సజావుగా పోలింగ్ కొనసాగింది. కాగా వనపర్తి జిల్లా అమరచింత జెడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్ 228/77లో ఈవీఎంలు మొరాయించాయి. రెండు గంటలుగా ఈవీఎంలు పని చేయకపోవడంతో ఓటింగ్‌ను నిలిపివేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం 3 గంటల వరకు 52.34 శాతం పోలింగ్ నమోదైంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో 39.92 శాతం పోలింగ్ నమోదైంది. మంథని..బెల్లంపల్లి లో ఎక్కువ శాతం ఓటర్లు క్యూ లైన్లో వేచి ఉన్నారు. అలాగే మంచిర్యాలలో సమయం ముగిసినప్పటికి ఓటర్లు బారులు తీరారు. అయితే ఉదయం నుంచే మందకొడిగా పోలింగ్ ప్రారంభం అయ్యింది. నగరంలో అయితే ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపలేదు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది. 65 శాతం దాకా పోలింగ్ నమోదయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కూడా పోలింగ్ ప్రక్రియ ముగిసింది. తెలంగాణలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 13 అసెంబ్లీ నియోజక వర్గాల్లో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. సాయంత్రం 4 గంటలకు క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. మిగిలిన 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కొనసాగింది. మహబూబాబాద్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మకమైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోలింగ్ పక్రియ ముగిసింది. ఉదయం మొదలయిన పోలింగ్ సాయంత్రం తెలంగాణ వ్యాప్తంగా పోలింగ్ పక్రియ ఊపందుకుంది. అన్ని నియోజకవర్గాల పరిధిలో ఓటర్లు ఉత్సాహంతో ఓటు వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 69.81 శాతం, భువనగిరిలో 72.34 శాతం, చేవెళ్లలో 53.15 శాతం, హైదరాబాద్‌లో 39.17 శాతం, కరీంనగర్‌లో 67.67 శాతం, ఖమ్మంలో 70.76 శాతం, మహబూబాబాద్‌లో 68.60 శాతం,



మహబూబ్‌నగర్‌లో 68.40 శాతం, మల్కాజ్‌గిరిలో 46.27 శాతం, మెదక్‌లో 71.33 శాతం, నాగర్ కర్నూల్‌లో 66.53 శాతం, నల్లగొండలో 70.36 శాతం, నిజామాబాద్‌లో 67.96 శాతం, పెద్దపల్లిలో 63.86 శాతం, సికింద్రాబాద్‌లో 42.48 శాతం, వరంగల్‌లో 64.08 శాతం, జహీరాబాద్‌లో 71.91 శాతం పోలింగ్ నమోదైంది. కంటోన్మెంట్ లో 47.88 శాతం – హైదరాబాద్ లో 39 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానంలో సాయంత్రం 5 గంటల వరకూ 47.88 శాతం నమోదైంది. హైదరాబాద్ లో 39 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సాయంత్రం 5 గంటల వరకూ 53.15 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపింది. కామారెడ్డి జిల్లా దోమకొండ ముత్యంపేటలో బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై నిలబడ్డ తమపై ఎస్సై దాడి చేశారని.. నిరసిస్తూ పోలింగ్ బూత్ వద్ద ఇరు పార్టీల కార్యకర్తలు ఆందోళన చేశారు. ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో ఓ ఓటరు అత్యుత్సాహం ప్రదర్శించాడు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలో జయరాజ్ అనే వ్యక్తి ఓటు వేస్తూ సెల్ఫీ తీశారు. ఎన్నికల అధికారి ఫిర్యాదు మేరకు సదరు ఓటరుపై కేసు నమోదు చేశారు. కామారెడ్డి జిల్లా పిప్రియాల్ తండాలో సాయంత్రం 3 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచి తండా వాసులు పోలింగ్ బహిష్కరించగా.. అధికారులు నచ్చచెప్పడంతో ఓటు వేసేందుకు సాయంత్రం వచ్చారు. కాగా, సమస్యలు పరిష్కరించలేదని గిరిజనులు ఓటింగ్ బహిష్కరించారు. హైదరాబాద్ పాతబస్తీ మీర్ చౌక్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఒకే రూట్ లో మాధవీలత, ఒవైసీ పోలింగ్ కేంద్రాలు పరిశీలించాన్నారు. రెండు వాహనాలు ఒకే రూట్ లో రావడంతో గందరగోళం నెలకొంది. మాధవీలతను పాతబస్తీ వాసులు అడ్డుకున్నారు. ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు యువకులను అక్కడి నుంచి పంపించేశారు. అయితే, పోలీసుల తీరుపై మాధవీలత ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతబస్తీలో ఎన్నికల సిబ్బంది, కొందరు స్థానిక నేతలు ఇంటింటికీ తిరుగుతూ తలుపులు కొట్టి మరీ ఓటర్లను పిలిచారు. అంతా ఓటు వేసేందుకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా నెల్లికుదురు మండలం హేమ్లతాండా పోలింగ్ బూత్ 160లో బాలకృష్ణ అనే ఓటర్ ఓటు వేసే దృశ్యాలను మొబైల్ లో వీడియో తీశాడు. తన తండ్రి గ్రామ పంచాయతీ సిబ్బంది కావడంతో ఫోన్ తో పోలింగ్ బూత్ లోకి అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో ఓటు వేసిన వీడియోను సదరు ఓటరు సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ క్రమంలో ఎన్నికల సిబ్బంది అభ్యంతరం తెలిపారు.

**కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్ రెడ్డి**

ఉదయం వాతవారణం కొంత ప్రశాంతంగా చల్లగా ఉండడంతో ఓటర్లు వెంటనే బయటకు వచ్చి ఓటేశారు. ప్రముఖులంతా ముందే వచ్చి ఓటేశారు. చింతమడకలో కెసిఆర్, రామ్‌నగర్‌లో దత్తాత్రేయ, జూబ్లీహిల్స్‌లో సినీ ప్రముఖులు, కొడంగల్‌లో సిఎం రేవంత్ రెడ్డి, ఆయా ప్రాంతాల్లో మంత్రులు, అభ్యర్థులు ఓటేశారు. ప్రజలు కూడా గతంతో పోలిస్తే కొంత ఆసక్తిగా ముందుకు వచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. మంత్రులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఖమ్మం జిల్లా మధిరలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు అనేది సామాన్యుల స్వరమని.. పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని నేతలు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే మతతత్వానికో, ప్రాంతీయతత్వానికో, కులతత్వానికో, ఇతరాత్ర ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై సీఈవో వికాస్ రాజ్‌కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ పేరును ప్రస్తావించడంపై కాంగ్రెస్ అభ్యంతరం తెలిపింది. పోలింగ్ రోజు వ్యక్తుల పేర్లు ప్రస్తావించడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. కిషన్ రెడ్డిపై ఉల్లంఘన కేసు నమోదు చేయాలని ఈసీని కాంగ్రెస్ కోరింది. కాగా సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ పక్రియ ప్రశాంతంగా జరుగుతోంది.ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా చేరుకుంటున్నారు. ఎండలు, వర్షం భయం

## వందరోజుల పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం

17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయని.. ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలని హితవుపలికారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని స్పష్టం చేశారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరని సీఎం వెల్లడించారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోందని.. 400 సీట్లు ఎట్లా సాధ్యమని ప్రశ్నించారు. 13 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ.. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని విమర్శించారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవన్నారు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని నిలదీశారు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇండియా కూటమి పేరుతో తాము ప్రజలను ఓట్లు అడుగుతోంటే... మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు. ఎవరు నామ్ దార్.. ఎవరు కామ్ దార్ దీన్నిబట్టి తెలుస్తోందన్నారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమని అన్నారు. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోందని.. మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవన్నారు. నవనీత్ కౌర్ 15 సెకన్ల కామెంట్స్‌పై చర్యలు లేవని మండిపడ్డారు. బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ కంప్లైంట్ చేయదని ప్రశ్నించారు. కానీ ఒక వీడియో వైరల్ కేసులో తమపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్యాప్తు ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. బీజేపీ వాషింగ్ మెషిన్‌లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయా? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా.. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించాలన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని అడిగారు. రైతు బంధు ఎలా ఇచ్చామో.. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని మరోసారి స్పష్టం చేశారు. రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులను గుజరాత్‌కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్‌పై తనకు సానుభూతి ఉందన్నారు. మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కూడా కేఏపాల్ లాగే మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ విసిరారు.

## మాధవీలతపై కేసు నమోదు

కోరి ఓటర్ ఐడీల వెరిఫికేషన్ చేశారు. అజాంపూర్‌లోని పోలింగ్ బూత్ నెంబర్ 122లో ఈ వెరిఫికేషన్ చేశారు. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై కేసు నమోదైంది. ఎన్నికల అధికారి రొనాల్డ్ రోస్ ఆదేశాలతో మలక్‌పేట్ పీఎస్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఓటర్ల స్లిప్‌లను పరిశీలించారనే ఆరోపణలతో ఆమెపై కేసు నమోదు చేశారు. మాధవీలత ఓటర్ ఐడీలు, స్లిప్‌లను పరిశీలిస్తూ ఓటర్లను తనిఖీ చేస్తున్న వీడియో వెలుగుచూసింది. ఓటర్ల ముఖాలను చూసి, వారిని గుర్తించిన తర్వాత ఓటింగ్‌కు అనుమతించాలని ఆమె అధికారులతో వాగ్వాదానికి దిగారు.ఓటర్ స్లిప్‌ల తనిఖీ ఎన్నికల నియమావళి ఉల్లంఘనే అని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్ రాజ్ అన్నారు. ఇక మధ్యాహ్నం 1 గంటకు తెలంగాణలో 40 శాతం పైగా పోలింగ్ నమోదైందని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో 50 శాతం పోలింగ్ నమోదైందని తెలంగాణ వికాస్ రాజ్ పేర్కొన్నారు.

## ముంబైలో గాలి వాన బీభత్సం

8 మంది మరణించగా, 60 మంది గాయపడ్డారు. మహారాష్ట్ర ముంబయిలో ఈదురుగాలులతో కూడిన వర్షం పెను భీభత్సం సృష్టించింది. ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవేపై పంత్‌నగర్ వద్ద పోలీస్ గ్రౌండ్ పెట్రోల్ పంప్‌లో భారీ హోర్డింగ్ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో నలుగులు మరణించగా, 59 మంది గాయపడ్డారు. హోర్డింగ్ కింద అనేక మంది చిక్కుకుపోయారు. పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది చిక్కుకుపోయిన వారిని బయటకు తీశారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బృహన్ ముంబయి అధికారులు తెలిపారు. గాలి దుమారం తీవ్రతతో పాటు దృశ్య నాణ్యత పడిపోవడం వల్ల ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయంలో గంటపాటు కార్యకలాపాలు నిలిచిపోయాయి. 15 విమానాలను దారిమళ్లించారు. సాయంత్రం 5 గంటల తర్వాత విమాన సేవలను పునరుద్ధరించారు. అకస్మాత్తుగా గాలులతో కూడిన వర్షం కురవడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. లోకల్ రైళ్లు కూడా ఆలస్యంగా నడిచాయి.

## వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

మొత్తం 210 ఓట్లు ఉన్నాయి. అందులో 95 మంది పురుషులు ఉండగా, 115 మంది మహిళలున్నారు. వారంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు. 100 శాతం పోలింగ్ నమోదు కావడంతో ఆ తండా ప్రజలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

### భాజపాకు మళ్లీ అధికారం అసాధ్యం

పారిశ్రామికవేత్తలను అరెస్టు చేసే ధైర్యం ఎందుకు చేయడం లేదు' అని పేర్కొన్నారు. వీరి నుంచి టెంపోల కొద్దీ నల్లడబ్బు కాంగ్రెస్‌కు ఏమైనా అందిందా? అని మోదీ ఇటీవల ప్రశ్నించడంపై ఖర్గే ఈ విధంగా స్పందించారు.కేంద్రంలో విపక్షాల కూటమి 'ఇండియా' అధికారంలోకి వస్తే.. ఇప్పటివరకు అరెస్టైన కూటమి నేతలందరికీ స్వేచ్ఛ లభిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఏదేమైనా.. ఈసారి మోదీ అధికారంలోకి రావడం అసాధ్యమన్నారు. ఎన్నికల బాండ్ల రూపంలో భాజపాకు విరాళాలు ఇచ్చిన వారు కీలక కాంట్రాక్టులను పొందారని ఆరోపించారు. జల పాటు స్వదేశానికి తిరిగి రాలేదు"అని మాలవీయ ఎక్స్‌లో గుర్తు చేశారు.

# రోడ్డేస్తారా.. అయితేనే ఓటేస్తాం

మారిన తమ సమస్యలు మాత్రమే అలానే ఉంటున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి కనీసం రోడ్డు సౌకర్యం లేదంటూ పోలింగ్‌ను బహిష్కరిం చారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామతాండ వాసులు ఎన్నికలను బహిష్కరించారు. తమకు ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని గతంలో చెప్పినా అధికారులు వినిపించుకోకపోవడంతో ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు తండావాసులు రోడ్డుపై బైఠాయించారు. కొత్తూరు తహ సీల్దార్ రవీందర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని తండావాసులతో మాట్లాడి శాంతింపజేశారు.

**వంతెన వేయాలని.. మైనింగ్ ఆపాలని**

ఎన్ఎస్పీ కాలువపై వంతెన నిర్మించాలని ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలోని రాయమాదారం గ్రామస్థులు ఎన్నికలను బహిష్కరించారు. నాగర్‌కర్నూలు పార్లమెంట్ పరిధిలో బల్మూర్ మండలం మైలారం గ్రామస్థులు మైనింగ్‌కు అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఓటింగ్‌ను బహిష్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం కొమ్ముగూడెం తండా వాసులు సాగు, తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు పట్టించుకోవడంలేదని ఓటింగ్ స్లిప్పులు చూపుతూ నిరసన తెలిపారు. అలాగే కొల్లాపూర్ మండలం





చెంచుగూడెంలో నాలుగు రోజులుగా విద్యుత్ రావడంలేదంటూ ఓటింగ్‌ను బహిష్కరించారు గిరిజనులు. తమ కాలనీకి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తేనే ఓటు వేస్తామని, తాగునీరు కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అటవీప్రాంతం కావడంతో ఫారెస్ట్ అధికారులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ ఆరోపించారు. అధికారులు తమ సమస్యలను పరిష్కరించే వరకు ఓటు హక్కు వినియోగించుకోమంటూ తేల్చిచెప్పారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదిర గ్రామంలో ప్రజలు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించారు. ఇప్పటివరకు గ్రామస్థులు పోలింగ్ బూత్కు వెళ్లి ఒక్క ఓటు కూడా వెయ్య లేదు. గత రెండు నెలల నుంచి గ్రామస్తులు అమర్ రాజా కంపెనీకి వ్యతిరేకంగా ధర్నాలు నిర్వహించిన, అధికారులు స్పందించకపోవడంతో ఎన్నికలను బహిష్కరించామని పలువురు పెద్దలు తెలిపారు. దీంతో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ధాన్యం కొనాలని అన్నదాతలు...**

యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి మండంలోని కనుముక్కల గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆదివారం కురిసిన అకాల వర్షం వల్ల తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ పోలింగ్ కేంద్రం వద్దే తడిచిన ధాన్యం బస్తాలతో రైతుల ధర్నాకు దిగారు. తడిచిన ధాన్యం కొనుగోలుపై తమకు స్పష్టమైన హామీ ఇస్తేనే ఓటు వేస్తామని పోలింగ్ కేంద్రం వద్ద నిరసన చేపట్టారు. లేదంటే అప్పటివరకు ఓటు వేయమని గ్రామస్థులు ఎన్నికలను బహిష్కరించారు. దీంతో కనుముక్కల గ్రామంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. రైతుల ధర్నాతో అప్రమత్తమైన పోలీసులు.. భారీగా భద్రతను పెంచారు.

## ఎన్డీఏకు 400 సీట్లు పక్కా..

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకుండా.. రాజ్యసభకు వెళతారు అన్నాను. వయనాడ్‌లో ఎన్నికలు ముగియగానే రాహుల్ మరో సీటుపై దృష్టి పెడతాడని, అతడు అమేఠీకి వెళ్లడు అని అన్నాను. నా మాటలు నిజం అయ్యాయి. రాహుల్ మాట్లాడితే భూకంపం వస్తుందంటాడు.. ఏమీ రాలేదే..! అతడు ప్రతీ విషయంలో కుటుంబాన్ని చూస్తాడు. బోఫోర్స్ కుంభకోణాన్ని కప్పిపెట్టడానికి రఫేల్‌పై రచ్చ చేశాడు. వారు భారత సైన్యాన్ని బలహీనం చేయాలని చూస్తారు. 1962 యుద్ధంలో ఓటమి తర్వాత ఆర్మీపై ఆ కుటుంబం కోపం పెంచుకొంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు వారణాసిలో ఆయన నామినేషన్ వేసేందుకు పార్టీ శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. వారణాసిలో 14వ తేదీన నరేంద్రమోదీ నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. ఇప్పటికే ఈ ఏర్పాట్లను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షిస్తున్నారు. పార్టీ సీనియర్ నేత సునీల్‌బన్సల్ చాలా రోజుల నుంచి అక్కడే ఉండి పనులు చక్కబెడుతున్నారు. కాశీ విశ్వనాథుడు, కాలభైరవ ఆలయాలను కూడా ప్రధాని సందర్శించే అవకాశాలున్నాయి. బనారస్ హిందూవర్సిటీ నుంచి కాశీ విశ్వనాథుడి ఆలయం వరకు రోడ్‌షో సుమారు నాలుగు గంటలపాటు జరగనుంది.

**'ఆ నోట్ల గుట్టలకు 70 ట్రక్కులు కావాలి'**

విపక్ష ఇండియా కూటమి నేతలు పిరికివారని, అందుకే పాకిస్థాన్ అణు సామర్థ్యాన్ని చూసి భయపడుతున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎద్దేవా చేశారు.ఆ కూటమి అధికారంలోకి వస్తే ప్రధాని పదవిని ఏడాదికో నేతకు పంచుతారని దుయ్యబట్టారు. బిహార్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. హాజీపుర్, ముజఫర్‌పుర్, సరణ్‌లో వరుసగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈడీ దాడుల పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలకు గట్టి కౌంటర్ ఇచ్చారు."ఈడీ వంటి దర్యాప్తు సంస్థలకు వ్యతిరేకంగా వారు (విపక్ష నేతలు) ఎందుకు గొంతు చించుకుంటున్నారో నేను చెప్తాను. కాంగ్రెస్ హయాంలో ఈడీ కేవలం ఓ స్కూల్ బ్యాగులో దాచిన రూ.35లక్షలను మాత్రమే స్వాధీనం చేసుకోగలిగింది. అదే మేం అధికారంలో వచ్చిన తర్వాత దర్యాప్తు సంస్థ ఇప్పటివరకు దాదాపు రూ.2,200 కోట్ల అవినీతి సొమ్మును బట్టబయలు చేసింది. ఆ నోట్ల గుట్టలను తరలించాలంటే కనీసం 70 చిన్న ట్రక్కులు కావాలి. "పార్టీలో నాకు వారసులు లేరని అంటున్నారు. సామాన్య ప్రజలే నా వారసులు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్, ఆర్జేడీ వంటి పార్టీలు చెబుతున్నాయి. వారసత్వ పన్ను తీసుకురావాలని అంటున్నాయి. నేను బతికున్నంత వరకు అలా జరగనివ్వను. ప్రజల సొమ్మును దోచుకోవాలనుకునే వారి ప్రయత్నాలకు నేను అడ్డుగోడ´లా నిలబడతా" అని మోదీ అన్నారు.ఈ సందర్భంగా పా కిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయంటూ ప్రతిప క్షాలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రధాని తిప్పికొట్టారు. "పిరికివాళ్లతో నిండిన విపక్షం పట్ల మనం అప్రమత్తంగా ఉండాలి. సర్జికల్ దాడులపై అనుమానాలు వ్యక్తం చేస్తూ.. ఉగ్రవాదంపై పాకిస్థాన్‌కు క్లీన్ చిట్ ఇస్తున్న ఆ నేతలు.. మన ఆయుధ సంపత్తిని కూల్చివేయాలనుకుంటున్నారు. ఇండియా కూటమి ఓ ఫార్ములాపై పనిచేస్తోంది. ఒకవేళ వారు అధికారంలోకి వస్తే ఏడాదికో నేత ప్రధానిగా ఉంటారు.

## ప్రధాని మోడీవి మతపర ప్రసంగాలు

**– చర్యలకు ఈసీ ఆదేశించాలంటూ పిటిషన్**

**– మెరిట్ లేదంటూ తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** లోక్‌సభ ఎన్నికల్లో మతపరమైన విభజన ప్రసంగాలు చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉల్లంఘించారని, ఆయనపై చర్యలకు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదని, విచారణకు అర్హమైనది కాదని జస్టిస్ సచిన్ దత్తా తీర్పునిచ్చారు.పిటిషనర్లు చేసిన ఫిర్యాదును చట్టానికి అనుగుణంగా స్వతంత్రంగా అంచనా వేసి చర్య తీసుకునే అధికారం ఎన్నికల కమిషన్‌కు అందని కోర్టు స్పష్టం చేసింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదనందున తోసిపుచ్చు తున్నట్టు పేర్కొంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్టు ముందుగానే పిటిషనర్ ఒక నిర్ణయానికి రావడం పూర్తిగా అనుచితమని కూడా కోర్టు తెలిపింది. ప్రధాన మంత్రి, ఇతర బీజేపీ నేతల విద్వేష ప్రసంగాలపై ఈసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బన్స్వారాలో ఈనెల 21న ప్రధానమంత్రి చేసిన ప్రసంగాన్ని వారు ప్రస్తావించారు. షహీన్ అబ్దుల్లా, అమితబ్ పాండే, దేబ్ ముఖర్జీ అనే ముగ్గురు హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. విద్వేష ప్రసంగాలు చేసిన రాజకీయ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదుతో సహా తక్షణ చర్యలు తీసుకునేలా ఈసీఐని ఆదేశించాలని కోర్టును వారు కోరారు.

# చింతమడకలో ఓటేసిన కెసిఆర్ దంపతులు

- ఆందోల్‌లో రాజనర్సింహ, దుబ్బాకలో రఘునందన్ ఓటు







**సిద్దిపేట, మే 13 (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా చింతమడకలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆయన సతీమణి శోభతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన వెంట మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోలింగ్ బాగా జరుగుతోందన్నారు. 65 శాతానికి మించి పోలింగ్ జరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత దేశంలో ప్రాంతీయ పార్టీలదే కీలక పాత్ర అవుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ రాకతో చింతమడకలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు అభివాదం చేస్తూ తిరుగుపయనం అయ్యారు. :ప్రజాస్వామ్య దేశానికి దశ దిశ చూపేది ఓటు మాత్రమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ అంబిటాస్ పాఠశాలలో 114పోలింగ్ భూత్‌లో ఓటు హక్కు వినియోగించు కున్నారు. నేను కుటుంబ సభ్యులతో కలిసి భారత్ నగర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నా. రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్ లో పాల్గొంటున్నారు. గతం కంటే పట్టణాలలో పోలింగ్ పెరుగుతోంది. ప్రశ్నించే గొంతుక ఉండాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. మేధావులు, విద్యావంతులు పోలింగ్‌లో పాల్గొనాలి. ప్రజాస్వామ్యం బలపడాలంటే అందరూ ఓటు వేయాలి. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం మనది. ప్రజలు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకువాలి' అని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇకపోతే మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాటమిరెడ్డి సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో ఓటేశారు. మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందర్ రావు దుబ్బాకలో ఓటేశారు. సంగారెడ్డి జిల్లా అందోల్ - జోగిపేట పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కుమార్తె త్రిషతో కలిసి 196వ పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతోంది. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారు. 12 - 14 పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ గెలుస్తుంది. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుంది. బీఆర్ఎస్ పాత్రేమి లేదు' అని రాజనర్సింహా పేర్కొన్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుంది. ఆ క్రమంలో ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు.

## రన్నింగ్ కామెంటరీ



ముగిసిందోయ్
ఎన్నికల్లో ఓటరు పాత్ర
ఫలితాల కోసం సాగాలి
మరో మూడు వారాల యాత్ర

ఈవీఎంలలో ఓటరు
తీర్పు నిక్షిప్తం
రాజెవరో.. పేదెవరో..
తేలేదాకా నిశ్శబ్దం

- పీఎస్ రవీంద్ర

# ఓటేసిన బండి సంజయ్

- అత్యధిక శాతం ఓటింగ్‌తో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడండి
- నవ యువకులారా....అత్యధిక ఓటింగ్ జరిగేలా చూడండి
- వంద శాతం ఓటింగ్ జరిగే పోలింగ్ బూత్ బాధ్యులను సన్మానిస్తా
- ప్రలోభాలకు గురిచేస్తున్న వారిని అడ్డుకోండి



**కరీంనగర్ బ్యూరో, మే 13 (జనం సాక్షి) :** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సోమవారం రోజు ఉదయమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకే కరీంనగర్ లోని మహాశక్తి ఆలయానికి సతీసమేతంగా విచ్చేసిన బండి సంజయ్ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుండి నేరుగా ఇంటికి వచ్చిన బండి సంజయ్ హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం బండి సంజయ్ తన తల్లి వేలు పట్టుకుని కుటుంబ సమేతంగా జ్యోతినగర్ లోని 174వ పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... దేశ భద్రతకు, అభివృద్ధికి, ధర్మ రక్షణ కోసం జరిగే ఎన్నికలివి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, తప్పుడు ప్రచారాలు నమ్మకుండా ప్రతి ఒక్కరూ ఓటేయడంతోపాటు మీ చుట్టు పక్కల ఉన్న వారందరితో ఓటేయించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతున్నా అని వార్ వన్ సైడే ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అధికారం, డబ్బుని ఉపయోగించి ప్రలోభాలకు గురి చేస్తున్నారని బీజేపీ కార్యకర్తలంతా వాటిని అడ్డుకోవాలన్నారు. ప్రజాస్వామ్యయుతంగా, ప్రశాతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చేయండి. నూటికి నూరుశాతం పోలింగ్ జరిగేలా క్రుషి చేసిన వారందరినీ స్వయంగా సన్మానిస్తా అని తెలిపారు.

## ఖమ్మం, మహబూబాబాద్

# ఎంపీ స్థానాలు గెలుస్తున్నాం

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ధీమా
- కుటుంబ సమేతంగా ఖమ్మంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం, మే 13 (జనంసాక్షి) :** 18వ పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు స్థానాలకు జరిగిన ఎన్నికలలో ఖమ్మం ఎంపీగా నామ నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీగా మాలోత్ కవిత బీఆర్ఎస్ ఎంపీలుగా విజయం సాధిస్తారని ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం ఎన్ ఎస్ టి రోడ్ లోని డా.బీ అర్ అంబేద్కర్ కాలేజీ లోని పోలింగ్ బూత్ లో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే రెండు స్థానాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన కేసీఆర్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఎన్నికల్లో టిఆర్ఎస్ కు మద్దతు పలకనున్నారని ఆయన అన్నారు. దేశంలోనే మరే రాష్ట్రం లోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను అందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా మళ్లీ ప్రజా మద్దతుతో అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.

## వరంగల్‌లో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ

- ఊపిరి పీల్చుకున్న అధికారులు...
- ఎన్నికల ప్రక్రియపై ఆర్ ఓ, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ప్రత్యేక మానిటరింగ్



**వరంగల్ ప్రతినిధి, మే 13 (జనం సాక్షి) :** వరంగల్ పార్లమెంట్ పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా ఎన్నికల సరళి ప్రశాంతంగా ముగిసింది. జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య ఆధ్వర్యంలో పోలింగ్ సరల్ని ప్రతి నిమిషం అప్డేట్ చేస్తూ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అధికారుల సమన్వయంతో యుబ ఓటర్లకు వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు ఇక్కట్లు తలెత్తకుండా చర్యలు చేపట్టి పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పై రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కంట్రోల్ రూమ్ లో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్,లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తు పోలింగ్ సరళి ని పరిశీలించారు. సోమవారం పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని.. ఓటర్లు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. దీంతోపాటు ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నారు. తన దృష్టికి వచ్చే అంశాలపై అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 9 గంటలకు వరకు 8. 97 శాతం పోలింగ్ నమోదయింది. 11 గంటల వరకు 24.48%, మధ్యాహ్నం ఒంటిగంటకు 41.23, మూడు గంటలకు 54.17 శాతం పోలింగ్ నమోదయింది. ఓటు వేసేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. గంట గంటకు పోలింగ్ శాతం పెరుగుతూ వస్తున్నది. సాయంత్రం ఐదు గంటల వరకు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఆరు శాసనసభ నియోజకవర్గాల్లో స్టేషన్ఘన్పూర్ 74 శాతం, పాలకుర్తి 68 శాతం, వరంగల్ తూర్పు 59 శాతం, వరంగల్ పశ్చిమ 47, వర్ధన్నపేట 66, భూపాల్ పల్లి 65 శాతం నమోదు కాగా ఓవరాల్ గా వరంగల్ పార్లమెంట్ పరిధిలో 64 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది. వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం మొత్తంగా పోలింగ్ ప్రక్రియ సాఫీగా కొనసాగింది.

## ఓటేసేందుకు వచ్చి కుప్పకూలిన మహిళ

- ఉప్పల్‌లో విషాద ఘటన

**హైదరాబాద్, మే13 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో విషాదం చోటు చేసుకుంది. ఉప్పల్‌లోని ఆంధ్ర యువతి మండలిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నంబర్ 349లో ఓటు వేసేందుకు ఓ మహిళ వచ్చింది. ఓటు వేసిన తర్వాత పోలింగ్ కేంద్రంలోనే ఆమె కుప్పకూలిపోయారు. దీంతో హుటాహుటిన ఆమెను ఉప్పల్‌లోని టీఎక్స్ హాస్పిటల్‌కు తరలించగా, అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని భరత్‌నగర్‌కు చెందిన గట్టు విజయలక్ష్మి(65)గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం 12.10 గంటలకు చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆధారాలు సరిపోల్చకుంటే ఎలా?

- ఎన్నికల సిబ్బందితో అర్వింద్ వాగ్వాదం



**నిజామాబాద్, మే 13 (జనంసాక్షి) :** నిజామాబాద్‌లోని ఓ పోలింగ్ కేంద్రానికి వెళ్లిన బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్.. అక్కడ పోలింగ్ జరుగుతున్న సరళిని పర్యవేక్షించారు. ఈ క్రమంలోనే.. పోలింగ్ బూతులో పలువురు ముస్లిం మహిళలు ఓట్లు వేస్తుండగా.. అక్కడి వెళ్లి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఓటేసేందుకు వచ్చిన ముస్లిం మహిళల ముఖాలు, ఆధార్ కార్డులను సరిపోల్చకుండానే ఓటింగ్‌కు ఎలా అనుమతిన్నన్నారని ప్రశ్నించారు. డ్యూటీ చేస్తున్నారా.. టైంపాస్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. వాళ్లు ప్రాబ్లం చేస్తున్నారని ఓటేయటానికి అనుమతిస్తారా అని ప్రశ్నించారు. అసలు వచ్చిన వ్యక్తి ఓటరా కాదా ఎలా తెలుస్తుందంటూ నిలదీశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత.. పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న క్రమంలో అక్కడున్న ముస్లిం మహిళలను బుర్ఖాలు తీసి ముఖాలు చూపించాలని.. ఆధార్ కార్డులు పరిశీలిస్తూ ఆరా తీశారు. మాధవీ లత తీరుపై ఎంఐఎం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న. నేపథ్యంలోనే.. నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కూడా పోలింగ్ సింబ్బందితో వాగ్వాదానికి దిగటం చర్చనీయాంశంగా మారింది.

# భూపాలపల్లిలో 65 శాతం పోలైన ఓట్లు

- భారీ భద్రత మధ్య స్ట్రాంగ్ రూముకు చేరుకున్న ఈవిఎంలు..
- ఓటుహక్కు వినియోగించుకున్న అధికారులు, ప్రముఖులు..







**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాలో లోకసభ ఎన్నికల పోలింగ్ సోమవారం పోలీసుల పహారా మధ్య ప్రశాంతంగా జరిగింది. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో జిల్లా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లాలో మొత్తం 276752 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగగా, 65 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తవడంతో భారీ భద్రత మధ్య ఈవిఎంలను జిల్లాకేంద్రంలోని స్ట్రాంగ్ రూముకు తరలించారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా భూపాలపల్లి జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రక్రియలో 396 మంది పిఓలు, 425 మంది ఏపీవోలు, 789 మంది ఓపివోలు విధులు నిర్వహించారు. 68 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను 33 మంది సూక్ష్మ పరిశీలకులు పర్యవేక్షణ చేశారు. 1208 బాలేట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్లు, 459 వివి పాట్స్ వినియోగించారు. పోలింగ్ కేంద్రాల్లో వయోవృద్ధులు, దివ్యాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు వెయ్యి మంది పోలీసు బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన అధికారులు, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకుని సక్సెస్ చేశారు. కొన్ని చోట్ల ఓటర్లను ఆకర్షించేలా ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖారె, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారితో పాటు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ముఖ్య నాయకులు ఓట్లు వేసి తమ హక్కును సద్వినియోగం చేసుకున్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
14 మే 2024

# కోతుల బెడద తగ్గేదెలా?



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల లోని గ్రామాల లో కోతుల బెడద తీవ్ర రూపం ధాల్చు తుంది.ముఖ్యముగా ఉమ్మడి వరంగల్ జిల్లాలలో కోతుల భాధ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వున్నాయి.అధికంగా జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల లో కోతులు విపరీతంగా తమ సంతతిని పెంచుకుని నానా రభస చేస్తున్న సంఘటనలు కోకొల్లలు.ప్రతి యేట ఈ వానరముల ధాటికి తట్టుకోలేక పలు గ్రామాల ప్రజలు వలస పోతున్న సందర్భాలు కూడా వున్నాయి. గ్రామాలలో ఉదయం లేచింది మొదలు రాత్రి పూట పడుకునే దాక ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఆట పట్టిస్తున్నాయి. గుంపులు గుంపులుగా రోడ్ల వెంబడి తిరుగుతూ దారిన నడచి వెళ్ళే వారిని కూడా వదలడం లేదు.అనేక గ్రామాలలో వ్యవసాయ దారులు తమ జీవనోపాధి కోసం వ్యవసాయ పనులకు వెళ్లినా, కూరగాయలు,ఆకుకూరలు సాగు చేయడానికి సిద్ధం ఆయి విత్తనములు వేసినా ,అవి మొలచి కాయలు పడే సందర్భములో కోతులు అక్కడికి చేరి ఆ కూరగాయలు, ఆకుకూరలను సుష్టుగా తింటున్నాయి. గ్రామాల్లో పత్తి కాయలు తినడం,కోతకు వచ్చిన వడ్లు,మొక్క జొన్న కంకులు,చిరు ధాన్యాల పంటలు వేటిని వదలకుండా రుచి మరిగి ఆరగిస్థున్నాయి. వీనిని తరుముధామని ప్రయత్నం చేస్తే మాత్రం మీద పడి కరిచిన సంఘటనలు,మృత్యువాత పడిన సంధార్బాలు వున్నాయి.ఇంటి ముందు స్వచమయిన గాలి కోసం నాటిన చెట్ల మీద నివాసం ఏర్పాటు చేసుకోని రాతిరి వేళలో వింత అరుపులు చేస్తూ ప్రజలకు నిద్రాభంగం కల్గించడం జరుగుతుంది.నిత్యావసరాల వస్తువుల కోసం కిరాణము షాప్ వెళ్లి వచ్చే సమయం లో దారి కాచీ వానిని లాగేసుకుని చెట్ల మీదికి పరుగులు పెడుతున్నాయి.పూరీ గుడిసెల మీద గడ్డిని తొలగించి అందులోనుండి ఇంటిలోకి దూరి వండిన అన్నం,పప్పులు ,యేవి దొరికితే అవి తిని చిందర వందర చేస్తున్నాయి.పెంకుటి ఇళ్ల పరిస్థితి కూడా ఇంతే.చిన్న పిల్లలు మాత్రం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెల్ల ధీస్థున్నారు.పిల్లల తల్లిదండ్రులు కూడా తమ వ్యవసాయ పనులకు వెల్లక చిన్న పిల్లలను పట్టుకుని ఇంటి దగ్గర కావలి కాస్తున్నారు.ఇంటి తలుపులు తీసి వుంటే అంతే సంగతులు.నేరుగా ఇంటి లోకి వచ్చి భేధిరించి వంట పాత్రలను పట్టుకొని చెట్ల మీదికి వెళ్లి తల దాచుకుంటున్నవి.వీనిని కొడితే ఆ భగవంతుడ్ని కొట్టినట్లు గా భావించి వీని ఆగడాలు చూసి ఏమి అనలేక పోతున్నారు.ఆయా గ్రామ పంచాయితీ సిబ్బంది కోతుల నిర్మూలనకు కొండెంగలను తీసుకు వచ్చినా వాటిని కూడా తరుముతున్నాయి.ప్రభుత్వం స్పందించి అన్ని జిల్లాల్లోనూ కోతులు వున్న గ్రామాలను గుర్తించి కోతులను పట్టే వారికి వాటిని పట్టే పని అప్పగించి దూరంలో గల అటవీ ప్రాంతంలో వదిలి పెట్టేలా చర్యలు తీసుకోవాలి అని కోరుచున్నాము.కోతులు పట్టే వారికి జీవనోపాధి కల్గుతుంది.గ్రామాలలో పండ్ల మొక్కలు,ఆకుపచ్చని కూరగాలు,ఆకుకూరలు అందరికి అందుబాటులో వుంటాయి.కాని గుంపులుగా తిరుగుతూ గ్రామాలలో నానా బీభత్సం సృష్టించి ఆయా గ్రామాల ప్రజలకు తీవ్ర స్థాయిలో ఇబ్బంది ని కల్గిస్తూ వున్నాయి.గుడిసెలు,గూనల ఇంట్లోకి మీది నుండి దూరి నిత్యావసర వస్తువులను,వండిన భోజన పధార్థాలను ఆరగిస్తూ వున్నాయి.వీని భాధ భరించ లేక అనేక గ్రామాలలో గుడిసెలు,పెంకుల ఇల్లు కూల గొట్టి అప్పు చేసి మరీ శ్లాబు ఇల్లు కట్టుకున్న సంధార్బాలు కోకొల్లలుగా ఉన్నాయి. అనేక గ్రామాలలో వీని జనాభా గ్రామ ప్రజల జనాభా కన్న రెట్టింపయింది.చల్లని గాలి కోసం,నీడ కోసం పెంచుకున్న చెట్లను కూడా ప్రజలు కొట్టి వేస్తూ వున్నారు.కారణం ఆ చెట్ల మీద నే వుండి వింత ధ్వనులు చేస్తూ రభస చేయడం,ఒక వేళ తలుపులు తీయగానే యింటి లోకి దూరి ఇంటి కుటుంబ సభ్యులను భేధిరించడం,మీద పడి కొరకడం లాంటివి చేస్తూ వున్నాయి.ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి కోతులు వున్న గ్రామాలను సర్వే చేసి గ్రామ పంచాయితీ లకు ప్రత్యేక నిధులు కేటాయించి కోతులను పట్టే వారికి వానిని పట్టుకునే భాద్యత ను అప్పగించి గ్రామాలలో కోతుల భాధ లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కామిడి సతీష్ రెడ్డి,
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
9848445134

# కుచ్‌తో బోలోజీ మోదీజీ!

*పీఎం మోదీజీ గత పది ఏండ్లలో ఇస్తానని చెప్పిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల లెక్కన 20 కోట్ల ఉద్యోగాల గురించి నోరు మెదపరు, నల్లధనం వెలికి తీసి ప్రతీ పౌరుని అకౌంట్ లో 15 లక్షల రూపాయలు వేసారా? ఆ విషయం చెప్పరు. కాని ఎన్నికల్లో మూడో సారి గెలువడానికి మాత్రం,కుల మతాలకు అతీతంగా బ్రతుకుతున్న ప్రజలకు అవసరం లేని హిందూ, ముస్లిం, మందిర్, మస్జీద్, మటన్, ఫిష్, తాళిబొట్టు, ముస్లిం లీగ్, పాకిస్తాన్, ఖలీస్థాన్, ఇలా విద్వేశ మాటలు, ఉపన్యాసాలు ఇస్తారు. గత పది ఏండ్ల తన పాలన లో దేశానికీ, పీడిత, తాడిత ప్రజలకు చేసింది ఏమిటి?వచ్చే ఐదు ఏండ్లలో చేసేది ఏమిటో? పీఎం నరేంద్ర మోడీ చెప్పడం లేదు. తనకు ఎవరూ వారసులు లేరని, ప్రజలే తన కుటుంబం అని మరో వైపు విక్టిం కార్డు మాటలు మాట్లాడుతున్నారు.*



తన దజనుల ఉపన్యాసాల్లో ఒక వర్గం ప్రజల మీద విద్వేషం వ్యక్తం చేయడం తప్ప, పదే పదే కాంగ్రెస్ పార్టీ ని పరివార్ వాద పార్టీ అంటూ, ఉన్నవి, లేనివి చెబుతూ, చరిత్రను వక్రీకరిస్తూ ఒకే నస పెట్టుడు చేస్తున్నారు. మోడీ ఉపన్యాసాల పట్ల ఆసక్తి జనం లో తగ్గడం ఆయనకు నచ్చడం లేదు! అందుకే ఫ్రస్టేట్ అయిపోతున్నారు. ఆయన మాట్లాడేది, ఆయనకే తిరిగి చూసుకుంటే ఎందుకు? మాట్లాడానో, అనే ప్రశ్న ఉత్పన్నం కాక తప్పదు.

### మాటకు చేతలకు తేడా!

ఎందుకంటే ఆయన మాట్లాడే మాటలు అలా ఉంటున్నాయి. చేతలకు, మాటలకు తేడాలు చాలా ఉంటాయి. అదే పీఎం మోడీ ప్రత్యేకకత!ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి కల్పన,పెరుగుతున్న పేదరికం, అసమానతలు, రైతుల ఎమ్మెస్పి, వారి రుణ మాఫీ, విద్య, వైద్యం, రవాణా సౌకర్యం,ఉపాధి హామీ కూలీల వేతనాలు, లాంటి సమస్యల మీద, అసంఘటిత, కాంట్రాక్టు కార్మికుల, వలస కూలీల సమస్యల మీద ఒక్క మాట కూడ పీఎం మాట్లాడరు.మహిళల మీద దాష్టికాల మీద అసలు స్పందన ఉండదు. మణిపూర్ లో మహిళల నగ్న ఊరేగింపు, అత్యాచారం, హత్యలు, విధ్వంసం పీఎం మోడీకి పట్టదు! ఇలాంటి చాలా విషయాల మీద కేంద్రం స్పందన లేదు.కేవలం మనుషులను పరస్పరం కులం, మతం పేరుమీద రెచ్చిపోయే విధంగా, పగలు పెంచుకునే విధంగా విద్వేషాలను ఉసి గొలిపే అబద్దాలు మాట్లాడుతారు.ఏమైనా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మీద ఆరోపణలు చేస్తూ, ఆయనను తక్కువ చేసి మాట్లాడుతారు. ఈ సారి ఎన్నికల ప్రచారం లో హిందూ, ముస్లిం ల మధ్యన ఒక ప్రధాన మంత్రి లాంటి భాద్యత గల స్థానం లో ఉండి విభేదాలు సృష్టించే విధంగా మాట్లాడుతారు. సోమవారం జరిగిన నాలుగవ విడుత పోలింగ్ లోనూ పీఎం మోడీ వరుసగా మాట్లాడుతున్న అబద్దాల ప్రభావం స్పష్టంగా కనిపించింది. మరో మూడు విడుతల పోలింగ్ మిగిలి ఉన్నది.

### బీజేపీకి అననుకూలత!

పోలింగ్ జరిగిన నాలుగు విడుతల లోనూ బీజేపీ కి అనుకూల పరిస్థితి కనిపించడం లేదు. కాంగ్రెస్, ఇండియా కూటమి కి పరిస్థితి అనుకూలంగా కనిపించింది! కనీసం పార్లమెంట్ ఎన్నికలు మరో మూడు దశల్లో పూర్తి కానున్న నేపథ్యంలో నైనా పీఎం మోడీ ప్రజల సమస్య ల మీద, అసలు విషయాల మీద మాట్లాడుతారా? మాట్లాడే అవకాశం ఉన్నదా? ఇప్పటికే ఎన్డిఎ లో భాగంగా ఉన్న దివంగత పాస్వాన్ కుమారుడు చిరాగ్ పాస్వాన్ ది వైర్ తో మాట్లాడుతూ పీఎం మోడీ హిందూ, ముస్లిం ల పైన మాట్లాడిన, చేసిన వ్యాఖ్యానాల మీద అభ్యన్తరం వ్యక్తం చేస్తూ,బీజేపీ తో తమ పొత్తు, జనం హితం లోని కొన్ని విషయాల మీదే అని అనడం విశేషం! మొత్తానికి కాంగ్రెస్ మ్యాను ఫాస్టో లోని పలు జనం హితం కు సంబందించిన గ్యారంటీలు బీజేపీ కి నచ్చలేదు, కాని జనానికి అమితంగా నచ్చాయి! అందుకే మోదీ జీ ఇదంత చేస్తున్నారా? ఇప్పటికైనా నోరు తెరచి నిజం చెప్పండి!ఈ పది ఏండ్ల మీ పాలనలో ఏం చేసారో, చెప్పండి! విల్ వెయిట్ అప్ టూ జూన్ 4 ర్త్! మీరు చెప్పకున్నా, ఓటర్లు చెబుతారు!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# కనుమరుగైన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ

భారతీయ సంప్రదాయ సంస్కృతి రక్షణకు సమాజ పటిష్టతకు ధ్రుడత్వాన్ని అందిస్తూ సమాజ ఐక్యతకు సుసంపన్నమైన సామాజిక వ్యవస్థకు సమగ్ర రూపం ఇచ్చేది మన దేశ కుటుంబ వ్యవస్థ. భారతీయ సమాజం లో కుటుంభం ఒక అవిభాజ్య సంస్థ. ఆదిమ కాలం నుండి ఆధునిక కాలం వరకు కొనసాగుతూ సమిష్టి సంస్కృతికి విశిష్ట ప్రతీక కుటుంబ వ్యవస్థ .ఇతర దేశాలతో పోలిస్తే వసుదైక కుటుంబకం( ప్రపంచమే ఒక కుటుంభం ) అన్న భావన మన జాతి రక్తములో జీర్ణించుకు పోయింది. హైటెక్ జీవన శైలి ఆధునికీకరణ ప్రపంచీకరణ పరిణామాల ప్రభావం మారిన సమకాలీన సామాజిక ఆర్థిక పరిస్థితుల వల్ల కుటుంబ వ్యవస్థ బలిహీనమవడం.వల్ల ఏర్పడే దుష్ పరిణామాలను గ్రహించి ఐక్యరాజ్య సమితి 1993 మే 15 తేదీన అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం జరుపాలని నిర్ణయించింది. కుటుంబాల విలువలు కుటుంబ పెద్దల పట్ల ఆదరణ గౌరవం పటిష్ఠమైన కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణకు అవసరమగు కార్యాచరణ పట్ల ప్రజల్లో అవగాహన చైతన్యం కోసం ప్రపంచ వ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తారు.



2024 వ సంవత్సరం థీమ్ ఈ సంవత్సరం “వైవిధ్యాన్ని స్వీకరించడం ‘ కుటుంబాలను బలోపేతం చేయడం అనే నినాదాన్ని ఎంపిక చేశారు. వ్యక్తుల మధ్య పరస్పర గౌరవం సంబంధాలను పటిస్ట పరచడం బలోపేతం చేయడానికి అనువైన సామాజిక వాతావరణం సృష్టించడం..వైవిధ్యాలను స్వీకరించే సందేశాలను పరివ్యాప్తి చేయడం. జీవితానుభవాలను షేర్ చేసుకొని కుటుంబ వ్యవస్థ బలోపేతానికి అనుసరించే మార్గాల పట్ల చర్చలు సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. సమాజంలో ఆధునికత విదేశీ సంస్కృతి నాగరికత పెరిగి ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో మౌలిక మార్పులు జరుగుతున్నాయి. (సంభవిస్తున్నాయి). త్వరలోనే ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితులు రానున్నాయి. నేటి రోజుల్లో ఎవ్వరూ ఫ్యామిలీ అంటే ఇష్ట పడటం లేదు.చిన్న కుటుంబాలు చింతలేని కుటుంబాలు నాటి సామెత నేడు చిన్న కుటుంబాలలో చింతలు ఎక్కువ గొడవలు వ్యసనాలు’ గౌరవాలు తక్కువై వ్యక్తి కేంద్రంగా కుటుంబాలు రూపు మార్చు కుంటున్నాయి. ఒక నాడు సుఖ దుఃఖాలకు సంతోషాలకు ఆనందాలకు వేదికగా నిలిచిన కుటుంబ వ్యవస్థ నేడు అహానికి’ వ్యక్తి స్వార్థానికి ‘కేంద్ర బిందువైంది. కలిస్తే కలహాలు’ చూపులతో బెదిరింపులు ‘పలకరింపులకు బదులు పగలు ‘ప్రతీకారాలకు వేదికలుగా మారిన దౌర్భాగ్య స్థితి నెలకొంది.ఫ్యామిలీ అంటే ఇష్టంలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇష్టం లేకున్నా ఏదో తూ’ తూ మంత్రంగా ఇష్టం ఉన్నట్టు నటిస్తున్నారు. మనుషులతో కలవడానికి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు. మనుష్యులు అంటేనే జనాలకు అలెర్జీ పుడుతుంది. దగ్గరి వారు అంటే నచ్చడమే లేదు.రక్త సంబంధీకులు మధ్య కక్షలు కార్పణ్యాలు హత్యలు ఆత్మహత్యలు చేసుకొని సంబంధాలను మసక మారుస్తున్నాయి.

**ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగు కావడానికి కారణాలు:** అహం అధికారం సమాజంలో పేరుకు పోయిన నిరక్షరాస్యత ‘అనాలోచిత వైఖరి’ అతి తెలివి’ అహం ఇతరులను తక్కువగాచూసే మనస్తత్వం ‘అధికార చెలాయింపు చిన్న తప్పును భరించే శక్తి , సహనం ఓర్పు లేకపోవడం స్వేచ్ఛా జీవనం కుటుంబంలో సంపూర్ణ ప్రజాస్వామ్యం రాజ్యమేలడం స్వేచ్ఛా యుత జీవనాన్ని కోరుకోవడం పెద్దల నియంత్రణ లేకపోవడం సమిష్టి భావన లోపించడం పెద్దలు, పిల్లలు అందరు కూర్చొని భోజనం చేయక పోవడం ‘మాట్లాడుకోక పోవడం. ఆప్యాయత అనురాగాలు పలుచబడి పోయాయి. సమిష్టి బాధ్యతలు లోపించడం వల్ల ఉమ్మడి కుటుంబా సంఖ్య తగ్గి పోతుంది.

**లోపించిన జవాబుదారీతనం :** కుటుంబ సభ్యులు ఎంతసేపూ ఎంటర్ టైన్ మెంట్ ప్రోగ్రాంలలో మునిగి పోవడం. ఎక్కడో ఉన్న సినిమా నటులు ఈరోజు ఏమి చేశారో చెప్ప గలుగుతున్నారు. కానీ, ఇంట్లోని వారు ఎప్పుడు ఏమి చేస్తున్నారో చెప్పలేని దుస్థితి నెలకొంది..ఇంట్లో కుటుంబ సభ్యులు సాధించిన విజయాల గురించి చర్చించారు. ఇతరులతో పోల్చి ఆత్మన్యూనతా భావానికి గురిచేసే ధోరణి నెలకొనడం శోచనీయం. జవాబుదారీతనం లోపించింది.

**పెరుగుతున్న శాడిజం :** చిన్న పొరపాటుకు అలిగి దగ్గరి వారిని రక్తసంబంధం వున్న వారిని దూరం చేసుకుంటున్నారు. ఒకరి నోటి దురుసు తనం’ కాఠిన్యత సంకుచిత మనస్తత్వం’ శాడిజం ‘కుటుంబాన్ని మొత్తం చిన్నా భిన్నం చేస్తుంది. పోటీతత్వం పోలికత్వం ఆర్థిక సమస్యలు సోషల్ స్టేటస్ విలాస జీవనం ఇతరులతో పోల్చుకొనే పోటీ తత్వం రాబడిని మించిన ఖర్చు ఇంటి పెద్దలు గృహ అవసరాలను సరిగ్గా మేనేజ్ చేయలేక పోవడం వల్ల కుటుంబాలు పతమౌతున్నాయి. భార్యా’ భర్తలు (తల్లి దండ్రులు) మధ్య అవగాహన లేకపోవడం. ప్రతి చిన్న విషయానికి తగాదా పడుతూ ఉంటే ఇంటిల్లి పాది ఏదో దిగులుకు గుర్లై ఇంటి నుండి వెళ్లిపోవడం. ఇంటి నుండి పారిపోయిన పిల్లలు దొంగలుగా మారి దొంగతనాలకు పాల్పడిన సంఘటనలు కొక్కొల్లలు. హింసాత్మక ఘటనల్లో పాల్గొని మృత్యువాత పడుతున్నారు. ఫ్యామిలీలో గొడవలు, కొట్లాటలు’ తగాదాలు చూసి ఫ్యామిలీ అంటే జడుసు కుంటున్నారు. అన్యోన్యత ఆత్మీయత’ అనురాగాలు, ప్రేమతో, అవగాహనతో ఉన్న ఫ్యామిలీస్ కనుమరుగై పవిత్రమైన పునాదుల కలిగిన ఉమ్మడి కుటుంబాలు దూరమై కుటుంబ వ్యవస్థపై నమ్మకం సడలి పోతుందని ఈ స్థితి పలు సామాజిక సమస్యలకు దారి తీస్తుందని సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఒంటరితనం వ్యసనాలు :** కుటుంబ వ్యవస్థలోని మార్పులు పరిస్థితులు యువతను ప్రభావితం చేస్తున్నాయి .పిల్లలను హాస్టళ్లలో వుంచి చదివించడం వల్ల సురక్షిత భావన లోపించి ఒంటరితనం వ్యసనాలు పెరిగాయి .యువత లో మాదక ద్రవ్యాల ( డ్రగ్స్) వినియోగం పెరిగింది . వయసు 31 యేళ్లు దాటినా యువత పెళ్లి ముచ్చట ఎత్తడమే లేదు. గత నాలుగు దశాబ్దాలుగా కుటుంబాల్లో జరుగుతున్న మనస్పర్థలు, గొడవలతో విసిగి వేసారిన జనం ఫ్యామిలీ వ్యవస్థ వద్దు బాబోయ్ అని తమ పిల్లలకు నేరుగానే చెప్పే విచిత్ర పరిస్థితి దాపురించే సామాజిక ప్రమాద సూచనలు కనిపిస్తున్నాయి.

**ప్రపంచీకరణ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ :** ప్రపంచీకరణ ‘ కార్పొరేట్ కల్చర్ ‘ విదేశీ నాగరికత ‘ ఆర్థిక స్థాయి ఆధునిక అవసరాలు, విదేశీ చదువులు విదేశీ కొలువులు ఆర్థిక వ్యత్యాసాలు, పోల్చుకోవడం పోటీ తత్వం తదితర కారణాల వల్ల ఉమ్మడి కుటుంబ వ్యవస్థ నిలబడని స్థితి నెలకొన్నది. కుటుంబాలలో మమత మానవీయత’ నైతిక విలువలు సహకారం’ ప్రేమ ‘దయ ‘కరుణ జాలి ‘ఆర్థత ‘అంతరించాయి. వ్యక్తుల్లో భౌతిక వాదం పెరిగి స్వార్థపూరిత మనస్తత్వం పగలు ద్వేశాలు పెరిగాయి .మనుష్యులు అంటే విలువ లేదు. మనిషికి మరో మనిషి అంటే బోర్ వచ్చేసింది. మానవీయ బంధాలు అంతరించి “మనీ” సంబంధాలే బంధాలైనాయి. (రాజ్యమేలుతున్నాయి) అధిక జనాభా, విలాస జీవనశైలి తమ సుఖ సంతోషాలకు అడ్డు వచ్చిన వారిని అంతమొందించే హింసా ప్రవృత్తి కుటుంబాల్లో పెరిగి నేర సంసృతి నెలకొనడం గమనార్హం.

కౌన్సెలింగ్( మధ్యవర్తిత్వ) వ్యవస్థ లేకపోవడం ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై స్వేచ్ఛా ‘స్వతంత్ర ‘కుటుంబాల సంఖ్య పెరిగింది. కుటుంబాలలో ఏర్పడే వివాదాలు’ తగాదాలు తీర్చే పెద్దల కౌన్సెలింగ్ వ్యవస్థ లేదు. మధ్య వర్తిత్వం వహించే పెద్దలు వృద్ధులు ఓల్టేజ్ హోంల్లో ఉంటున్నారు. రాజీ కుదిర్చే వ్యవస్థ లేకపోవడం కుటుంబాలను కంట్రోల్ చేసే సామాజిక వ్యవస్థ లోపించడం వల్ల వ్యక్తుల ఇష్టాలకు ప్రాధాన్యత పెరిగింది. సామాజిక నియంత్రణ కరువైంది.

**నిర్వహణ నైపుణ్యం :** గృహనిర్వహణ’ కుటుంబ నిర్వహణ గొప్పకళ. అనుభవం వయసుతో నిర్వహణ కళ అబ్బుతుంది. కుటుంబ బడ్జెట్ రూప కల్పన గొప్ప కళ అందరికీ లేకపోవడం వల్ల కుటుంబ వ్యవస్థ అతలా కుతలం అవుతుంది. మెరుగైన మానవ సంభందాలు సత్ ప్రవర్తన సచ్చీలత మర్యాధలు అవగాహన కుటుంబ విలువలు పాటించే పరిస్థితులు క్షిణిస్తున్నాయి. మొండిగా మొరటుగా ప్రవర్తిస్తున్నారు. నేను నాభార్య/భర్త నా పిల్లలు అనే సిద్దాంతం పోయి నాది నాదే అనే పాలసీ వచ్చింది. పిల్లలకు పెళ్లి కాగానే వేరు పడేయటం వేరు పడి సొంత ఇల్లు / అద్దె ఇల్లు తీసుకొని పెళ్లి చేసుకునే సంపూర్ణ స్వతంత్ర వ్యక్తుల సంఖ్య పెరగపోవటం నూతన ఆచారమైంది. ఎవరికి వారే యమునా తీరే సంస్కృతి నెలకొంది. కుటుంబ విలువలు,కట్టు బాట్లు ఇక ఉండవు. ఇష్టారాజ్యం రోజులు వచ్చాయి. అన్నా దమ్ములు, అన్నా చెల్లెళ్ల, అక్కా’తమ్ముళ్ళ, భార్యా’ భర్తల మధ్య బలమైన బంధాలు ఇప్పుడు లేనే లేవు. సమస్త మానవ సంబంధాల స్వభావ స్వరూపాలు మారిపోయి కుటుంబ పరువు ప్రతిష్టలు మసక బారుతున్నాయి. మనిషి తత్వం అంతరించి” మనీ”తత్వం పెరిగింది.

**నెట్టింట బంధాలు :** ప్రపంచీకరణ’ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ‘డిజిటలీ కరణ విస్తరించి డిజిటల్ ప్లాట్ ఫామ్ పైన ఉన్నటువంటి నెట్టింట (ఇంటర్నెట్)బందియైన సంబంధ బాంధవ్యాలే తమకి నిజమైనవి అని అపోహలో బతుకుతున్న జనం పెరిగి పోతున్నారు. ఒక వ్యక్తి మరణిస్తే వాట్సాప్ లో ఫేస్బుక్లో ఆకర్షణీయమైన మెసేజ్ పెట్టి అంతటితో వదిలేస్తున్నారు. తన శ్రద్ధాంజలి( సంతాపాన్ని) నలుగురి మధ్య ఘటించే ఓపిక లేకుండా’ “బిజీ” జీవనానికి అలవాటు పడటం శోచనీయం. మోయడానికి కూడా నలుగురు రాని పరిస్థితులు దాపురించాయి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పతనానికి సమాజంలోని అన్ని వ్యవస్థలు సమాన బాధ్యత వహించాలి. కుటుంబ ప్రాముఖ్యత పాటించాల్సిన నైతిక సామాజిక విలువలు సూత్రాలు కట్టుబాట్లు విధులు బాధ్యతలు తెలియచేయాలి. కుటుంబ వ్యవస్థపునరుద్ధరణ వ్యక్తి సంస్కరణతో ప్రారంభం కావాలి. పటిష్ఠమైన కుటుంబ వ్యవస్థ వల్ల ఒనగూరే ప్రయోజనాల పట్ల స్వచ్ఛంద’ సాంస్కృతిక సంస్థలు అవగాహన కలిగించాలి.

సుస్థిరమైన పటిష్ఠమైన కుటుంబ వ్యవస్థ సుస్థిరమైన పటిష్ఠమైన కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణకు సమాజం ప్రభుత్వాలు సమిష్టిగా కృషి చెయ్యాలి. కుటుంబాలలో నెలకొన్న విభేదాలను కుటుంబ పెద్దలు తొలగించాలి. కుటుంబాలలో ప్రేమ ‘ఆప్యాయత అనురాగాలు’ ఆత్మీయత ‘అభిమానం సుఖ ‘శాంతులు నెలకొల్పాలనే ఉదాత్త లక్ష్యాలతో సామాజిక పరివర్తన చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. నైతిక విలువలు బి మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి ప్రభుత్వం నూతన విద్యా విధానం లో నైతిక విలువలు మానవీయ విలువలను పాఠ్యాంశంగా చేర్చాలి .పాఠశాల’ కళాశాల స్థాయిలో హిందూ సంస్కృతి ‘ఆధ్యాత్మికత ‘వేదాలు ఉపనిషత్తులు ‘భగవద్గీత పారాయణం పట్ల విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించాలి. ఉమ్మడి కుటుంబం పవిత్రత ప్రాముఖ్యత పట్ల ప్రతి కుటుంబంలో చర్చించాలి. సుద్రుఢ కుటుంబ వ్యవస్థబి ప్రతేక వ్యూహం ఆధునిక టెక్నాలజీ మోజులో పడి కుటుంబాలను అశ్రద్ధ చేయకూడదు. ఆదునిక సాంకేతిక ప్రవాహంలో కుటుంబ వ్యవస్థ కొట్టుక పోకుండ సుదృఢమైన కుటుంబ వ్యవస్థ నిర్మాణమే లక్ష్యంగా ప్రతేక సామాజిక వ్యూహాలను ప్రభుత్వాలు రూపొందించాలి. పర్యావరణం విధ్వంసం వల్ల జరిగే ఉపద్రవాల కన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పతనమైతే జరిగే సామాజిక ‘ఆర్థిక ఉపద్రవాల గురించి మీడియా’ సినిమా ‘ప్రచారం చెయ్యాలి. ప్రభుత్వం’ స్వచ్ఛంద సామాజిక సంస్థలు ధార్మిక సంస్థలు’ మహిళా సంఘాలు’ యువజన సంఘాలు ‘ గ్రామ పంచాయితీలు సమిష్టిగా కృషి చెయ్యాలి . స్వాతంత్ర ఉద్యమ తరహాలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునర్జీవనానికి బలమైన సామాజిక ఉద్యమాన్ని నిర్మించాలి.

**(మే 15 అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం సందర్భంగా)**



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక విశ్లేషకులు
ఫ్రీలాన్స్ రచయిత
కరీంనగర్

# గెలిచి నిలిచేదెవరో..! అంతటా ఆసక్తి!!

ఎన్నికలు ముగిసిన సందర్భంగా ఓటరు తన ఓటు వినియోగించుకున్న ఫలితం ఎటువైపు తీర్పు చెప్పిందో ఆసక్తిగా గమనిస్తుంటాడు. గత కొద్ది రోజులుగా ఓటరుని ప్రసన్నం చేసుకోవాలని అనేకమైనటువంటి ప్రచార సరళి జరగగా కొనసాగి నిన్నటి చివరి రోజున ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ అనంతరం ఓటరు ఏ అభ్యర్థికి ఓటు వేశాను! అది నిజమేనా!! తన తీర్పు సరైనదేనా తెలుసుకోవడానికి ఫలితాలపై ఆసక్తిగా ఉన్న ఓటరు మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే మరి.

సంచులు పట్టుకుని డబ్బులు పంచేవారు కాదు కావలసింది! మంచివాడు! మనవాడు!! మన అందరి వాడు ఆపదలో అన్నా అంటే నేనున్నా అంటూ మీ ముందుకు వచ్చే మీ ఆత్మీయుడు మీ వాడు ఇలా రకరకాలుగా ఎన్నికల సరలిలో తామే ఎవరికి వారు నిజమైన మంచి అభ్యర్థి అని ఓటరుని నమ్మబలికించి అభ్యర్థి తనవైపు ఓటును మలుచుకునే క్రమంలో చెప్పేది ఏదైనా చేసేది మరోటిగా ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి, అనుచరులు, కార్యకర్తలు ప్రతిరోజు గడపగడపకు తిరిగి ఒకానొక సమయంలో అయ్యో పాపం వీరు ఇన్ని రోజులు మన ఇంటి వద్దకు వచ్చి ఎంతో ఆత్మీయతతో ఓటు అభ్యర్థిస్తున్నారే!! మరి ఈయనకే నా ఓటు అనేట్టుగా వారి మనసులను కదిలిస్థాయి. మరికొందరు డబ్బు, మద్యం పంచిపెట్టి అక్రమ మార్గంలో ఓట్లు సంపాదించుకునే ప్రయత్నం చేస్తారు. ఒకప్పుడు డబ్బు మధ్యానికి ఎక్కువగా ఓట్లు కూడగట్టుకునే అభ్యర్థులు ఇది ఎంతవరకు ప్రభావితం చూపుతుందని అభ్యర్థులే తలమునకలవుతున్న సందర్భాలు కూడా నేటి పరిస్థితుల్లో జరుగుతున్నాయి. అంటే ఓటరు చైతన్యం ఎంతవరకు పెరిగింది అనేది మనం గమనించాలి.



**చెప్పేది చెప్పుడే వేసేది వేసుడే :** ఏ ఓటర్ గాని నేను నీకు ఓటు వేయను అని చెప్పే ధైర్యం ఉండదు కదా నేరుగా! అయినా ఓటు ఎవరికి వేశామని బహిర్గతం చేయొద్దని ఉన్నా ఒకవేళ చెప్పాలని ఉన్నా కొద్ది మొహమాటానికి గురి అవుతారు. అయితే అభ్యర్థి, అనుచరులు, కార్యకర్తలు ఓటర్లను ఓటు అడిగితే అప్పుడు ఓటరు నీకే నా ఓటు అంటూ నమ్మిస్తాడు!!

**కంచుకోటల్లో తీర్పులు ఎటు? :** అభ్యర్థులు ఎన్నో ఏళ్లుగా ఏలుతున్న కొందరికి కూడా చేదు అనుభవం చిక్కక తప్పదుగా మారుతుంది. వైవిధ్యంగా ఓటరు ఎప్పుడు ఆలోచిస్తున్న నేపథ్యంలో అందులో ప్రధాన పాత్ర సోషల్ మీడియా ప్రభావం నేటి కాలంలో మరి ఎక్కువ అయ్యిందని చెప్పవచ్చు. ఎందుకంటే అవునన్నది కాదని!! కాదన్నది అవునని!! సోషల్ మీడియా కొన్ని సందర్భాలలో వివిధ రకాల శీర్షికలతో ఓటరు అయోమయంలో పడినప్పటికీ ( వ్యూస్ కోసం ప్రధానంగా కొన్ని ఆకర్షణీయమైన శీర్షికలతో ) జరిగినప్పటికీ.... మరి ఏది నిజం! ఏది అబద్ధం!! అని ఓటరు తెలుసుకొనుటకు ఎన్నికల చివరి రోజుకు ఒక రోజు ముందు ప్రశాంతంగా ఎలాంటి ప్రచార ఆర్భాటాలు ఉండకుండా ఎన్నికల కోడ్ను విధిస్తుంది.


**సర్వేలను ఆసక్తిగా తిలకిస్తున్న నేటిజెన్లు :** ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత తన ఫలితం ఎటువైపు మళ్ళింది! అని ఫలితాలను తెలుసుకొనుటకు ఆసక్తిగా ఉంటాడు. ఆ తరుణంలో అనేక సర్వే సంస్థలు ఏ ఫలితాలను చెబుతుందో ఒకసారి వీక్షించాలి. అని వేచి చూస్తున్న తరుణంలో ఎక్కువ ఏ సంస్థలు ఏ ఫలితాన్ని చెబుతున్నాయి. ఎన్నికల తీర్పు వచ్చేదాకా కూడా ఓటరు ఆసక్తితో తెలుసుకోవాలని వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యుట్యూబ్ ఇలా తదితర సామాజిక మాధ్యమాలలో వచ్చే సమాచారాన్ని గమనిస్తున్నారు. వివిధ రాష్ట్రాలలో అనేకమంది కార్యకర్తలతో, బహిరంగ సభలతో, రోడ్ షోలతో, గడప గడప ప్రచారాలు, చరవాణిలో పలకరింపులు ప్రచారాలు కొనసాగగా పార్టీల తరపున అభ్యర్థులు చేసిన ప్రయత్నాలకు ఫలితం ఓటరు నిర్ణయమే కదా మరి! పోలింగ్ ముగిసిన తదుపరి ఫలితాలు వేచి చూడాల్సిందే!!



డా. చిటికెన కిరణ్ కుమార్
రచయిత, విమర్శకులు
సభ్యులు, ఐ. బి. ఆర్. ఎఫ్
9490841284

# జీహెచ్ఎంసీలో ముగిసిన పోలింగ్

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి
- మాదాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న రోనాల్డ్ రోస్



**హైదరాబాద్, మే 13 (జనం సాక్షి):**

జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. సోమవారం హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్ లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఆయా రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ సమయంలో కొన్ని సమస్యలు తలెత్తాయని, వెంటనే వాటిని సంబంధిత ఇంజనీర్స్ తో సరి చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి మొఘల్ పుర హరి బౌలి రైఫాయం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. మాదాపూర్ లోని వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కాలేజీలోని పోలింగ్ కేంద్రంలో రోనాల్డ్ రోస్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో (జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో) ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా మానిటరింగ్ చేశారు. తన దృష్టికి వచ్చే అంశాలపై అధికారులను అప్రమత్తం చేశారు. ఓటరు హెల్ప్ లైన్ ఫిర్యాదు కేంద్రాన్ని, ఎంసిసి కేంద్రంలో సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఫిర్యాదులు వచ్చాయా అంటూ ఆరా తీశారు. ఆయా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగిందని డిఈఓ వివరించారు. జిల్లాలో సికింద్రాబాద్, హైదరాబాద్, పార్లమెంట్‌కు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల జరిగాయి. మొత్తం జిల్లాలో 3986 పోలింగ్ కేంద్రాల్లో 45 లక్షల 91 వేల 201 ఓట్లు కలరు. అందులో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో 1944 పోలింగ్ కేంద్రాల్లో 22,17,9054 ఓటర్లు, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో 1810 పోలింగ్ కేంద్రాల్లో 21,20,401 ఓటర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో 232 పోలింగ్ కేంద్రాల్లో 2,53,706 ఓటర్లు కలరు. మే 13 న ఓటింగ్ సందర్భంగా హైదరాబాద్ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు అందిన సమాచారం మేరకు 39.17శాతం, సికింద్రాబాద్ పార్లమెంట్ లో 42.48శాతం, కంటోన్మెంట్ నియోజకవర్గం 47.88శాతం ఓట్లు నమోదయ్యాయి పూర్తి సమాచారం రాత్రి వరకు వచ్చే అవకాశం కలదు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈ వి ఏం లతో పాటు పోలింగ్ సిబ్బంది ఆ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ వద్ద కు పూర్తి బందోబస్తు తో సెక్టర్ ఆఫీసర్‌తో కలిసి క్షేమంగా చేరుకున్నారు. అక్కడ పోలైన ఓట్ల పూర్తి సమాచారంతో సెక్టార్ వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తీసుకొని ఎన్నికల నియమావళి ప్రకారంగా నివేదిక అందించిన తర్వాత ఇంటికి వెళ్లేందుకు ఏర్పాటుచేసిన ఉచిత బస్సు సౌకర్యంను కల్పించారు. దాంతో పాటు పోలింగ్ అధికారులకు డిఆర్‌సి సెంటర్ వద్ద భోజన వసతి కల్పించారు.



## కాంగ్రెస్ పాలనపై ప్రజల విరక్తి

### మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ మే,13(జనం సాక్షి)**

ప్రజలందరూ మళ్ళీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నందనవనం ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకొని బయటకు వస్తున్న హస్తినపురం డివిజన్ బీఆర్ఎస్ కేవిఅధ్యక్షులు వడిత్యవత్ భీంలాల్ నాయక్ ను పార్లమెంట్ ఎన్నికల సంధర్భంగా సందర్శనకి వచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, ఓటు హక్కు వినియోగించుకున్న వడిత్యవత్ భీంలాల్ నాయక్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తితో విసిగి చెందారని మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. నేటితరం యువతి యువకులు భారత దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పాలని పిలుపునిచ్చారు

## మంచిర్యాలలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సేవలు

**ఖైరతాబాద్, మే 13 (జనం సాక్షి) :**

దేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ తెలంగాణలోని మంచిర్యాల్‌లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించిందని బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, జియో నేషనల్ హెడ్ అమితే ష్ ఆనంద్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడు తూ దేశంలోని టైర్-2, టైర్-3 నగరాల్లో ఇన్సూ రెన్స్ వ్యాప్తినిపెంచడం ద్వారా పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా తమ సంస్థ కార్యకలాపాలు విస్తరిస్తున్నట్లు చెప్పారు. బజాజ్ అలియంజ్ తన నైపుణ్యంతో మంచిర్యాల్ ప్రజల కు జనరల్ ఇన్సూరెన్స్‌కి సంబంధించి వినూత్న ప్రోడక్టులు పరిష్కారాలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతంచే యడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహా త్మక హబ్‌గా ఉపయోగ పడుతుందన్నారు.



## ఓటింగ్‌లో సినీ తారలతో నాయకులు

**రాజేంద్రనగర్,మే 13(జనం సాక్షి)**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మణికొండ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక రాజకీయ నాయకుల సాన్నిహిత్యంలో సినీ తారలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. అంజన్ కుమార్ గౌడ్, మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి, రాఘవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వినియోగించుకోగా, భారాస ఫ్లోర్ లీడర్ కి రామకృష్ణారెడ్డి, ఏర్పుల కుమార్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సినీ హీరో జగపతిబాబు, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి దంపతులు, జబర్దస్త్ ఫేమ్ వెంకీ, శివ బాలాజీ, మధుమిత దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారితో భారాస అధ్యక్షురాలు రూపారెడ్డి ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

**హైదరాబాద్, మే 13 (జనం సాక్షి):**

తెలంగాణ సీనియర్ ఐపీఎస్ అధికారి, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సార్వత్రిక ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొండాపూర్ చిరాక్ పబ్లిక్ స్కూల్ లోని 375వ పోలింగ్ బూత్ లో సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా సజ్జనర్ గారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమానంగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించిదని అన్నారు. భవితకు భరోసానిచ్చే ఓటును నిస్వార్థంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకుని.. సమర్థ నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లందరూ పాల్గొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. అందరూ ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలన్నారు. ముందు ఓటు వేసిన తర్వాతే ఇతర పనులు చూసుకోవాలని చెప్పారు. ప్రతి పౌరుడు ఓటు వేయడాన్ని సామాజిక బాధ్యతగా భావించి.. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ లో పాల్గొనాలని అన్నారు. ఓటేసుందుకు సొంతూళ్లకు వెళ్లేవారి కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని చెప్పారు. రెండు రోజుల్లో రికార్డు స్థాయిలో



1.50 కోట్ల మంది బస్సుల్లో రాకపోకలు సాగించారని తెలిపారు. తిరుగుప్రయాణంలోనూ అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుదం

### రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్

**తాండూరు మే 13 (జనం సాక్షి)**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం తాండూర్ పట్టణం శంషార్ గల్లిలోని ప్రభుత్వ పాఠశాల144వ బూత్‌లో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్ తన ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరూ కూడా ఈరోజు దేశానికి జరుగుతున్నటువంటి ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకోవాలి అన్నారు. ప్రపంచంలో అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైనటువంటి భారతదేశంలో జరుగుతున్నటువంటి ఎన్నికలు కాబట్టి అందరు కూడా ఓటు హక్కును వినియోగించాలని అయన ప్రజలను కోరారు. మనం ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు రాజ్యాంగం మనకు కల్పించినటు వంటి ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ఆయనతో పాటు కౌన్సిలర్ సోమశేఖర్, భాను, విజయ్, నరేష్, అఖిల్, హరీష్ తదితరులు ఓటు వేశారు.

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మోహన్ రావు

## ఎదిరెలో పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించిన గ్రామస్తులు ?

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎగిరే గ్రామంలో సోమవారం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలను గ్రామస్తులు బహిష్కరించారు. ఈ గ్రామంలోని 94 , 95, 96 పోలింగ్ స్టేషన్ లలో మొత్తం ఓట్లు 3299 ఉన్నాయి. ఎన్నికల అధికారులు, పోలీసులు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వారు ఎన్నికల్లో పాల్గొనేందుకు ఒప్పుకోలేదు. అమర్ రాజా కంపెనీ ఎత్తివేయాలని కోరుతూ ఎదురే గ్రామపంచాయతీ ముందు 59 రోజులుగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యను పరిష్కరించలేదని, అందుకే గ్రామస్తులంతా ఒక నిర్ణయానికి వచ్చి పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించడం



జరిగిందని గ్రామస్తులు తెలిపారు. అమర్ రాజా కంపెనీ ఎత్తివేసే వరకు ఈ నిరసన దీక్ష కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు . ఈ సమస్య ఒక కుటుంబ సమస్యనో, ఒక వ్యక్తి సమస్యనో కాదని, గ్రామ ప్రజలందరి సమస్య అని, అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించి మా గ్రామానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. పరిష్కరించని యెడల ఉద్యమాన్ని మరింతర ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

**65 ఓట్లు పోలింగ్ ?**

ఎదిరె గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయం తీసుకోక ముందే సుమారు 65 ఓట్లు పోలైనట్లు తెలిసింది. గ్రామస్తులంతా సమావేశం ఏర్పాటు చేసుకొని తీర్మానించుకునే లోపే ఉదయం సమయంలో ఈ ఓట్లు పోలయ్యాయనీ సమాచారం. గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించాలని తీర్మానం చేసుకున్న తర్వాత ఎవరు ఓటు వేయడానికి పోలింగ్ బూత్లకు వెళ్లలేదు.

## చేవెళ్ల మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**చేవెళ్ళ మే 13(జనం సాక్షి)**

దేశ వ్యాప్తంగా జరిగిన 4 దశలో లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ళ లోక్ సభ ఎన్నికలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6గంటల వరకు సజావుగా జరిగింది. వివిధ పార్టీల నాయకులు భద్రతా సిబ్బందికి పోలింగ్ నిర్వహణ అధికారులకు పరస్పరం సహకరించారు. చేవెళ్ల ప్రభుత్వ బాలికల పాఠశాలలో జరిగిన పోలింగ్ కేంద్రానికి ఆయా పార్టీల పార్లమెంటు అభ్యర్థులు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. చేవెళ్ల లోక్ సభ స్థానం నుండి బరిలో ఉన్న బిజెపి పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆయన స్వగ్రామం ధర్మసాగర్ లో, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ లోక్ సభ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డి మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎలక్షన్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మండలంలోని గ్రామాల వారిగా పోలింగ్ శాతం ఈ విధంగా జరిగింది. కేసారం గ్రామంలో మొత్తం ఓట్లు 876 ఉండగా 701 ఓట్లు పోలవ్వగా మొత్తం 80 శాతం ఓటింగ్ జరిగింది. తంగడపల్లి గ్రామంలో మొత్తం ఓట్లు 2640 ఉండగా 1749 ఓట్లు పోలవ్వగా 66% పోలింగ్ జరిగింది. ముడిమ్యాల గ్రామంలో మొత్తం ఓట్లు 1519 ఉండగా 1253 ఓట్లు పోలవ్వగా 82శాతం ఓటింగ్ జరిగింది. మల్కాపూర్ గ్రామంలో మొత్తం ఓట్లు 1464 ఉండగా 1221 పోలై 83శాతం ఓటింగ్ జరిగింది. మీర్జాగూడ గ్రామంలో మొత్తం ఓట్లు 927 ఉండగా 735 ఓట్లు పోలై 79 శాంతం పోలింగ్ జరిగింది. ఆలూరు గ్రామంలో మొత్తం ఓట్లు 4730 ఉండగా 3791 ఓట్లు పోలై 80 శాతం పోలింగ్ జరిగింది. అల్లవాడ గ్రామంలో మొత్తం ఓట్లు 1234 ఉండగా 996 ఓట్లు పోలై 81 శాతం ఓటింగ్ జరిగింది. దామరగిద్ద గ్రామంలో మొత్తం ఓట్లు 1569 ఉండగా 1232 ఓట్లు పోలై 87 శాంతం ఓటింగ్ జరిగింది. ఊరెళ్ళ గ్రామంలో మొత్తం ఓట్లు 2547 ఉండగా 1879 ఓట్లు పోలై 74 శాతం పోలింగ్ జరిగింది. ఖానాపూర్ గ్రామంలో మొత్తం ఓట్లు1175 ఉండగా 831 ఓట్లు పోలై 71 శాతం పోలింగ్ జరిగింది. గొల్లపల్లి గ్రామం దాని అనుబంధ గ్రామం ధర్మసాగర్ లో మొత్తం 1027 ఓట్లు ఉండగా 814 ఓట్లు పోలై 80శాంతం ఓటింగ్ జరిగింది. అంతారం గ్రామంలో మొత్తం ఓట్లు 1808 ఉండగా 1226 ఓట్లు పోలై 68 శాతం పోలింగ్ జరిగింది. కందవాడ గ్రామంలో మొత్తం ఓట్లు 2137 ఉండగా 1669 ఓట్లు పోలై 78 శాతం పోలింగ్ జరిగింది. ఇబ్రహీంపల్లి గ్రామంలో మొత్తం ఓట్లు 947 ఉండగా 787 ఓట్లు పోలై 88 శాంతం పోలింగ్ జరిగింది. పామేన గ్రామంలో మొత్తం ఓట్లు 1348 ఉండగా 1037 ఓట్లు పోలై 76శాతం పోలింగ్ జరిగింది. రామన్నగూడ గ్రామంలో మొత్తం ఓట్లు 882 ఉండగా 681 ఓట్లు పోలై 77శాంతం పోలింగ్ జరిగింది. తల్లారం గ్రామంలో మొత్తం ఓట్లు 909 ఉండగా 617 ఓట్లు పోలై 67శాంతం పోలింగ్ జరిగింది. మండలంలోని మిగతా గ్రామాల వివరాలు తెలియాల్సివుంది.



## బాలనగర్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

### మండలంలో 75 శాతం పోలింగ్

**బాలనగర్ మే 13 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బాలనగర్ మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు బాలానగర్, పెద్దరేవల్లి, గౌతపూర్, మొదంపల్లి పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు. బాలనగర్ మండల కేంద్రంలోని 81వ పోలింగ్ బూత్ లో వివి ప్లాట్లు కొద్దిసేపు మొరాయించడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మండలంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాలనగర్ ఎస్ఐ తిరుపాజీ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోవడానికి ఆసక్తి కనబరిచారు. అధికారుల అందించిన సమాచారం ప్రకారం బాలనాగరం మండలంలో 75 శాతం ఓట్లు పోలయ్యాయి. మండలంలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 68.40 శాతం పోలింగ్

### జిల్లాలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి . పార్లమెంట్ ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు 68.40% పోలింగ్ జరిగింది. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. దీంతో ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికలు రిటర్నింగ్ అధికారి జి. రవి నాయక్, ఎన్నికల సాధారణ పరిశీలకులు షేవాంగ్ గ్యాచో భూటియాలు మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరం కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా



ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో 63.26% ఓటింగ్ జరగగా, దేవరకద్రలో 71.90 శాతం, జడ్చర్ల లో 72.13 శాతం, కొడంగల్‌లో 65.54 శాతం, నారాయణపేట లో 66. 67 శాతం, మక్తల్ లో 67. 61 శాతం, షాద్నగర్ నియోజకవర్గంలో 72. 42 శాతం ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల సిబ్బంది వికలాంగులకు వీల్ చేర్లలో పోలింగ్ కేంద్రానికి తరలించారు. పోలింగ్ సరళిని బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి , మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్‌లు, దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లు ఎన్నికల పోలింగ్ సరళిని పలు పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించారు. జిల్లాలోని భద్రత ఏర్పాట్లను ఎస్పీ హర్షవర్ధన్ పరిశీలిస్తూ పోలీసు అధికారులకు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇస్తూ ప్రశాంతంగా పోలింగ్ ముగిసేలా అన్ని భద్రత చర్యలు తీసుకున్నారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్

### జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, మే 13 (జనం సాక్షి)**

జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గోపాల్ జీ తివారి, ఐఎయస్‌తో కలిసి నారాయణఖేడ్ పట్టణంలో వివిధ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగినట్లు తెలిపారు. ఆరు గంటల లోపు కేంద్రాలకు వెళ్లిన ఓటర్లకు ఆలస్యమైన ఓటు వేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతినిచ్చినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, జిల్లా ప్రజలు ఎవ్వరుకూడా సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మరాదని అన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని, పెట్రోలింగ్ మరియు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం గస్తీ కాస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షించాయన్నారు.

# అధైర్యం వద్దు అండగా ఉంటా



### కౌన్సిలర్ రాధాకృష్ణ కుటుంబానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో మే13 (జనం సాక్షి)**

నపర్తి పట్టణం 31 వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని రాధాకృష్ణ మృతి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రాధాకృష్ణ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్గా కొనసాగుతూ 31 వార్డు కౌన్సిలర్గా కాంగ్రెస్ పార్టీలో గట్టిపట్టున్న నాయకుడిగా పేరొందిన బండారు రాధాకృష్ణ అనారోగ్యంతో మృతి చెందడం దురదృష్టకమన్నారు.రాధాకృష్ణ మృతి కుటుంబానికే కాక కాంగ్రెస్ పార్టీకి సైతం తీరని లోటని ఆయన సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ స్థానిక కౌన్సిలర్ వెంకటేష్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు మనందరి బాధ్యత

### కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు

**పటాన్చెరు మే13 (జనం సాక్షి)**

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఓటు హక్కును వినియోగించుకునున్నారు. ఓటు వేసే ముందు తల్లిదండ్రులు నిర్మల్, రాధా స్మారక విగ్రహాల వద్ద పూలమాలలతో నివాళులర్పించి, ఆశీర్వాదం తీసుకున్నారు. తన స్వగ్రామం పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధి చిట్కుల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో నీలం మధు ఓటు వేశారు. ఆయన సతీమణి కవితతో కలిసి ఓటు హక్కును వినియోగించుకునున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు బాధ్యతాయుతమైందని, అలాంటిది ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి



చేశారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళని కూడా పరిశీలించమన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్కు ఓటర్లు భారీ ఎత్తున విచ్చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్నికల అధికారులు కూడా ఓటర్లకు అన్ని రకాల ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనను ప్రజలు తప్పకుండా ఆశీర్వదిస్తారని నీలం మధు ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా 14 ఎంపి సీట్లు గెలవబోతున్నాం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో మే13 (జనంసాక్షి)**

ప్రస్తుతం జరుగుతున్న ఎంపి ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలోని 66వ పోలింగ్ బూత్లో ఎంఎల్ఏ మేఘా రెడ్డి, సతీమణి ,శారద రెడ్డి దంపతులిద్దరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా



ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా

వేలాది కుటుంబాలను కలిశామని ఎక్కడ చూసినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 60 వేల నుంచి 70 వేల ఓట్ల మెజారిటీతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలవబోతున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఅరెస్ పార్టీ కనుమరుగవడం ఖాయమని ఆయన అన్నారు.హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని దీవిస్తున్న ఓటర్ల అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి

**సంగారెడ్డి ప్రతినిధి, మే 13 (జనం సాక్షి)**

పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిషతో కలిసి జోగిపేట మార్కెట్ యార్డులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థులు బీబీ పాటిల్, సురేష్ షెట్కార్, నీలం మధు, వెంకట్రాంరెడ్డి, గాలి అనిల్ కుమార్తో పాటు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్, నాయకులు రాజేశ్వర రావు దేశ్పాండే, పులిమామిడి రాజు ముఖ్య నాయకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఎంపీగా వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయం

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దౌల్తాబాద్ మే 13(జనం సాక్షి)**

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామిరెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో ఆయన పర్యటించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. దుబ్బాక నియోజకవర్గం మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీకి పునాది రాయి అని ఎన్నికలు ఏవైనా ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే జనం జై కొడతారన్నారు. అలివికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ హామీలు అమలు చేయడంలో బొక్క బోర్లా పడిందని, ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. బిజెపి తెలంగాణ చేసింది ఏమి లేదని ప్రజలు గ్రహించారని తెలంగాణకు కెసిఆర్ శ్రీరామరక్షగా ప్రజలు భావిస్తున్నారన్నారు. గతంలో దుబ్బాక ఎమ్మెల్యేగా ఘనవిజయం అందించిన దుబ్బాక ఓటర్లు ఈసారి ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వైపు నిలిచారని, ఏ గ్రామంలో చూసినా బీఆర్ఎస్ ప్రభంజనం కనిపిస్తుందన్నారు. ఎంపీ అభ్యర్థి



వెంకటరామరెడ్డి లక్షపై చిలుకు మెజారిటీతో ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.. ఎంపీ ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట రాష్ట్ర నాయకులు బొంపల్లి మనోహరరావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్, యూత్ నాయకులు సయ్యద్ ఖలిలోద్దీన్, బిఆర్ఎస్ నాయకులు ముత్యం గారి స్వామి, నాగరాజు, గొల్ల శేఖర్, పవన్ కళ్యాణ్, మణికంఠ, నరేష్, మల్లేష్, నాగరాజు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



### జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో మే 13 (జనం సాక్షి)**

మెదక్ పార్లమెంటు నియోజకవర్గాల్లో . ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా ముగిసింది. ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎంలను నర్సాపూర్ బివిఆర్ఐటి కాలేజీలో ఏర్పాటుచేసిన రిసెప్షన్ సెంటర్కు తరలించి అక్కడ ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములో భద్రపరచనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశమందిరంలో లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు పరిశీలించారు. శ్రీహర్ష, ఎస్పి యోగేష్ కంటోల్ రూం నుంచి పర్యవేక్షించారు.కాగా ఎన్నికల పరిశీలకుడు శేవాంగ్ జిల్లా కేంద్రంలోని 142,143,144 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.



**వనపర్తి బ్యూరో మే 13 (జనం సాక్షి)**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు వనపర్తి జిల్లాలో శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి జిల్లాలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 6 గంటలకు సమాప్తం అయినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు సైతం పారదర్శకంగా తమ ఓటును వినియోగించుకున్నందుకు అభినందనలు తెలిపారు.

పరిశీలించి, ఏ సెంటర్లో ఎంత శాతం పోలింగ్ నమోదయిందో అక్కడున్నటువంటి సెక్టర్ అధికారి బుచ్చానాయక్, ఏజెంట్లను అడిగి తెలుసుకున్నారు. సెక్టర్ నెంబర్ 22 లో 8084 మంది ఓటర్లకు గాను 7078 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక్కడ పోలింగ్ ముగిసే సరికి 87 శాతం పోలింగ్ నమోదయింది. మిగతా నాలుగు సెక్టార్లలో రాత్రి 7 గంటలు దాటినా కూడా పర్సంటేజీ లెక్కించే విధానంలో సెక్టర్ అధికారులు తడబడి ఓట్ల పర్సంటేజ్ వివరాలను చెప్పలేదు.



**తూప్రాన్ మే 13(జనం సాక్షి):**

మెదక్ పార్లమెంటు ఎన్నికల ఓటింగ్ సందర్భంగా తూప్రాన్ మనోహరాబాద్ మండలాలలో ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. ఉదయం ఆరు గంటల నుండి ఓటర్లు పోలింగ్ బూత్లోకి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.



### పేటలో 66,మక్తల్ లో 67 శాతం పోలింగ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

పాలమూరు పార్లమెంట్ లోకసభ ఎన్నికల్ల పోలింగ్ నారాయణపేట జిల్లా లో సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు సాగింది. జిల్లాలోని నారాయణపేట,మక్తల్ అసెంబ్లీ నియోజక పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.ఉదయం కొంత పోలింగ్ పుంజుకున్న మధ్యాహ్నం మందగించింది. తిరిగి సాయంత్రం పుంజుకుంది.ఉదయం 11 గంటల వరకు నారాయణపేట లో 24 శాతం మక్తల్ లో 25 శాతం మధ్యాహ్నం 3 గంటలకు నారాయణపేట లో 54 మక్తల్ లో59 శాతం పోలింగ్ నమోదు అయింది.పోలింగ్ ముగిసే సమయానికి నారాయణపేట నియోజకవర్గంలో 66 శాతం,మక్తల్ నియోజక వర్గంలో 67 శాతం పోలింగ్ నమోదు అయింది. అయితే పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్



**శివ్వంపేట మే 13 (జనం సాక్షి):**

మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటుగా మండల కేంద్రమైన శివంపేటలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ ఇలాంటి అవాంఛనీయ ఘటన చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. మండలంలో మొత్తం 33,815 ఓటర్లు ఉండగా వారికోసం 52 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. అలాగే మండల పరిధిలోని కొత్తపేట, గోమారం, దొంతి గ్రామాలను సమస్యాత్మక కేంద్రాలుగా ఎన్నికల అధికారులు గుర్తించి, ఆయా గ్రామాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శివంపేటలో పోలింగ్ బూతులను కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. అదేవిధంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తన స్వగ్రామమైన గోమారం గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత ఆమె మండల పరిధిలోని వివిధ గ్రామాల పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్ల నమోదు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి మండల పరిధిలోని దొంతి గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ జరుగుతున్న సరళిని



**కృష్ణ మే 13 (జనం సాక్షి)**

మండలంలో సోమవారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి, మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీలో సార్వత్రిక ఎన్నికలలో 69.05శాతం పోలింగ్ జరిగినట్లు తహశీల్దార్ దయాకర్ రెడ్డి తెలిపారు. మండలంలో 29 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 21 వేల 748 ఓటర్లకు గాను 15 వేల 18 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో పురుషుల ఓట్లు అత్యధికంగా పోలయ్యాయి, మురహరి దొడ్డి గ్రామ పోలింగ్ స్టేషన్లో అత్యధికంగా 90.17 శాతం ఓటింగ్ జరగగా, కృష్ణ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 86 లో అత్యల్పంగా 54.76 పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు తంగడిగి బూతులో నీరు పోయాయి, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. గ్రామాలలో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా స్వచ్ఛందంగా వినియోగించుకున్నారు. అన్ని గ్రామాలలో పోలీసు బందోబస్తు తీసుకొని వరుస క్రమంలో మహిళలు, పురుషులు తదితరులు స్లిప్పులతో గుర్తింపు కార్డులతో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు మే 13 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఓటర్లందరూ తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని కోరారు.



## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

### భారీ మెజారిటీతో బిఆర్ఎస్ గెలవబోతోంది

**పటాన్చెరు మే 13 (జనం సాక్షి)**

పటాన్చెరు నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. నియోజకవర్గం పరిధిలోని పటాన్చెరు, రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్లోతోపాటు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువత సైతం గులాబీ పార్టీకి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. మెదక్ పార్లమెంటును భారీ మెజార్టీతో కైవసం చేసుకోబోతున్నట్లు ధీమా చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ సభ అభ్యర్థి వెంకట్ రామి రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలింగ్ సెంటర్ల పరిశీలించిన బిజెపి అభ్యర్థి అరుణమ్మ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం నారాయణపేట జిల్లా లోని పలుగ్రామాల్లో బిజెపి అభ్యర్థి డి కే.అరుణ పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. జిల్లాలోని దామరగిద్దా మండలం కానుకుర్తిలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలింగ్ సరళి, ఓటింగ్ పర్సెంటేజ్ వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించించారు. ఓటర్లకు అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు.

## ఎంపి ఎన్నికల్లో ఓటు వేసిన ప్రముఖులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లాలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ లో మొదటి సారి ఓటు హక్కు పొందిన యువతి యువకులు హుషారుగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.తమ ఓటు హక్కును దేశం కోసం వినియోగించు కోవడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే నారాయణపేట నియోజక వర్గంలో ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఎస్పీ దంపతులు గౌతమ్ యోగేష్, బిజెపి సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత కుర్మన్న నారాయణపేట జిల్లా కేంద్రంలో ఓటు వేయగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి దనవాడలో మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి కోయిల్ కొండ మండలం వెంకటాపురంలో ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ్ పాండు రెడ్డి, ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి నారాయణపేట మండలం సింగారం, అపక్ పల్లి లో ఓటు హక్కు వినియోగించు కున్నారు.


## ఓటు హక్కును వినియోగించుకున్న గద్వాల్ జడ్పీ చైర్ పర్సన్

**మానవపాడు, మే 13 (జనం సాక్షి)**

లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య.. మానవపాడు మండల పరిధిలోని జల్లాపురం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థకు పెద్దపీట వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య.. జల్లాపురం మాజీ సర్పంచ్ చిన్న దేవుడు, ఇతరులు పాల్గొన్నారు.



# ఆమె 'నాగరికత'



పోతుందో తెలియదు కదా! ఇంట్లో ఎందుకు చనిపోనిచ్చారు? ఎప్పటినుండో అనారోగ్యంగా ఉన్న వ్యక్తి కదా, ముందు తెలియదా అన్న అర్థాలు. బాత్రూంకి స్వయంగా వెళ్ళి బయటకు వచ్చిన తర్వాత పడిపోయిన మనిషిని లేవదీసే క్రమంలో నా రెండు చేతుల మధ్య ఊపిరి అందక ఊపిరి ఆగిపోయిన మనిషి. నెలలు మాత్రమే బ్రతుకుతారనుకున్న వ్యక్తిని సంవత్సరం పాటు కంటికి రెప్పలా కాచుకుని కాపాడుకున్నాను, ఆయనకు సమయం వచ్చేసింది, వెళ్ళిపోయారు. విగతజీవిగా మారిన ఆయన్ని రెండు గంటలు నట్టింట్లోనే పరుపువేసి పడుకోబెట్టాం. సంప్రదాయం ప్రకారం తలవైపు దీపం కూడా వెలిగించలేదు. మార్చురీకి పంపి ఖండాంతరంలో ఉన్న కొడుకు వచ్చిన తర్వాత దహన క్రియలు చేయడం జరిగింది. హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కారాలు జరుపుతూ మా పార్కింగ్ ప్లేస్‌లో నుండి ప్రక్కవారి పార్కింగ్ ప్లేస్‌లోకి వారి భౌతికకాయం జరిపినందుకు వారు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. పైగా ఆ భార్యాభర్తలిరువురూ ఒకరు టీచర్, ఒకరు ఎం.ఈ.ఓ. వీరు పాఠశాలల్లో పిల్లలకి ఏం సంస్కారం నేర్పుతారో! అడుగడుగునా మూఢాచారాలు, నిత్యం పూజలు చేస్తారు. దుఃఖంలో ఉన్న, వారి ప్రక్కనున్న సాటి మనిషి పట్ల క్రూరంగా వ్యవహరిస్తారు. ఆఖరికి మా పార్కింగ్ ప్లేస్‌కి తెరలు అడ్డు కట్టుకుని కార్యక్రమం జరిపించాము. వేరే ఫంక్షన్ హాల్‌లో భోజనాలు ఏర్పాటు. ఆ రోజు మా ప్రక్క పార్కింగ్ ప్లేస్‌లో కారు పార్క్ చేసే ఉంచారు. ఇంకొక్క వికృతం ఏంటంటే ఆ రోజు నా చేత తెల్లచీర కట్టించడం, నా ముఖం బయటికి కనబడకుండా కట్టడి చేయడం లాంటి మూరాచారాలను బలవంతంగా అమలు చేయించడంలో మా అత్తగారు కృతకృత్యులయ్యారు. అయినా నా స్నేహితురాండ్రు ఇద్దరు నా దగ్గరికి వచ్చి కూర్చుని నాకు అండ అనిపించారు.

ఆయనకి ఆరోగ్యం బాగాలేదని తెలిసిన తర్వాత మొట్టమొదటగా నేను హౌస్ ఓనర్‌తోనే విపులంగా మాట్లాడాను. ఒకవేళ ఇంట్లో ఉండగా జరగరానిది జరిగితే మీకేమన్నా అభ్యంతరాలు ఉంటాయా? అని. మాకలాంటివేమీ లేవు ఆంటీ, ఇంట్లో ఏమీ చేయొద్దు, పార్కింగ్ ప్లేస్‌లో పెట్టుకోండి, కార్యక్రమాలు అవి అక్కడే చేసుకోండి అని భరోసా ఇచ్చారు ఆమె. హమ్మయ్య! అనుకున్నాను. ఆ భరోసా వల్లనే మా వారి స్వగ్రామం వెళ్ళిపోవాలని అనుకుని కూడా ఈ ఇంట్లోనే ఉండిపోయాం. కానీ వారు మరణించిన తర్వాత వీళ్ళందరి మనసుల్లో భయాలు, అనేకానేక అనుమానాలు, మూఢాచారాలు చూస్తే మనం నాగరిక ప్రపంచంలో, ఇంటర్నెట్ యుగంలో బ్రతుకుతున్నామన్నది అబద్ధం అనిపించింది. ప్రతి ఒక్కరికి కూడు ఉన్నా లేకపోయినా నీడ, అంటే సొంత గుడిసె చిన్నదైనా ఉండాలనిపించింది. ఒకానొక దశలో చాలా అసహనంతో ఇంటి ఓనర్స్‌కి ఏ ఏ హక్కులైతే ఉంటాయో అద్దెకి ఉన్నవారికి కూడా అవే హక్కులుంటాయి, ఆ హక్కులన్నవి ఏమిటో లాయర్ చేత ఒక నోట్ తయారుచేయించి ఇంటి గోడకి అతికించి మరీ చేయాల్సిన కార్యక్రమం చేసుకుంటామని అన్నాను. అప్పుడు నాకొక లాయర్ సపోర్ట్‌గా కూడా ఉన్నారు. కానీ నేను అలాంటిదేమీ చేయలేదు. నాకు ఇంటి ఓనర్లపైన ఎలాంటి కోపం, నిరసన కూడా లేదు. లక్షలు, ఎకరాలు, నివేశన స్థలాలు అన్నీ పోగొట్టుకున్నా ఎప్పుడూ పోయాయనే బాధకూడా లేని నాకు తొలిసారిగా బాధ అనిపించింది. ఇలాంటి సమయాల్లో సొంత ఇల్లు లేకపోవడం అనే అవమానం తట్టుకుని నిలబడాల్సి వచ్చింది.

ఇక తర్వాత రోజు నుండి నా దినచర్య మామూలుగా సాగిపోవాలి తప్పదు. ఆ సమయాన అనేక సంఘర్షణలు ఉన్నా వంట చేయడం అన్నది అందులో ముఖ్యమైనది. నెమ్మదిగా మనసు సంభాళించుకుని లేచి నిలబడి దైనందిన జీవితంలోకి వచ్చేసాను. మంచి రోజు చూసి పుట్టింటికి నిద్రకి వెళ్ళమన్నారు. అయిష్టంగా తల అడ్డంగా ఊపాను. అక్కడ మళ్ళీ హితోక్తులు, పుట్టింటి వాళ్ళకి కీడు, ఇప్పుడు వెళ్ళకుండా తర్వాత ఎప్పుడు వెళ్ళాలనుకుంటే అప్పుడు వెళ్ళడం కుదరదు అని. అక్కడ తలవంచాను. మిత్రులు, బంధువులు అందరూ వెళ్ళిపోయారు. పుట్టెడు దుఃఖం వెంటబెట్టుకుని నా కొడుకు వెళ్ళాడు. తర్వాత బ్యాంకు పనుల నిమిత్తం, కూరగాయలు తెచ్చుకోవడానికి, కరెంటు బిల్లు కట్టడానికి అన్నింటికీ నేను మామూలుగా బయటికి వెళ్తున్నాను. నిత్యం సాయిబాబాని కొలిచే వాళ్ళు ఆయన చెప్పినవి, ఆచరించి చూపిన వాటిలో ఒక్క మార్గంలో కూడా నడవరు. ఒకే ఫ్లోర్‌లో ఎదురుగా ఉన్న ఇంట్లో మనిషి చనిపోతే చిన్న పలకరింపు కూడా పలకరించని మనుషులని చూసాను నేను.

ఇక ఇంట్లో నుండి అడుగు బయటపెట్టగానే డభేల్ మంటూ ముఖాన తలుపు వేసుకునేవాళ్ళు, నేను కనబడగానే ముఖాన చెంగు వేసుకుని ముఖం దాచుకునేవాళ్ళు, ఎదురుగా ఎప్పుడూ కనబడే మనుషులే అయినా చిన్న చిరునవ్వు నవ్వకుండా ముఖం బిగదీసుకునేవాళ్ళు%ొ% ఇవన్నీ షరా మామూలే! వీళ్ళందరినీ చూసి నేను నవ్వుకుంటాను. నాకు ముఖాన కుంకుమ పెట్టుకోవాలనిపిస్తే, గాజులు వేసుకోవాలనిపిస్తే, పూలు పెట్టుకోవాలనిపిస్తే నిరభ్యంతరంగా పెట్టుకుంటాను. ఎవరు ఏమనుకుంటారో అని నేను పట్టించుకోను.

వాస్తవ జీవితాల్లో స్త్రీల జీవితంలో మతాలకి సంబంధించిన ఆచారాలు ఇప్పటికీ కఠోరంగా ఉన్నాయి. ఇంకా అజ్ఞానం పేరుకునే ఉంది. ఇప్పుడే ఇలా ఉంటే రాజారామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు గారు ఈ మూరపు సమాజంలోని మనుషులతో ఎంత యుద్ధం చేయాల్సి వచ్చిందో అన్నది తలచుకుని తెరిపిన పడతాను. ఈ అనుభవం నేను ఇతరుల సానుభూతి ఆశించి పంచుకోవడం లేదు. సమాజం ఇప్పుడు కూడా ఇలాగే ఉంది అని తెలియజేయడానికి మాత్రమే!

నిజంగా నేను చేసిన యుద్ధంలో నేను ఓడిపోయాను. ఇది మరీ అవమానంగా ఉంది నాకు. నాలాంటి, మీలాంటి వారు మార్పు కోరుకున్నా మారని, మారనివ్వని మనుషులు మన మధ్యనే ఉన్నారు. ఇంకో విషయం ఏమిటంటే, ఇలాంటి మూఢాచారాల వల్ల హిందూ ధర్మం పట్ల కూడా విముఖత కలుగుతుంది. మానసిక వికాసం లేని మతం, ఆచారం, ధర్మం మనకి ఏల అనే ఆలోచనలు వస్తాయి. ఛానల్‌కి ఒక లేక నలుగురైదుగురు పండితులు, గురువులు, ప్రవచనకారులు ఉన్నారు కదా.

# ప్రకృతి ఒడిలో మరో ప్రపంచం







స్వేచ్ఛగా, నిర్భయంగా, ఎటువంటి కట్టడులు లేకుండా, ఆడుతూ పాడుతూ గడిచే కాలం ఎంత నిర్మలంగా ఉంటుంది! పచ్చటి చెట్లమధ్య, స్వచ్ఛమైన పచ్చిగాలి పీలుస్తూ, మట్టి పరిమళాన్ని ఆస్వాదిస్తూ, వాగునీటి సంగీతం వింటూ, సీతాకోకచిలుకల్లా తిరుగుతుంటే జీవితం ఎంత నిమ్మళంగా ఉంటుంది!

ఇవన్నీ సొంతం చేసుకుంటూనే చదువు కుంటున్నామని తెలియకుండానే చదువు నేర్చేసుకుంటే ఎంత అద్భుతంగా ఉంటుంది!! ప్రకృతి ఒళ్ళో, అడవి గర్భంలో, కొండకొనాన, నిశ్శబ్ద వాతావరణంలో అక్షరాల పాటలు, అంటె ఆటలు, విజ్ఞానపు గేయాలు, జిజ్ఞాస నింపే కథలు, చిన్న పిల్లల ప్రశ్నలు, పెద్ద పిల్లల కబుర్లు, కమ్మని చిరుతిళ్ళు, కడుపునిండా పోషకాహారం, కలిసి పనులు చేసుకోడం, ఒకరికొకరు సహకరించుకుంటూ సమయాన్ని పాటించడం, టీచర్ తో చర్చలు.. అచ్చంగా గిజూభాయ్ కలగన్న విద్యావిధానం ఇదేకదా అనిపించక మానదు ఆ వనఒడిలోని కొండబడిని చూసినప్పుడు.

ఏడుగుర్రాలపల్లి గ్రామపంచాయితిలోని 'మద్దిబండ' దగ్గరి కొండమీద చదునుగా ఉన్న ప్రదేశంలో పర్ణశాలలాంటి ఈ కొండబడి ఇంకాపైనున్న కొండల్లోని పిల్లలందరికోసం ఏర్పాటైంది. ఐతే పెద్ద ప్రణాళికలు, సుదీర్ఘ చర్చలు, స్ట్రాటజీలు, ట్యూయింపులు లాంటివేమీ లేకుండానే ఇది ఏర్పాటైపోయిందంటే నమ్ముతారా! నమ్మాల్సిందే. ఎందుకంటే అదే వాస్తవం కనుక.

ఎత్తైన ఆ కొండల్లో తరాలుగా నివాసాలు ఏర్పాటుచేసుకుని కొంత పోడు వ్యవసాయం మీద, ఇంకొంత అటవీ ఉత్పత్తులమీద ఆధారపడి జీవిస్తున్న కొండరెడ్డి కుటుంబాలు కొండలు దిగి కిందికి తరలిరావడానికి సుముఖంగా లేరు. పక్కా ఇళ్ళు లేవు. కరెంటు లేదు, బడులు లేవు, ఆరోగ్య సదుపాయాలు లేవు, తాగడానికి మంచినీళ్ళు రీడా లేవు. ఇవన్నీ మైదానాల్నించి చూస్తున్న వారికి కనపడేది! ఆ అడవి బిడ్డలు మాత్రం ఇవన్నీ లేవని ఏనాడూ ఎవరితోనూ ఫిర్యాదు చెయ్యలేదు. ఎందుకంటే అవి వారికి కావాలన్న కోరిక లేదు కనుక అవి అందితే బానే ఉంటుందన్న భావన తప్పించి అవి లేకపోతే ఎలా అన్న భయం లేదు. వాటితో వచ్చే బాదరబందీలూ లేవు! ఎందుకంటే వారిది అడవితో సహజీవనం. అదే వారి సహజ జీవనం. ప్రకృతి వనరులే తమ ఆస్తి. పశుపక్ష్యాదులు, అడవిదుంపలు, పళ్ళు కాయలు, పోడుతో పండించుకున్న ఆహారధాన్యాలు, రీరగాయలు.. ఇవే తమ ఆహారం. వాగులు వంకల్లోని నీళ్ళు దాహాన్ని తీరుస్తున్నాయి. వెదురు, తేనె వంటివి సేకరించడం, అవి అమ్మగా వచ్చిన డబ్బుతో కావలసినవి వారాంతపు సంతల్లో కొనుక్కోవడం. ఇంతకుమించి వారేమీ ఆశించట్లేదు. ఆశించినవాళ్ళు కొండలు దిగి మైదానాలకి వలసెళ్ళిపోయారు. ఒకతీరుగా సాగిపోతున్న ఈ ఆదివాసీ జీవితాల్లో కరోనా ఉత్పాతం, దానితో వచ్చిన లాక్డౌన్ పెనుప్రభావాని చూపించాయి. ఇంటికి, కుటుంబానికి అవసరమైన అన్నిటికోసం వారాంతపు సంతలమీద ఆధారపడ్డ కుటుంబా లకి నెలల తరబడి నడిచిన లాక్డౌన్ వల్ల రోజువారి జీవనూండా కష్టమై పోయింది. పోడుతో పండించుకున్న తిండిగింజలు ఆదుకున్నా, ఉప్పు, నూనె, ఉల్లిపాయలు, రీరగాయల వంటివేవీ లేకుండానే సరిపెట్టుకోవాల్సివచ్చింది. చిన్న చిన్న గూడేలు కనుక ఉన్న గింజల్ని అందరూ పంచుకుని సర్దుకున్నారు.

ప్రభుత్వంనించి అందాల్సిన సాయం ఎటుపోయిందో ఆ ఆదివాసీలకీ తెలియదు, అధికారులకీ తెలియదు! ఎక్కడో అడవిలో, నాలుగేసి గంటలపాటు కొండలెక్కితే కాని చేరుకోలేని గూడేలలో ఉన్న వీరికి అంతదూరం ఎవరన్నా వస్తారన్న ఆశా లేదు. ఒకరిద్దరు కొండలు దిగొచ్చి ఏమి జరుగుతోందో కనుక్కుని వెన్కళ్ళడం తప్పించి చేయగలిగింది పెద్దగా ఏమీలేదు. సరిగ్గా అలాంటి సమయంలో వచ్చింది విజేత. ఆశ సంస్థ ద్వారా ఆదివాసీలకి కోవిడ్ సహాయక చర్యలు చేపడుతున్నది తెలిసి తనవంతు సాయం చేద్దామని తనెప్పుడూ చూడని, తనకి పరిచయంలేని ఈ ప్రాంతానికి వచ్చింది. సుభానిగారు వారి టీం తో కలిసి అడవి లోలోపలి గూడేలకి వెళ్ళి రేషన్, రీరగాయలు, నిత్యావసరాలు, మందుల వంటివి అందించారు. ఈ క్రమంలో జిన్నెతోగు, మద్దికుంట, మామిళ్ళ బండ ఇంకా ఆ చుట్టుపక్కల గూడేలతో కనెక్ట్ అయిపోయింది. అదే సమయంలో ఐటిడిఎ నుండి రీడా ఉపశమన చర్యలు చేపట్టడం, ఆ కొండ ప్రాంతాల్లోని దుర్భర పరిస్థితులను ఐటిడిఎ పి.ఒ. ఆకుల వెంకట రమణతో పంచుకోడం, ఆయన వెంటనే స్పందించి చదువే అన్నిటికీ పరిష్కారం కనుక పిల్లలంతా చదువుకునేందుకు అనురీలంగా ఆ కొండల్లోనే ఓ బడి ఏర్పాటు చెయ్యాలని నిర్ణయం తీసుకోడం వెంటవెంటనే జరిగిపోయాయి.

అప్పటి అక్కడి ఐదు గూడేలలో ఉన్న 167 కుటుంబాలతో చదువు ప్రాముఖ్యత గురించి విజేత మాట్లాడి, వారిని చైతన్య పరచడంవల్ల కొంత అనుమానంతోనే అయినా పిల్లల్ని బడికి పంపడానికి ముందుకొచ్చారు. అనుమానం ఎందుకంటే జిన్నెతోగులాంటి చోట ప్రభుత్వం ఏర్పాటు చేసిన బడిఎప్పుడో మూతపడిపోయింది. టీచర్ సక్రమంగా రాకపోవడం, వచ్చినా గిరిబిడ్డలకి అర్థమయ్యేలా నచ్చేరీతిలో పాఠాలు చెప్పలేకపోవడం, చెప్పే పాఠాలు వారి జీవితాలకి దగ్గరగా లేకపోవడం, స్వేచ్ఛగా తిరగాడే పిల్లల్ని కట్టేసినట్టు రీర్చోబెడితే నచ్చక బడికి దూరంగా పారిపోడం, తల్లిదండ్రులూ బడికి పోవాల్సిందే అని పిల్లలకి చెప్పకపోవడం, మధ్యాహ్న భోజనం రీడా దారితప్పడం ఎన్నెన్నో కారణాలు వారి అనుభవంలో. అందు అనుమానం ఇదీ అంతే అవుతుందని. కాని కొండల్లో ఎవరూ చేరుకోని తమ దగ్గరికి విజేత రావడమేకాక, రోజుల తరబడి ఆ గూడేలలోనే ఉంటూ వారికి అన్నిహితంగా మెలగడంతో ఆమె మాటని విన్నారు. దాదాపు 2020 మే నించి సెప్టెంబర్ వరకు ఎండల్లో, వానల్లో రీడా వారితోనే ఉంది. అందు ఆమెని గట్టిగా నమ్మారు. అలాగే పి.ఒ. వెంకట రమణ రీడా కొండబాట పేరుతో చేపట్టిన కొండ గ్రామాల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఈసారి ఈగూడేలకి రావడం, పిల్లల చదువుల గురించి, పని చెయ్యని బడి గురించి మాట్లాడడం, గూడేలవాళ్ళు వెళ్ళబోసుకున్న ఎన్నో సమస్యలకి చదువే పరిష్కారం అని నచ్చచెప్పడంతోపాటు ఒక మెలిక వేశారు. ఆ గిరివాసులు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇళ్ళకప్పులకి రేకులు వంటి వాటితో పాటు పోడుచేసుకుంటున్న భూములకి పట్టాలివ్వమని అడుగుతుంటే 'సరే, మీకు పట్టాలిచ్చే బాధ్యత నాది. మరి పిల్లలందర్నీ బడికి పంపే బాధ్యత మీదే' అన్నారు. అప్పుడూ కొంతమంది వంక పెట్టారు. చిన్న పిల్లలు రోజూ కొండలు దిగి, ఎక్కి రాలేరు కష్టం అన్నారు. 'మీ పిల్లల్ని మాకు అప్ప చెప్పండి. వారి చదువూ సంధ్యా, రీడూ గుడ్డా, ఆటా పాటా, వసతులతో సహా మేమే చూసుకుంటాం' అని హామీ ఇవ్వడంతో అందరూ ఒప్పుకున్నారు. అప్పటి విజేతతో కలిసి ఆలోచన చెయ్యడం, ఇప్పుడు అధికారుల నోటినుండి రీడా అధికారికంగా మాట రావడంతో ఇక బడికి దారి పడింది. కొండల్లో బడి కనుక 'కొండబడి' అని నామకరణం రీడా చేసేశారు రమణ ఆకుల.

రేపటి సంచికలో





ఓటు హక్కును వినియోగించుకున్న
## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మర్పల్లి మే 13 (జనంసాక్షి) :** మండలంలో పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. ఉదయం ఓటర్లు క్యూ లైన్ లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మర్పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## సాంకేతిక లోపంతో కొద్దిసేపు మురాయించిన ఈవీఎంలు

### చెదురు ముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

**శంషాబాద్, మే 13 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలు భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీ మండల పరిధిలోని సోమవారం పలు వార్డులో గ్రామాల్లో ఈవీఎంల సాంకేతిక కారణంతో కొద్దిసేపు మురాయించిన యధా విధిగా ప్రారంభమైన పోలింగ్, చదురు ముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్. వేసవికాలం నేపథ్యంలో టెంట్లు వేసి మంచినీటి సౌకర్యం ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని క్యూలైన్లో బారులు తీరిన ప్రజలు, ఉదయం సాయంత్రం పూట భారీగా ఓటు హక్కును వినియోగించు కున్న ప్రజలు. శంషాబాద్ మున్సిపాలిటీ మండలంలో సుమారు 70 శాతం వరకు జరిగినట్టు అంచనా వేస్తున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్





- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల అధికారి
- మాదాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, మే 13(జనంసాక్షి):** జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. సోమవారం హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్ లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఆయా రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ సమయంలో కొన్ని సమస్యలు తలెత్తాయని, వెంటనే వాటిని సంబంధిత ఇంజనీర్స్ తో సరి చేయడం జరిగిందని తెలిపారు. మొఘల్ పుర హరి బౌలి రైఫాయం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. మాదాపూర్ లోని వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కాలేజీలోని పోలింగ్ కేంద్రంలో రోనాల్డ్ రోస్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో (జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో) ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా మానిటరింగ్ చేశారు. తన దృష్టికి వచ్చే అంశాలపై అధికారులను అప్రమత్తం చేశారు. ఓటరు హెల్ప్ లైన్ ఫిర్యాదు కేంద్రాన్ని, ఎం సి సి కేంద్రంలో సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఫిర్యాదులు వచ్చాయా అంటూ ఆరా తీశారు. ఆయా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగిందని డి ఈ ఓ వివరించారు. జిల్లాలో సికింద్రాబాద్, హైదరాబాద్, పార్లమెంట్ కు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలు జరిగాయి. మొత్తం జిల్లాలో 3986 పోలింగ్ కేంద్రాల్లో 45 లక్షల 91 వేల 201 ఓట్లు కలరు. అందులో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో 1944 పోలింగ్ కేంద్రాల్లో 22,17,9054 ఓటర్లు, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో 1810 పోలింగ్ కేంద్రాల్లో 21,20,401 ఓటర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో 232 పోలింగ్ కేంద్రాల్లో 2,53,706 ఓటర్లు కలరు. మే 13 న ఓటింగ్ సందర్భంగా హైదరాబాద్ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు అందిన సమాచారం మేరకు 39.17శాతం, సికింద్రాబాద్ పార్లమెంట్ లో 42.48శాతం, కంటోన్మెంట్ నియోజకవర్గం 47.88శాతం ఓట్లు నమోదయ్యాయి పూర్తి సమాచారం రాత్రి వరకు వచ్చే అవకాశం కలదు.

పోలింగ్ పూర్తయిన తర్వాత ఈ వి ఏం లతో పాటు పోలింగ్ సిబ్బంది ఆ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ వద్ద కు పూర్తి బందోబస్తు తో సెక్టర్ ఆఫీసర్ తో కలిసి క్షేమంగా చేరుకున్నారు. అక్కడ పోలైన ఓట్ల పూర్తి సమాచారంతో సెక్టార్ వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తీసుకొని ఎన్నికల నియమావళి ప్రకారం గా నివేదిక అందించిన తర్వాత ఇంటికి వెళ్లేందుకు ఏర్పాటుచేసిన ఉచిత బస్సు సౌకర్యం ను కల్పించారు. దాంతో పాటు పోలింగ్ అధికారులకు డి ఆర్ సి సెంటర్ వద్ద భోజన వసతి కల్పించారు.

# వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేస్తా

- తాండూరు ప్రజలే నా బలం...నా బలగం
- తనపై చేసిన ఆరోపనలను అవాస్తవం
- మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి





**తాండూరు మే 13( జనంసాక్షి)**

రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో భాగంగా సోమవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ని పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్సీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ. కొందరు తనపై తాండూరు వదిలి వెళ్లారని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

వాళ్ళు భయపడి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తాండూరు నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశం ఇచ్చారని గుర్తుచేశారు. తాండూరును విడిచి పెట్టేది లేదని, తాండూరులోనే ఉంటానని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని అన్నారు. మల్కాజగిరి, చేవెళ్ళతో పాటు రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ వెంట నాయకులు కరణం పురుషోత్తం రావు, అబ్దుల్ రావఫ్, మసూద్, ఖవి తదితరులు ఉన్నారు.

## ఓటు మన ప్రాథమిక హక్కు -మంద సంజీవ రెడ్డి


**మేడిపల్లి జనం సాక్షి :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి సతి సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నాడు.. తన తో పాటు బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉప్పరి విజయ్, రాజిరెడ్డి, వినయ్ తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు


# ప్రజలే తనకు రక్ష తాను ప్రజలకు రక్ష





ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, మే 13 (జనంసాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ ఆదిత్య నగర్ లోని విజయ హై స్కూల్ భవనంలోని, బూత్ నంబర్ 43 లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ పౌరుడిల తాను కూడా క్యూ లైన్ లో నిలబడి ఓటు వేశారు. తన నిరాడంబరాన్ని మరోసారి చాటుకున్నారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బండారి లక్ష్మారెడ్డి ప్రభుత్వం కల్పించిన వ్యక్తిగత గన్మెన్లను తిరిగి పంపించిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ప్రజలే తనకు రక్ష తాను ప్రజలకు రక్ష అని అంటారు. పౌరుడిగా తన ఓటు హక్కును వినియోగించుకున్నాను అన్నారు. పౌరులంతా విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి పునర్ వైభవం వస్తుందన్నారు.









## రాజేంద్రనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న రాజకీయ ప్రముఖులు

**రాజేంద్రనగర్, మే 13 (జనం సాక్షి) :** మైలార్ దేవ్ పల్లి ప్రాథమిక పాఠశాలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మైలార్‌దేవ్ పల్లిలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో రాజేంద్రనగర్ భాజపా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఒట్టేపల్లిలోని సెంట్ ఫాయ్జ్ స్కూల్ 401 పోలింగ్ కేంద్రంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్

## ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దంపతులు



**నల్గొండటౌన్, మే 13(జనంసాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు జరుగుతున్న ఎన్నికల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దంపతులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వారి సతీమణి కోమటిరెడ్డి సబిత నల్గొండ పబ్లిక్ స్కూల్ పోలింగ్ కేంద్రంలోని 114 పోలింగ్ బూత్ లో తమ ఓటు ను వినియోగించుకున్నారు. మంత్రితో పాటు కూతురు శ్రీనిధి రెడ్డి, అల్లుడు ప్రణవ్ పోలింగ్ బూత్ 108 లో ఓటు హక్కును వినియోగించు కున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు ప్రజల చేతిలో ఒక ఆయుధమని, ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశం లో మున్సిపల్ చైర్మన్ దంపతులు బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, మేరేడి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ సీఎల్పీ నేత



**నల్గొండరూరల్, మే 13(జనంసాక్షి):**
కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి,నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ హిల్‌కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ మరియు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కుటుంబం సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు మాత్రమే కాదు అందరి బాధ్యత అని అన్నారు. ప్రతీ ఒక్కరు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఉత్తమ్ దంపతులు

**కోదాడ టౌన్ మే 13 (జనంసాక్షి):**
కోదాడ పట్టణంలోని 182 పోలింగ్ బూత్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సతీమణి కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి తో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు విచక్షణతో అలోచించి అవినీతి రహిత పాలన అందించే వారికీ మీ అమూల్యమైన ఓటు వేయాలని తెలిపారు. భారత దేశ ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవలన్న, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకో వాలన్న,రాబోయే రోజులలో భవిష్యత్ బాగుండాలన్న ప్రజలు, యువకులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట టిపిసిసి రాష్ట్ర సెక్రెటరీ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కె ఎల్ ఎన్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న బాలు నాయక్ దంపతులు..



**దేవరకొండ, మే 13 జనంసాక్షి**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ దంపతులు స్వగ్రామం ముదిగొండ(కమలాపూర్) లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని బూత్ నెంబర్ 72 లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కువినియోగించుకోవాలని, ఓటు హక్కు తమ బాధ్యతగా భావించి ఓటు వేయాలని కోరారు.

## కాలి బొటన వేలుతో ఓటు హక్కును వినియోగించుకున్న దివ్యాంగుడు

**తుంగతుర్తి మే 13 (జనంసాక్షి):**
రెండు చేతులు లేకపోవడంతో కాలి బొటనవేలుతో తన ఓటు హక్కును దివ్యాంగుడు వినియోగించుకున్నాడు . వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన మట్టపల్లి అవిలయ్య గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై తన రెండు చేతులను కోల్పోయాడు. దీంతో అతడు సోమవారం నిర్వహించిన లోక్సభ ఎన్నికల్లో పోలింగ్ బూత్ లోకి ప్రవేశించి తన కాలు బొటనవేలుతో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ మేరకు పోలింగ్ అధికారి అతని కాలి బొటన వేలుకు సిరా గుర్తును వేశారు.





## బాధలో బాధ్యత

**దేవరకొండ మే 13 జనంసాక్షి :**
తండ్రి మరణంతో తీవ్రమైన శోకసంద్రంలో ఉన్న బాధలో కూడా బాధ్యతగాకుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గ దంపతులు మరియు కుటుంబ సభ్యులు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మారనుంది

- 5 నెలల్లో ప్రజల ఆలోచనల్లో పెను మార్పులు వచ్చాయి
- కేసీఆర్ లేని లోటు స్పష్టంగా కనపడుతుందని ప్రజలే చెబుతున్నారు
- మెజారిటీ సీట్లు బీఆర్ఎస్ పార్టీవే అనే నమ్మకం కలుగుతుంది
- మాజీ మంత్రి ,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు ఇప్పుడు మారనుందని, ఐదు నెలల్లో ప్రజల ఆలోచనల్లో పెను మార్పులు వచ్చాయని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సూర్యాపేటలోని శ్రీ చైతన్య స్కూల్ పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ లేని లోటు స్పష్టంగా కనపడుతుందని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ప్రజా స్పందన చూస్తుంటే మెజారిటీ సీట్లు మావే అనే నమ్మకం కలుగుతుందన్నారు.కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో ఊహిస్తున్న మార్పు వస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. ప్రజలందరూ తమ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఓటుని సరిగ్గా వినియోగించుకోకపోతే జరగబోయే నష్టానికి మనమే బాధ్యులమవుతామని అన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్..అదనపు కలెక్టర్లు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. సోమవారం సూర్యాపేటలోని కృష్ణా నగర్ కాలనీలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామన్ కాన్సెప్ట్ హైస్కూల్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్.లత ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభ మైనదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు. ఉదయం నుంచే ఓటర్ల చైతన్యం వెల్లివిరిసిందని అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. తదుపరి స్థానిక పిడబ్ల్యూడి ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళి, ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు.అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలసి నల్గొండ, భువనగిరి పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో జరుగుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.అన్ని కేంద్రాల్లో సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ జరుగుతున్నందున ఓటర్లు సమయం మించిపోయే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే పోలింగ్ కేంద్రాలకు విచ్చేసి అమూల్య మైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అంతకుముందు ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మణిక్యరావు సూర్యవంశీ అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి నల్గొండ పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ సెగ్మెంట్ లలో గల పోలింగ్ కేంద్రాల్లో జరిగే పొలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలించారు. పోలింగ్ సరళి తెలిసే విధంగా చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ అప్పారావు, డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డిపిఓ సురేష్ కుమార్, ఆర్డిఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## ఓటు హక్కును వినియోగించుకున్న రాజకీయ ప్రముఖులు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో పార్లమెంట్ ఎంపీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలో పలువురు రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యానగర్ లోని బేబీ మూన్ హైస్కూల్ లో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఓటు వేశారు. కృష్ణాకాలనీలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట మండలం లోని బాలెంల గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.







## ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ శాసన మండలి చైర్మన్

**నల్గొండటౌన్, మే 13(జనంసాక్షి):**
తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నల్గొండ పట్టణంలో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగార్జున కాలనిలోని ఎం వి ఆర్ హై స్కూల్ లో గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయన సతీమణి గుత్తా అరుంధతి ,తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ,కోడలు గుత్తా అఖిల రెడ్డి, స్థానిక కౌన్సిలర్ యామ కవిత దయాకర్ తో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ విత్ డ్రా



**నల్గొండటౌన్, మే 13(జనంసాక్షి):**
వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నటువంటి ఆరుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు విత్ డ్రా చేసి వరంగల్ ఖమ్మం నల్గొండ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలిపారు. అనంతరం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ప్రజల తరఫున విద్యార్థులు తరఫున నిరుద్యోగుల తరఫున మాట్లాడే గొంతుక గొంతుకలు తక్కువైన సందర్భంలో వీరి గొంతుకగా తెరమీదకు వచ్చినటువంటి తీన్మార్ మల్లన్న ను గెలిపించి చట్టసభల్లో పంపించడం ద్వారా ప్రజలకి మంచి జరుగుతుందని ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా రాష్ట్ర చరిత్రలోనే తన ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వానికి రాసి ఇచ్చేసి తన మంచి మనసును నిలుపుకున్నటు వంటి వ్యక్తి తీన్మార్ మల్లన్న రాజకీయాలు శ్వేత పత్రం లాగా మంచి మనసు లాగా చేయాలని చెప్పేసి రాజకీయాన్ని ఒక పవిత్ర కార్యం గా భావించి తన ఆస్తులను ప్రభుత్వానికి రాయడం అనేది తమ మనసులను జయించిందని. అంతే కాకుండా రైట్ టు రికల్ తన మీద తన పతనం మీద రైట్ టు రీకాల్ ద్వారా ప్రజలకు మంచి అవకాశాన్ని ఇచ్చాడు ఇటువంటి రైటు రీకల్ తనమీద తాను ప్రయోగం చేసినటువంటి వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలోనే లేడు, అని చెప్పి మేము భావిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతు వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ కౌన్సిల్ అభ్యర్థిగా ఉంటూ పై విషయాలు ముట్టంగించడం అనేది చాలా సాహసమే అని చెప్పాలి. కాబట్టి అటువంటి వ్యక్తి అయినటు వంటి తీన్మార్ మల్లన్న ఈ వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ కాన్సెంటెన్సీ లో ఉన్నటువంటి నాలుగు లక్షల యాభై వేల మంది ఓటర్లు అత్యధిక మెజార్టీతో కనివిని ఎరుగని మెజార్టీతో గెలిపించి చట్టసభల్లో పంపించాలని విత్ డ్రా చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థులు మీడియా సమావేశంగా విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో మేకల సైదులు, జన్ను భరత్, నరేందర్ సోమగాని, రత్నం ప్రవీణ్, గంగిరెడ్డి కోటిరెడ్డి, బండారి నాగరాజు తదితరులు పాల్గొని తమ మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే మద్దతు తెలుపుతామని తెలియజేశారు.

## ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు

**దేవరకొండ మే 13 జనంసాక్షి:**
దేవరకొండ పట్టణంలో యువకులు ఆసక్తిగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. నేతల రాతలను మార్చడమే కాదు,తమ బంగారు భవితను మార్చుకునేందుకు యువ ఓటర్లు ముందుకు వచ్చారు. గతంతో పోల్చితే వీరి సంఖ్య భారీగా ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉంటూ,అభివృద్ధి సంక్షేమంలో భాగ స్వాములు అయ్యే నాయకులను ఎన్నుకునేందుకు యువత ఉత్సాహం చూపారు. కరువు ప్రాంతంగా ఉన్న జిల్లాలో సాగునీరు తాగునీటి వనరులను కల్పించడంతోపాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే మంచి నాయకుడిని గెలిపించుకుంటామంటున్నారు. ఓటు హక్కును ప్రలోభాలకు, ఇతర అవకాశాలకు అమ్ముకోమని . విద్య, వైద్యం, ఆరోగ్యం, పారిశ్రామిక అభివద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వాల ఎంపికకు, సమస్యలపట్ల అవగాహనతో బాధ్యతాయుతంగా పోరాడి నేతలను ఎన్నుకునేలా ఓటుహక్కును వినియోగించామని తెలిపారు.






# గట్టెక్కిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు..మధ్యాహ్నం తర్వాత కోలుకున్నాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సెన్సెక్స్ 910 పాయింట్ల మేర పుంజుకోవడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 72,476.65 (క్రితం ముగింపు 72,664.47) పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 71,866.01 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో రాణించి చివరికి 111.66 పాయింట్ల లాభంతో 72,776.13 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 48.85 పాయింట్లు లాభపడి 22,104.05 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.52గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు రాణించాయి. టాటా మోటార్స్, ఎన్టీపీసీ, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ చమురు బ్యారెల్ 82.87 డాలర్ల వద్ద

## నష్టాల నుంచి లాభాల్లోకి సెన్సెక్స్

కొనసాగుతోంది. అంతకుముందు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మన సూచీలను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం 9:31 గంటల సమయంలో సెన్సెక్స్ 404 పాయింట్ల నష్టంతో 72,260 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 105 పాయింట్లు కుంగి 21,949 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.51 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, హెచ్‌యూఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు మాత్రమే లాభాల్లో ఉన్నాయి. టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతీ, టాటా స్టీల్, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎం అండ్ ఎం, పవర్‌గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ షేర్లు అత్యధికంగా నష్టపోతున్న షేర్ల జాబితాలో ఉన్నాయి. అమెరికా మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడుదొడుకుల మధ్య కదలాడాయి. ఆసియా ప్రధాన సూచీలు నేడు నష్టాల్లో పయనిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 82.51 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు శుక్రవారం నికరంగా రూ.2,117.50 కోట్ల విలువ చేసే వాటాలను విక్రయించారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.2,709.81 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

**71,816 దిగువన దిద్దుబాటు!**

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ గత వారం మన మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. సార్వత్రిక ఎన్నికల ఫలితాల అంచనాలపై

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.35 | ₹ 5.37 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹67,150 (22 క్యారెట్లు) | ₹73,250 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹67,250 (22 క్యారెట్లు) | ₹ 73,360 (24 క్యారెట్లు) |
|---|---|

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹90,000

# చెక్ బౌన్స్‌ను నివారించండిలా




**జనంసాక్షి:** యూపీఐ, నెట్ బ్యాంకింగ్ తర్వాత చెక్కు వినియోగం పరిమితం అయిపోయింది. కానీ దాని ఉపయోగం ఇప్పటికీ ముగియలేదు. నేటికీ చాలా మంది చెక్కుల ద్వారానే పెద్దఎత్తున ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారు. ఆన్‌లైన్ లావాదేవీలు, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు వచ్చినా చెక్‌లను ఉపయోగించేవారు కూడా చాలా మందే ఉన్నారు. అదే సమయంలో చాలా మంది చెక్‌లు రద్దు అవుతుంటాయి. చెక్ లేకుంటే కొందరికి పనులు జరగవు. అయితే, చెక్కు ద్వారా చెల్లింపు చేస్తున్నప్పుడు మీ చిన్న పొరపాటు చెక్కు బౌన్స్ అయ్యే అవకాశం ఉన్నందున దానిని చాలా జాగ్రత్తగా నింపాల్సిన అవసరం ఉంది. బౌన్స్ అయిన చెక్కు అంటే ఆ చెక్కు నుండి డబ్బు రావాల్సిన వ్యక్తి దానిని పొందలేకపోతాడు. బ్యాంకింగ్ భాషలో చెక్ బౌన్స్‌ని డిషనోర్డ్ చెక్ అంటారు. చెక్ బౌన్స్ మీకు చాలా చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ యాక్ట్ 1881లోని సెక్షన్ 138 ప్రకారం.. చెక్ బౌన్స్ శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తారు. దీనికి రెండేళ్ల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే నిబంధన ఉంది. అయితే చెక్ బౌన్స్ అయితే బ్యాంకులు మొదట ఈ తప్పును సరిదిద్దడానికి మీకు అవకాశం ఇస్తాయి. చెక్కు బౌన్స్ అవడానికి గల కారణాలు, అటువంటి సందర్భంలో ఎంత జరిమానా విధించబడుతుందో, కేసు తలెత్తినప్పుడు ఎలా ఉంటుందో తెలుసుకోండి.

**చెక్ బౌన్స్‌కు ఇవే కారణాలు:**

ఖాతాలో బ్యాలెన్స్ లేనప్పుడు లేదా తక్కువ ఉన్నప్పుడు, సంతకం సరిగ్గా లేకపోవడం, స్పెల్లింగ్‌లో తప్పు, ఖాతా నంబర్‌లో పొరపాటు, చెక్ రైటింగ్‌లో తప్పుగా ఉండటం చెక్ జారీచేసేవారి ఖాతాను మూసివేయడం, నకిలీ చెక్కు అందించడం, చెక్కు మొదలైన వాటిపై కంపెనీ స్టాంపు లేకపోవడం చెక్ బౌన్స్ తప్పును సరిదిద్దడానికి అవకాశం మీ చెక్కు బౌన్స్ అయి మీపై కేసు పెట్టడం జరగదు. మీ చెక్కు బౌన్స్ అయినట్లయితే బ్యాంకు ముందుగా దాని గురించి మీకు తెలియజేస్తుంది. దీని తర్వాత మీకు 3 నెలల సమయం ఉంటుంది. దీనిలో మీరు రెండవ చెక్కును రుణదాతకు ఇవ్వవచ్చు. మీ రెండవ చెక్ కూడా బౌన్స్ అయితే, రుణదాత మీపై చట్టపరమైన చర్య తీసుకోవచ్చు. చెక్ బౌన్స్ అయితే బ్యాంకులు పెనాల్టీ వసూలు చేస్తాయి. చెక్కు జారీ చేసిన వ్యక్తి జరిమానా చెల్లించాలి. కారణాలను బట్టి ఈ జరిమానా మారవచ్చు.

# ఎక్కువ మైలేజీ.. మంచి ఇంధన సామర్థ్యం

### భారతదేశంలో అత్యధిక మైలేజ్ ఇచ్చే కార్లు




వాహన నిర్వహణ ఖర్చులలో ఇంధన సామర్థ్యం అత్యంత ముఖ్యమైన అంశమనే విషయం అందరికి తెలిసిందే. కొంత మంది కస్టమర్లు తమ ప్రాధాన్యతలను బట్టి హై-ఎండ్ కార్లను కొనుగోలు చేసినప్పటికీ, సాధారణ వినియోగదారులు ధర, మంచి ఇంధన సామర్థ్యంపై ఎక్కువ దృష్టి పెడతారు. అందుకే సరసమైన ధరలో భారతదేశంలో కొనుగోలు చేయగల ఉత్తమ మైలేజ్ కార్ల గురించి తెలుసుకుందాం. హైరైడర్, గ్రాండ్ విటారా ఎస్‌యూవీలు ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక మైలేజీతో అందుబాటులో ఉన్న అత్యంత సరసమైన కారు మోడల్‌లు. టయోటా, మారుతి సుజుకి భాగస్వామ్యంతో నిర్మించబడిన ఈ రెండు కార్లు పెట్రోల్, హైబ్రిడ్ వేరియంట్లలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయి. ఇందులో హైబ్రిడ్ వేరియంట్‌లు లీటర్ పెట్రోల్ కాంబినేషన్‌కు 27.93 కిమీ మైలేజీని అందిస్తాయి. సిటీ సెడాన్ కార్ మోడల్ మంచి ఇంధన సామర్థ్యం కలిగిన కార్ల జాబితాలో అగ్రస్థానంలో ఉంది మరియు ఇది కస్టమర్ ప్రాధాన్యత ప్రకారం పెట్రోల్ మరియు హైబ్రిడ్ వెర్షన్‌లలో కూడా అందుబాటులో ఉంది. సిటీ హై-ఎండ్ మోడల్‌లోని హైబ్రిడ్ మోడల్ పెట్రోల్ కలయికతో 27.13 మైలేజీని అందిస్తుంది మరియు ఆకర్షణీయమైన ధరతో ఉంటుంది. అప్‌డేట్ చేసిన స్విఫ్ట్ కారు ఇటీవల ప్రారంభించింది. ఇది 1.2 లీటర్ జి12ఇ పెట్రోల్ ఇంజన్ ఆప్షన్‌తో ఉంటుంది. ఇది తక్కువ ఆర్‌పీఎం వద్ద కూడా శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. ఇది సిటీ డ్రైవింగ్‌కు చాలా సహాయకారిగా ఉంటుంది. అలాగే అధిక ఇంధన సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది. ఇందులోని మ్యాన్యువల్ మోడల్ 24.8 మైలేజీని ఇవ్వగా, ఆటోమేటిక్ మోడల్ 25.75 మైలేజీని ఇస్తుంది. అలాగే 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ కలిగిన సెలెరియో కారు 25.96 కి.మీ మైలేజీని ఇస్తుంది. చిన్న పరిమాణ కార్లలో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యాగన్‌ఆర్, ఆల్టో కె10 కూడా ఇంధన సామర్థ్యంపై దృష్టి పెడతాయి. ఇవి వివిధ పెట్రోల్ ఇంజన్‌లతో 24.77 24.65 ఎవెజూశ్రీ మైలేజీని కూడా అందిస్తాయి.

# ఇంట్లోనే ఆర్థిక దన్ను

### ఇంట్లోనే ఉంటూ లక్షల్లో ఆదాయం

**జనంసాక్షి:** వ్యాపారం చేయాలనే ఆలోచనలో మనలో చాలా మందికి ఉన్నా. నష్టాలు వస్తాయేమో అనే భయంతో ఆ ఆలోచనను విరమించుకుంటారు. ఇక పెట్టుబడికి కూడా వ్యాపారం చేయరు. అయితే ఉద్యోగం చేస్తే వచ్చే జీతం అన్ని సందర్భాల్లో సరిపోదు. పెరుగుతోన్న ఖర్చుల నేపథ్యంలో సైడ్ ఇన్‌కమ్ కోసం ప్రతీ ఒక్కరూ దారులు వెత్తుకుంటారు. మరి ఇంట్లోనే ఉంటూ, మీ ఉద్యోగం చేస్తూనే మరోవైపు వ్యాపారం చేసుకునే వెసులుబాటు ఉంటే భలే ఉంటుంది. కదూ! అందులోనూ తక్కువ వ్యాపారంతో మంచి లాభాలు ఆర్జించే ఛాన్స్ ఉంటే. ఇప్పుడు ఇలాంటి ఓ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పొట్టగొడుగుల పెంపకం ఇప్పుడు ఒక మంచి వ్యాపారంగా మారింది.




పుట్టగొడుగుల పెంపకానికి చిన్న గది ఉంటే చాలు. కేవలం రూ. 50 వేల పెట్టుబడితో ఈ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. భారీగా లాభాలు ఆర్జించవచ్చు. ఈ వ్యాపారం ప్రారంభించాలంటే చిన్న గది ఉంటే చాలు.. చదరపు మీటరుకు 10 కిలోల పుట్టగొడుగులను సులభంగా సాగు చేయవచ్చు. కనీసం 4030 అడుగుల స్థలంలో మూడు అడుగుల వెడల్పు గల మూడు రాక్‌లను ఏర్పాటు చేసి..కవర్లలో పుట్టగొడులను పెంచవచ్చు. ఇక పుట్టగొడుల పెంపకానికి కంపోస్ట్ కూడా అవసరపడుతుంది. కంపోస్ట్‌ను కూడా సహజ పద్ధతిలో ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. ఇక పుట్టగొడుగుల పెంపకానికి సంబంధించి కొన్ని సంస్థలు శిక్షణ సైతం అందిస్తున్నాయి. అలాగే ఇప్పటికే ఈ రంగంలో రాణిస్తున్న వారికి సంబంధించిన వీడియోలు ఎన్నో యూట్యూబ్‌లో ఉన్నాయి. అందులో పుట్ట గొడుగుల పెంపకానికి సంబంధించిన అన్ని వివరాలను సవివరంగా తెలిపారు. రూ. 50 వేల ప్రారంభ పెట్టుబడితో ఈ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. ప్రారంభంలో నెలకు రూ. 10 వేల నుంచి దీర్ఘకాలంలో రూ. 50 వేల వరకు ఆర్జించవచ్చు. కేవలం రూ.5వేల డిపాజిట్.. నెలనెలా మంచి లాభాలు మీరు ఏదైనా ప్రభుత్వ సంస్థతో అనుబంధం కలిగి వ్యాపారం చేయాల నుకుంటే మంచి ఆదాయం పొందవచ్చు. దీనిలో మీరు ప్రభుత్వ సంస్థలో చేరడం ద్వారా ప్రతి నెలా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చు.



# గాలివాన దుమ్మురేపింది

**ముంబయిలో మెట్రో, సబ్‌అర్బన్ సర్వీసులకు అంతరాయం**

**కొన్నిరోజులుగా వేడితో సతమతమవుతోన్న ముంబయిని ఈ సీజన్‌లో తొలి వర్షం పలకరించింది. అయితే, నగరంలో పలు ప్రాంతాల్లో అకాల వర్షంతోపాటు ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. కొన్నిచోట్ల తీవ్ర స్థాయిలో దుమ్మురేగింది. బలమైన గాలులకు హోర్డింగులు విరిగిపడ్డాయి. కొన్నిచోట్ల వైర్లు తెగిపడ్డాయి. దీంతో మెట్రోతోపాటు లోకల్ రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. ఠాణె, పాల్ఘర్, ముంబయి ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దాదర్, కుర్లా, మాహిమ్, ఘాట్‌కోపర్, ములుండ్, విక్రోలితోపాటు దక్షిణ ముంబయిలో కొన్ని ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం తేలికపాటి వర్షంతోపాటు, బలమైన గాలులు వీచాయి. కొన్నిచోట్ల దట్టమైన దుమ్ము ఎగిసిపడింది. భవనాలపై ఉన్న హోర్డింగులు కూలిపోయాయి. అనేక ప్రాంతాల్లో స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. దీంతో పలు మార్గాల్లో మెట్రో సేవలు తాత్కాలికంగా నిలిపివేశారు. సబ్‌అర్బన్ రైళ్లకూ అంతరాయం ఏర్పడింది.**

# 'ప్రజ్వల్ మా అమ్మపై అత్యాచారం చేశాడు..

### నన్నూ లైంగికంగా ఇబ్బందులకు గురిచేశాడు.. సిట్ అధికారుల ఎదుట మహిళ వాంగ్మూలం



లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. లైంగిక వేధింపులకు సంబంధించి ఫిర్యాదు చేసిన ఓ మహిళ.. హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించి షాకింగ్ విషయాలను బయటపెట్టింది. తన తల్లిపై నాలుగైదేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు ఆ మహిళ ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించాడని తెలిపింది. "ఆయన మా అమ్మ ఫోన్‌కు కాల్ చేసి.. వీడియో కాల్‌లో మాట్లాడాలని నన్ను బలవంతం చేసేవాడు. నా దుస్తులు విప్పాలని అడిగేవాడు. నేను అందుకు నిరాకరిస్తే.. నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడు" అని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ప్రజ్వల్, హెచ్‌డీ రేవణ్ణ తన తల్లిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపింది. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరించి తనపై, తన తల్లిపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని.. కేవలం ముగ్గురు మాత్రమే వారి దారుణాలను బయట పెట్టారని చెప్పింది. ఈ ఘటన అనంతరం తమ భూమిని కూడా బలవంతంగా అమ్ముకోవాల్సి వచ్చిందని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకూ ప్రజ్వల్ రేవణ్ణ, ఆయన తండ్రిపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. హెచ్‌డీ రేవణ్ణను అదుపులోకి తీసుకున్న పోలీసులు మే 14 వరకు జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. మరోవైపు ప్రజ్వల్ ఈ ఘటన వెలుగులోకి వచ్చిన మొదట్లోనే దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే.

# బైడెన్ హమాస్ మద్దతుదారుడిగా మారారు

### ఆయుధ సరఫరా నిలిపివేతపై స్వపక్షం నుంచీ తీవ్ర వ్యతిరేకత

**జనంసాక్షి:** కొన్ని రకాల ఆయుధాలను ఇజ్రాయెల్‌కు పంపించకుండా నిలిపేయాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తీసుకొన్న నిర్ణయంపై విపక్షం నుంచే కాకుండా..స్వపక్షంలో కూడా తీవ్ర వ్యతిరేకత వస్తోంది. హమాస్ మద్దతుదారుగా మారారనే ఆరోపణలను సైతం ఆయన ఎదుర్కొంటున్నారు. అమెరికా-ఇజ్రాయెల్ సంబంధాలను ఈ నిర్ణయం తీవ్రంగా దెబ్బతీస్తుందని డెమొక్రాట్, రిపబ్లికన్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇజ్రాయెల్‌కు గత వారం 2000 పౌండ్ల బరువైన 1800, 500 పౌండ్ల బరువైన 1700 బాంబుల సరఫరాను అమెరికా నిలిపివేసింది. గాజాలోని రఫాపై ఇజ్రాయెల్ దాడులను కొనసాగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిర్ణయం తీసుకొన్నట్లు బైడెన్ వెల్లడించారు. దీనిని రిపబ్లికన్లు, డెమొక్రాట్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రిపబ్లికన్ సెనెటర్ లిండ్సె గ్రాహం స్పందిస్తూ "అమెరికా-ఇజ్రాయెల్ సంబంధాల్లో బైడెన్ నిర్ణయం అత్యంత దారుణమైంది. ఆయుధ సరఫరాను కొనసాగిస్తూ.. ఇజ్రాయెల్‌కు అండగా ఉండాలి" అని పేర్కొన్నారు.

# స్వాతీమాలీవాల్‌పై దాడి కలకలం..!

### దిల్లీ సీఎం నివాసం బాక్సింగ్ రింగ్‌లా మారింది

### భాజపా తీవ్రఆగ్రహం



**దిల్లీ:** ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నివాసంలో ఆయన సూచన మేరకే తనపై దాడి జరిగిందని ఆప్ ఎంపీ స్వాతీమాలీవాల్ ఆరోపించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై భాజపా నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సీఎం కార్యాలయం బాక్సింగ్ రింగ్‌లా మారిందని ఎద్దేవా చేసింది. "అరవింద్ కేజ్రీవాల్ సూచనతో ఆయన ఓఎస్‌డీ.. సొంతపార్టీ ఎంపీపై దాడి చేశారనే వార్త తెలిసింది. దీనిపై ఆమె పోలీసులకు కాల్ చేసి, ఫిర్యాదు చేశారు. సీఎం సమక్షంలో ఆయన నివాసంలో ఈ ఘటన జరిగింది. దీనిని భాజపా తీవ్రంగా ఖండిస్తోంది" అని బన్సూరీ స్వరాజ్ విమర్శించారు. ఆప్ పాలనలో మహిళలు సురక్షితంగా లేరని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ దుయ్యబట్టారు. 'దిల్లీ మాజీ ప్రధాన కార్యదర్శికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. విచారణలో వాస్తవాలు బయటకువస్తాయి. ఎప్పటికప్పుడు దిల్లీలోని పలు సమస్యలను మాలీవాల్ బయటకు తీసుకు వస్తుంటారు. ఈ విషయంలో ఆమె మౌనంగా ఉంటుందని నేను అనుకోవడం లేదు. ఎలాంటి వ్యక్తి సీఎం నివాసంలో ఉన్నారో ప్రజలకు తెలుస్తుంది" అని భాజపా దిల్లీ యూనిట్ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ విమర్శించారు. తాను ముఖ్యమంత్రితో సమావేశం అయ్యేందుకు వెళ్లగా.. ఆయన సహాయకుడు బిభవ్ కుమార్ తనను అనుమతించలేదని మాలీవాల్ ఆరోపించారు. ఆ తర్వాతే పోలీసులకు ఫోన్ వచ్చింది. తనపై దాడి జరిగిందని ఆమె ఫిర్యాదు చేసిందని సమాచారం. అయితే ఈ వ్యవహారంలో ఇంతవరకు అధికారిక ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

జనంసాక్షి

## జాతీయం అంతర్జాతీయం

# అధికారమిస్తే మహిళల జీవితాలు మార్చేస్తాం

కాంగ్రెస్ పార్టీ సాధికారత కల్పించిందన్నారు. మహాలక్ష్మి ద్వారా దాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సోనియా గాంధీ వీడియో సందేశాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు పార్టీ నేతలు తమ 'ఎక్స్' ఖాతాల్లో పోస్ట్ చేశారు. ఒక్క ఓటు విలువ సంవత్సరానికి రూ.లక్షతో సమానమని సోనియా సందేశాన్ని షేర్ చేస్తూ రాహుల్ గాంధీ అన్నారు. "నిరుద్యోగం, ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న మహిళలకు కాంగ్రెస్ మహాలక్ష్మి పథకం సంజీవనిలా పనిచేయనుంది. ప్రతినెలా ఖాతాల్లో రూ.8,500 జమ అయితే ఆర్థికంగా ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. మీ కుటుంబ భవిష్యత్తును మీరే నిర్దేశించగలరు" అని రాహుల్ రాసుకొచ్చారు.

## రాయ్‌బరేలితో మా బంధం విడదీయలేనిది

కాంగ్రెస్ కంచుకోట రాయ్‌బరేలీలో సైతం బరిలోకి దిగారు. ఇక్కడ ప్రచారంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సభలో పాల్గొన్న పలువురు జనం రాహుల్ జీ ఎప్పుడు పెళ్లి చేసుకుంటారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా స్పందిస్తూ.. 'ఇప్పుడు నేను త్వరలో పెళ్లి చేసుకోక తప్పేలా లేదు (అబ్ జల్దీ హి కర్నీ పడేగీ)' అని నవ్వి అభివాదం చేస్తూ ప్రసంగాన్ని ముగించారు. అక్కడే ఉన్న ప్రియాంక గాంధీ సైతం నవ్వుతూ ఉండడం కనిపించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# 'అంబానీ' బృందం ఉదారత

### 3500కి.మీ వెళ్లి అనారోగ్యానికి గురైన ఏనుగులకు చికిత్స



రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ కుమారుల్లో ఒకరైన అనంత్ అంబానీకి జంతువులంటే అమితమైన ప్రేమ. 'వన్‌తార పేరుతో గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఓ జంతు సంరక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జబ్బుపడిన ఓ ఏనుగును, దాని పిల్లను కాపాడేందుకుగానూ 'వన్‌తార' సిబ్బంది ఏకంగా 3500 కిలోమీటర్లు ప్రయాణించిన ఘటన ఇటీవల చోటుచేసుకుంది. సమాచారం అందిన 24 గంటల్లోపే ఆ మూగప్రాణులకు చికిత్స అందించి, వాటి ప్రాణాలు నిలబెట్టడం విశేషం. త్రిపురలోని ఉనకోటి జిల్లాలో ఓ ఏనుగు, దాని పిల్ల అనారోగ్యంతో బాధపడుతున్నాయని, చికిత్స అందించాల్సిందిగా కోరుతూ 'వన్‌తార'కు ఓ ఈమెయిల్ వచ్చింది. దీనిపై తక్షణమే స్పందించిన సిబ్బంది.. వెంటనే ఉనకోటికి పయనమయ్యారు. 24 గంటల్లోనే అక్కడికి చేరుకున్న వైద్య బృందం.. తక్షణమే చికిత్స మొదలుపెట్టింది. వాటికి వైద్యంతోపాటు ఆహారాన్ని అందించి ప్రాణాలు నిలబెట్టింది. ఈ ప్రక్రియను మొత్తం ఓ మహిళ వీడియో తీశారు. దీనిపై స్పందించిన అనంత్ సోదరుడు ఆకాశ్ అంబానీ ఫ్యాన్ పేజీలో.. సోదరుడికి హ్యాట్సాఫ్ చెబుతూ వీడియోను ఎక్స్ (ట్విటర్)లో షేర్ చేశారు. ఇది కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. మూగజీవాల కోసం అనంత్ చేస్తోన్న ప్రయత్నంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఉగాది స్వర్ణనంది అవార్డు -2024 అందుకున్న వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు

**- వైకే ఫౌండేషన్ యువకులకు ఈ అవార్డు అంకితం**



**యైటింక్లయిన్ కాలనీ మే 13, (జనంసాక్షి) :** హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ శ్రీలంబోదర కల్చరల్ అకాడమీ వారి ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ ఉగాది నూతన సంవత్సర పురస్కరించుకొని వైకే ఫౌండేషన్ చేస్తున్న రక్తదానలు, అన్న దానమనాలు, పలు సేవా కార్యక్రమలను గుర్తించి సినీ దర్శకుడు రాజ్ స్వరూప్, జాతీయ హ్యూమన్ హక్కుల చైర్మన్ డాక్టర్. బాబు చేతుల మీదుగా జాతీయ స్థాయి ఉగాది స్వర్ణనంది అవార్డును వై కే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కండెం సురేష్ అందుకున్నాడు. ఈ సందర్భంగా కండెం సురేష్ మాట్లాడుతూ వైకే ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తధానాలు, పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తించి జాతీయస్థాయి ఉగాది స్వర్ణనంది అవార్డు అందించిన లంబోదర కల్చరల్ అకాడమీ వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన వైకే ఫౌండేషన్ యువకులకు ఈ అవార్డు అంకితం చేస్తున్నానని తెలిపారు. జాతీయ హ్యూమన్ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్. బాబు మాట్లాడుతూ వై కే ఫౌండేషన్ వారు చేస్తున్న రక్తదాన కార్యక్రమాలు సమాజానికి ఆదర్శనీయంగా ఉన్నాయని, రక్తదానం చేయాలని ఎంతోమందికి అవగాహన కార్యక్రమాలు చేపట్టి యువకులను సేవా మార్గంలో నడిపిస్తున్న వైకే ఫౌండేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు కండెం సురేష్ ని అభినందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వైకే ఫౌండేషన్ యువకులకు పిలుపునిచ్చారు.

## సిఐ,ఎస్సై పై దురుసుగా ప్రవర్తించిన ఎంపీపీ.. తనయుడు సతీష్ రెడ్డి..



**శంకరపట్నం,మే13(జనంసాక్షి):** మండల పరిషత్ అధ్యక్షురాలి తనయుడు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ బూత్ వద్ద పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన ఘటన సోమవారం కరీంనగర్ జిల్లాలో చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం ఎంపీపీ ఉమ్మె%శీ%తల సరోజన తనయుడు ఉమ్మేంతల సతీష్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొత్తగట్టు గ్రామంలో కేశవపట్నం పోలీసులపై పై దురుసుగా ప్రవర్తించాడు. ఎంపీపీ సరోజన తనయుడు సతీష్ రెడ్డి మద్యం మత్తులో తూలుతూ ఎన్నికల నియమాల్ని ఉల్లంఘించి తన మొబైల్ ఫోన్ పోలింగ్ బూత్లకు తీసుకెళుతున్న సందర్భంలో హుజురాబాద్ రూరల్ సిఐ రమేష్ కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి, పోలీసులు మొబైల్ ఫోన్ ను బయట పెట్టి వెళ్లాల్సిందిగా ఆదేశించడంతో మద్యం మత్తులో ఉన్న ఎంపీపీ తనయుడు సతీష్ రెడ్డి సిఐ, ఎస్ఐ లక్ష్మారెడ్డి ,పోలీస్ సిబ్బందిని దూషించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## సిబియస్ఇ పరీక్షా ఫలితాల్లో సత్తాచాటిన వివేకానంద విధ్యార్థులు

కరీంనగర్ బ్యూరో, మే 13 (జనం సాక్షి) : 2023-24 సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో సిబియస్ఇ నిర్వహించిన పది, పన్నెండు తరగతుల ఫరీక్షా ఫలితాలను సోమవారం బోర్డు విడుదల చేసింది. ఈ మేరకు కరీంనగర్ లోని స్థానిక జగిత్యాల రోడ్ లో గల వివేకానంద రెసిడెన్షియల్ (సిబియస్ఇ) పాఠశాల 10 వ తరగతి, 12 వ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి అత్యద్భుత ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక బలివాడ తెలిపారు. 12వ తరగతిలో 16 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారని, 10వ తరగతిలో 600 మార్కులకు గాను వి.రేనా రోజ్ లిన్ 579 మార్కులు, ఓ. జాహ్నవి దేవి 570, శ్రేయాంశ్ ద్వివేది 568, పి. రవి కుమార్, పి.అక్షయలు 567 మార్కులు సాధించి పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశారని పాఠశాల చైర్మన్ డాక్టర్. సుధాకర్ రావు పొల్సాని , అకాడమిక్ డైరెక్టర్ టి.లలిత కుమారిలు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు. అలాగే తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.



V. REENA ROSELINE 579/600 (96.5%)



O. JAHNAVI DEVI 570/600 (95%)



SHREYANSH DWIVEDI 568/600 (94.6%)

# అభ్యర్థుల భవిష్యత్తు .. ఈవియం లో భద్రం..

**ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు..**

**కొన్నిచోట్ల మొరాయించిన ఈవీఎంలు..**

**ఓటర్లలో పెరిగిన చైతన్యం..**

**గతం కంటే పెరిగిన ఓటింగ్ శాతం..**









**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 13 (జనంసాక్షి):** లోక్ సభ నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 28 మంది అభ్యర్థులు, ఒక నోట తో పోటీలో ఉన్నారు.వీరి కోసం ఎన్నికల అధికారులు రెండు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని 260 పోలింగ్ కేంద్రాలలో ఉదయము 5:30 గంటలకు గంటలకు పోలింగ్ సిబ్బంది,సంబంధిత పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించారు.ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 28 మంది అభ్యర్థులు ఉన్నప్పటికీ భాజపా,కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్యనే పోటీ ఉంది. ఎన్నికల ప్రక్రియ ముగియ గానే ఈవీఎంలను పోలీస్ పహార మధ్య కరీంనగర్ లోని స్ట్రాంగ్ రూముకు తరలించారు. జూన్ 4 న అభ్యర్థుల భవిష్యత్ బయటపడనుంది. పార్లమెంట్ నాలుగో విడత ఎన్నికలలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు ముగు సాయి కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించినప్పటికీ సంబంధిత టెక్నిక్ అధికారులు వాటిని సరిచేశారు. గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 3.72 ఓటింగ్ శాతం పెరిగింది. యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు,వికలాంగులు సైతం ఇతరుల సహాయంతో తమ ఓటు వేశారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు వేసుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. నియోజకవర్గ పరిధిలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 74.43 శాతం నమోదుఅయ్యాయి.నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 226249 మంది ఉండగా, పురుషులు 108149, మహిళలు 118068,ఇతర ఇతరులు 32 మంది ఉన్నారు.2019 పార్లమెంటు ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ పరిధిలో 205979 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ 145641 జరగక 70.71 శాతం నమోదు కాగా, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలో 226249 మంది ఓటర్లు ఉండగా, 168356 పోలింగు జరుగగా 74.43 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## మానకొండూరులో సజావుగా సాగిన పోలింగ్



**మానకొండూరు, ఆర్ సి, (జనంసాక్షి) :** మానకొండూరు మండల వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం సజావుగా కొనసాగి ప్రశాంతంగా ముగిసింది. ఐదు గంటల వరకు మండలంలో 71.11 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఓటర్లు ఓట్లు వేసేందుకు పోలింగ్ స్టేషనులకు హాజరయ్యారు. మధ్యాహ్నం పోలింగ్ మందకొడిగా కొనసాగింది. మాన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండల పరిధిలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన పచ్చునూరులో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, భారతీయ రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు మానకొండూరులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం

**సిరిసిల్ల ,వేములవాడ నియోజకవర్గల్లో పోలింగ్ ప్రశాంతం**

**అత్యధికం 73. 63. హుస్నాబాద్**

**అత్యల్పం. కరీంనగర్ 55 82**

**కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 61. 16% పోలింగ్**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో మే 13(జనంసాక్షి):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. సిరిసిల్ల ,వేములవాడ నియోజకవర్గ పరిదిలో అధికారులు 547 పోలి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి మండలం కట్ట లింగంపేటలో 11 గంటల ప్రాంతంలో ఈవీఎంలు మొరాయించాయి. అధికారులు స్పందించడంతో తిరిగి పోలింగ్ ప్రారంభమైంది. ఈ సంఘటన మినహా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని చెప్పవచ్చు.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ ముగిసేసరికి ఓటింగ్ శాతం 67. 67 శాతంగా నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గాల వారీగా చూసుకుంటే సిరిసిల్ల 69. 58. వేములవాడ 71.26, మానకొండూర్ 71.11, కరీంనగర్ 58. 82, హుజురాబాద్ 68.67, హుస్నాబాద్ 73. 63, చొప్పదండి 70. 13 శాతంగా ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్ లో భద్రంగా ఉంది. సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలో అప్పుడే పార్టీల అభ్యర్థులు గెలుపు ఓటమిలపై ప్రజలు లెక్కలు వేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. అదృష్టం ఎవరిని వరిస్తుందో ఫలితాల విలువడే వరకు వేచి చూడాల్సిందే. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత నిర్వహించారు. కరీంనగర్ పట్టణ ఓటర్లు ఆసక్తి చూపకపోవడం త్రిముఖ పోటీలో అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న చర్చ నడుస్తుంది.



## సామాన్యుడిలా క్యూ లైన్ లో నిల్చోని ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**పెద్దపల్లి,మే 13 (జనంసాక్షి) :** లోక్ సభ పోలింగ్ సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సామాన్యుడిలా క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లో రంగంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సంఖ్య 79 లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగాజరుగుతుందని, రంగంపల్లి పోలింగ్ కేంద్రంలో ఉన్న తన ఓటు హక్కును తాను బాధ్యతగా వచ్చి వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని , ప్రజలు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐ.డి. కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మనం వేసే ఓటే మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలో మనమంతా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్క ఓటరు ఓటు వేయాలని ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ ప్రక్రియను పరిశీలించిన పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావీష్ గుప్తా

**- సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ఫిర్యాదులను తనిఖీ చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు**



**పెద్దపల్లి,మే 13(జనంసాక్షి) :** లోక్ సభ పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా సందర్శించి వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ ప్రక్రియను పరిశీలించారు.పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ పర్యవేక్షణలో భాగంగా పెద్దపల్లి జిల్లా పరిధిలో 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 131 పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలు ద్వారా కంట్రోల్ రూమ్ లో మానిటరింగ్ చేస్తున్నామని కంట్రోల్ రూం నోడల్ అధికారి పరిశీలకులకు వివరించారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని అధికారులు సాధారణ పరిశీలకులకు వివరించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలను తెలియజేస్తున్నామని అధికారులు తెలిపారు.అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరాంతర్యా కంట్రోల్ రూమ్ ను సందర్శించి సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సోషల్ మీడియా ఇన్చార్జ్ నరహరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఓటరు సరళిని పరిశీలించిన

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి,మే 13(జనంసాక్షి) :** పార్లమెంటు ఓటరు సరళిని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు. సోమవారం నియోజకవర్గంలో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించి అనంతరం పార్టీ శ్రేణులను కలిసి ఓటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు పూర్తిగా ఓటింగ్ అయ్యేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలని వివిధ కారణాల చేత ఓట్లకు హాజరుకు కానీ వారిని గుర్తించి వారిని ఓటు వేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. చివరి క్షణం వరకు ప్రతి ఓటర్ ను పోలింగ్ కేంద్రానికి తరలించి ఓటు పడేలా చూడాలని కోరారు ఓటర్ లిస్టును గమనిస్తూ ఓట్లు వేసేందుకు రాని వారిని తక్షణమే సంప్రదించి వారిని పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చర్యలు చేపట్టి ఓటు వేసేలా సహకారం అందించాలని పార్టీ శ్రేణులకు సూచించారు,ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తల తోపాటు పార్టీ శ్రేణులు మహిళలు తదితరులున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి



**పెద్దపల్లి.మే 13 (జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని ఇండియ మిషన్ హైస్కూల్ నందు సోమవారం పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి దంపతులు తమ యొక్క ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు కల్పించినటువంటి ఆయుధం ఓటు హక్కు అని అటువంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు.

## కువైట్ టూ ఇండియా



**పెద్దపల్లి.మే 13 (జనంసాక్షి)** పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామ నివాసు లు కువైట్ లో ఉంటున్న సయ్యద్ రెహమాన్ దంపతులు పార్లమెంట్ ఎన్నికల వేళ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించు కునేందుకు సోమవారం తుర్కల మద్దికుంట గ్రామంలోని పోలింగ్ కేంద్రం లో తమ ఓటును వినియోగించుకున్నారు.

# పట్టణములో ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్

**- పోలింగు కేంద్రాలను పరిశీలించిన ఖని ఏసీపీ రమేష్**







**యైటింక్లయిన్ కాలని మే 13 (జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ అనేది ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. ఈ కార్పోరేషన్ పరిధిలోని సింగరేణి ఉన్నత పాఠశాల, శాంతినికేతన్, స్పందన, బచపన్, కస్తూరిభా పాఠశాల, అల్లూరు ప్రభుత్వ పాఠశాల, న్యూమారేడుపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రామగిరి మండలంలోని కేకేనగర్ వెంకట్రావుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బూతుల్లో ఉదయం నుండే ప్రజలందరు స్వచ్ఛందగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శతాధిక వృద్దురాలు అల్లూరు ప్రభుత్వ పాఠశాలలో వీల్చైర్ వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకుంది. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గోడవలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలు అందరు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ పోలీస్ వారికీ సహకరించడం జరుగుతుంది. ప్రజలు అందరు వచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించు కోవాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగుండం సీపీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, టూటౌన్ సీఐ బీ. రవీందర్తో పోలింగు స్టేషన్లను పరిశీలించి భారీ బందోబస్తు నిర్వహించారు.

# అఫ్ఘాన్ అభిమానితో షాహిన్ అఫ్రిది గొడవ




పాకిస్థాన్ స్టార్ పేసర్ షాహిన్ అఫ్రిదితో ఓ అఫ్గానిస్థాన్ అభిమాని గొడవపడ్డాడు. ఈ ఇద్దరూ అసభ్య పదజాలంతో తిట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియా వేదికగా వైరల్ అయ్యింది. ప్రస్తుతం ఐర్లాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ ఆదివార జరిగిన రెండో టీ20లో 7 వికెట్ల తేడాతోగెలుపొందింది. ఈ విజయంతో మూడు టీ20ల సిరీస్ 1-1తో సమమైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 193 పరుగులు చేసింది. లోర్కన్ టెక్టర్ (34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. గరెత్ డెలనీ(10 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది(3/49) మూడు వికెట్లు తీయగా.. అబ్బాస్ అఫ్రిదీ(2/33) రెండు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ అమీర్, నసీమ్ షా తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన పాకిస్థాన్ 16.5 ఓవర్లలో 3 వికెట్లకు 195 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ బాబర్ ఆజామ్ డకౌటవ్వగా.. ఆజామ్ ఖాన్(10 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 30 నాటౌట్) ధాటిగా ఆడాడు. ఈ విజయానంతరం షాహిన్ అఫ్రిది మ్యాచ్‌కు హాజరైన అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇవ్వడంతో పాటు సెల్ఫీలు ఇచ్చాడు. ఈ సమయంలో అఫ్గాన్‌కు చెందిన ఓ అభిమాని షాహిన్ అఫ్రిదిని తిట్టాడు. దాంతో సీరియస్ అయిన అతను సెక్యూరిటీ సిబ్బందికి చెప్పి సదరు అభిమానిని బయటకు తీసుకెళ్లేలా చేశాడు. ఇద్దరి మధ్య ఏం జరిగిందనేదానిపై స్పష్టత లేకున్నా.. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే మూడో టీ20 మంగళవారం జరగనుంది.




# చరిత్ర సృష్టించిన బాబర్ ఆజం



రెండో టీ20లో ఐర్లాండ్‌ను ఓడించి పాక్ కెప్టెన్ బాబర్ ఆజం చరిత్ర సృష్టించాడు. దీంతో బాబర్ పేరిట ప్రపంచ రికార్డు నమోదైంది. అతను ఎంఎస్ ధోని, రోహిత్ శర్మలతో కూడిన క్లబ్‌లో చేరాడు. పాకిస్థాన్ ఏడు వికెట్ల తేడాతో ఐర్లాండ్‌ను ఓడించి మూడు టీ20ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ఐర్లాండ్ 20 ఓవర్లలో 193 పరుగులకే పరిమితమైంది. ఐర్లాండ్ తరపున లోర్కాన్ టక్కర్ అత్యధికంగా 51 పరుగులు చేశాడు. 34 బంతుల్లో 5 ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. పాకిస్థాన్ స్టార్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది మూడు వికెట్లు పడగొట్టాడు. అయితే, అతను కూడా నాలుగు ఓవర్లలో 49 పరుగులు ఇచ్చాడు.

194 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్.. ఆరంభం చెడినప్పటికీ మరో 19 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. కేవలం ఆరు పరుగులకే సయీమ్ అయూబ్ రూపంలో పాకిస్థాన్‌కు తొలి దెబ్బ తగిలింది. కెప్టెన్ బాబర్ కూడా సున్నాకే అవుటయ్యాడు. ఒకానొక సమయంలో, పాకిస్తాన్ 13 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. అయితే, దీని తర్వాత మహ్మద్ రిజ్వాన్, ఫఖర్ జమాన్ 140 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. జట్టును తిరిగి మ్యాచ్‌లోకి తీసుకువచ్చారు. ఫఖర్ 40 బంతుల్లో 78 పరుగులు చేసి ఔటయ్యాడు. అతని తర్వాత, ఆజం ఖాన్ 10 బంతుల్లో 30 నాటౌట్ చేసి పాక్ విజయంలో పెద్ద సహకారం అందించాడు. రిజ్వాన్ 75 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

**బాబర్ పేరిట ప్రపంచ రికార్డు..**

ఈ విజయం తర్వాత బాబర్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. కెప్టెన్‌గా అత్యధిక అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు గెలిచిన కెప్టెన్‌గా నిలిచాడు. అతను 78 టీ0 మ్యాచ్‌లలో పాకిస్తాన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 45 మ్యాచ్‌లు గెలిచాడు. ఉగాండా కెప్టెన్ బ్రియాన్ మసాబా రికార్డును బద్దలు కొట్టాడు. అతని కెప్టెన్సీలో, మసాబా ఉగాండా 56 టీ20 మ్యాచ్‌లలో 44 విజయాలు సాధించాడు. ఈ జాబితాలో, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన అస్గర్ ఆఫ్ఘన్, ఇంగ్లండ్‌కు చెందిన ఇయాన్ మోర్గాన్ తలో 42 విజయాలతో మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు. భారత్‌కు చెందిన రోహిత్ శర్మ , ఎంఎస్ ధోనీలు 41 విజయాలతో నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. బాబర్ ఆజం 2019 సంవత్సరంలో పాకిస్తాన్ టీ20 జట్టుకు కెప్టెన్ అయ్యాడు. అతని నాయకత్వంలో జట్టు 2021 టీ20 ప్రపంచ కప్‌లో సెమీ-ఫైనల్‌కు, 2022లో ఫైనల్‌కు చేరుకుంది. గత సంవత్సరం ప్రపంచ కప్ తర్వాత, అతను కెప్టెన్సీ నుంచి తొలగించబడ్డాడు. షాహీన్ షా అఫ్రిదీని కొత్త టీ20 కెప్టెన్‌గా నియమించారు. అయితే, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఈ సంవత్సరం మార్చిలో బాబర్‌ను తిరిగి కెప్టెన్‌గా నియమించింది.

# కోహ్లీయే అత్యుత్తమ క్రికెటర్ : ఇర్ఫాన్ పఠాన్



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లిపై టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసల జల్లు కురిపి ంచాడు. పుష్కరకాలం నుంచి రికార్డులు బద్దలు కొడుతున్న విరాట్ కోహ్లి తన ఆటను మరింత మెరుగుపర్చు కోవడం కోసం ఇప్పటికీ ప్రయత్నిస్తూనే ఉంటున్నాడని ఇర్ఫాన్ అన్నాడు. ఆట పట్ల కోహ్లికి ఉన్న ఈ తపనే ప్రపంచ అత్యుత్తమ క్రికెటర్లలో ఒకరిగా తీర్చిదిద్దిందని కొనియాడాడు. ఐపీఎల్-2024 సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లి అగ్రస్థానంలో కొనసాగుతూ ఆరెంజ్ క్యాప్‌ను ధరించాడు. 13 మ్యాచ్‌ల్లో 66 సగటుతో 661 పరుగులు చేశాడు. 155 స్ట్రైక్‌రేటుతో రన్స్ సాధిస్తున్నాడు. అయితే గత కొన్ని రోజులకు ముందు కోహ్లి స్ట్రైక్‌రేటుపై మాజీ క్రికెటర్లు విమర్శలు చేశారు. పవర్‌ప్లే అనంతరం కోహ్లి ఆట స్లోగా మారుతుందని, స్పిన్‌లో వేగంగా పరుగులు సాధించలేకపోతున్నాడని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సహా మరికొందరు మాజీలు కామెంట్లు చేశారు. ఈ విమర్శలకు కోహ్లి బ్యాటుతో పాటు నోటితోనూ బదులిచ్చాడు. కామెంటరీ బాక్స్‌లో కూర్చోవడం, బరిలోకి దిగి పరిస్థితులకు తగ్గట్లుగా ఆడటం ఒక్కటి కాదని అన్నాడు. క్వానిటీ కంటే క్వాలిటీని ఇష్టపడతానని కోహ్లి ఘాటుగా రిప్లై ఇచ్చాడు. అంతేగాక ఆ తర్వాత నుంచి స్పిన్‌లో సిక్సర్లు, బౌండరీలు బాదుతూ హెూరెత్తిస్తున్నాడు. దూకుడుగా పరుగులు చేస్తూ విమర్శకులకు సమాధానమిస్తున్నాడు. దీనిపై ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. "అందుకే కోహ్లి ప్రపంచ అత్యుత్తమ క్రికెటర్లలో ఒకరిగా నేను భావిస్తు న్నా. ఎన్నో ఏళ్లు గడుస్తున్నా తన ఆటను మరింత మెరుగుపర్చుకుంటూనే ఉన్నాడు. గతంలో అతను స్వీప్ షాట్ ఆడలేదు. అయితే కోహ్లి స్వీప్ షాట్ ఆడద ని, అందుకే స్పిన్‌లో స్టంప్స్, ప్యాడ్‌కు వచ్చే బంతులు ఎడ్జ్ తీసుకుంటాయని ప్రజలు విమర్శించారు. ఆ తర్వాత కోహ్లి ఏం చేశాడు? ముందుకు వచ్చి స్లాగ్ స్వీప్, నార్మల్ స్వీప్ షాట్లు ఆడుతూ స్ట్రైక్‌రేటును పెంచుకున్నాడు" అని పఠాన్ అన్నాడు. గుజరాత్, పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో స్పిన్‌లో కోహ్లి భారీ సిక్సర్లు సాధించాడు.

# రిటైర్మెంట్ ప్రకటించనున్న రోహిత్ శర్మ

**టీ20 వరల్డ్ కప్ ముగిసిన అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. అలాగే ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన జట్టులో హార్దిక్‌కు చోటు దక్కాలని సెలక్టర్లపై బీసీసీఐ ప్రత్యేక ఒత్తిడి తీసుకువచ్చిందని జాతీయ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ల రోహిత్ రిటైర్మెంట్ గురించి నేషనల్ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం.. టీ20 ఫార్మాట్‌కు రోహిత్ గుడ్‌బై చెప్పనున్నాడు. మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ అనంతరం హిట్ మ్యాన్ ఈ నిర్ణయాన్ని వెల్లడించనున్నాడు. 2022 ప్రపంచకప్ అనంతరం రోహిత్ మూడు టీ20లే ఆడాడు. అందులో రెండు సార్లు డకౌటయ్యాడు. ఓ సెంచరీ సాధించాడు. అయితే టీ20 వరల్డ్ కప్‌కు ప్రకటించిన భారత జట్టులో హార్దిక్ పాండ్య ఎంపికపై కెప్టెన్ రోహిత్, టీమిండియా సెలక్టర్ల జోక్యం లేదు. హార్దిక్ జట్టులో తప్పక ఉండాలని బీసీసీఐ నుంచి సెలక్టర్లపై ప్రత్యేక ఒత్తిడి వచ్చింది. భవిష్యత్తులో భారత జట్టు సారథి బాధ్యతలను ఆల్‌రౌండర్‌కు ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఫామ్‌లో లేకపోయినప్పటికీ హార్దిక్‌కు అవకాశం ఇచ్చారు. అంతేగాక వైస్ కెప్టెన్‌గా హార్దిక్‌ను ఎంపిక చేశారు. వైస్ కెప్టెన్ పదవీ కోసం హార్దిక్‌కు బుమ్రా నుంచి గట్టిపోటీ ఎదురైంది. కానీ భవిష్యత్ కెప్టెన్‌గా ఎంపికయ్యే హార్దిక్ ఉపసారథిగా ఉండాలని భావించి జట్టును ప్రకటించారు. మరోవైపు టీ20 ఫార్మాట్‌లో రోహిత్ ఫామ్ పేలవంగా ఉంది. ఐపీఎల్‌లో హిట్ మ్యాన్ సత్తాచాటలేకపోతున్నాడు. తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడు. రోహిత్ గత ఆరు మ్యాచ్‌ల్లో 6, 8, 4, 11, 4, 19 పరుగులు చేశాడు. కేకేఆర్‌పై రోహిత్ చేసిన 19 పరుగులు కూడా విమర్శలకు దారితీసింది. 24 బంతులు ఎదుర్కొన్న హిట్ మ్యాన్ స్లో ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ముంబై ఇండియన్స్ జట్టులోని అంతర్గత విభేదాల కారణంగా రోహిత్ ఆటపై ప్రభావం చూపిందేమో అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయిదు టైటిళ్లు అందించిన రోహిత్‌ను కాదని హార్దిక్‌కు కెప్టెన్సీ పగ్గాలను ముంబై ఫ్రాంచైజీ ఇచ్చిన విషయం తెలిసిందే.**




## టీ20 టీమిండియా కొత్త జెర్సీ ఆవిష్కరణ

**ఆవిష్కరించిన రోహిత్, జైషా**

ఐపీఎల్ 2024 టోర్నీ తుది దశకు చేరుకుంది. ఇప్పుడు అందరి దృష్టి టీ20 ప్రపంచకప్ టోర్నీ పైనే ఉంది. 11 ఏళ్లుగా భారత జట్టు ఒక్క ఐసీసీ కప్ కూడా గెలవలేదు. 2013లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలో చివరిసారిగా ఐసీసీ కప్ గెలిచింది. ఆ తర్వాత ఇప్పటి వరకు భారత జట్టు ఐసీసీ ట్రోఫీ అందుకోలేదు. ఇక 2023 వన్డే వరల్డ్ కఫ్ ఫైనల్ లో ఓటమిని ఇప్పటికీ చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు. ప్పుడు మరోసారి టీ20 ప్రపంచకప్‌కు టీమిండియా సిద్ధమైంది. ఈ టోర్నీకి సంబంధించి టీమిండియా కొత్త జెర్సీని ఆవిష్కరించారు. ఈ విషయాన్ని బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా తెలియజేసింది. ఇందులో రోహిత్ శర్మ కొత్త జెర్సీతో ఫోటో షూట్ చేస్తున్నాడు. ఆయన వెంట బీసీసీఐ కార్యదర్శి జై షా కూడా ఉన్నారు. అయితే ఈ జెర్సీని టీ20 ప్రపంచకప్‌కు టీమ్‌ఇండియా ఉపయోగించలేదు. ఇందులో రెండు మార్పులు చేయాల్సి ఉంది. అయితే ఈ మార్పుకు కారణం ఏమిటో తెలుసుకుందాం. ప్రస్తుతం విడుదల చేసిన జెర్సీలో రెండు మార్పులు ఉన్నాయి. టీమ్ ఇండియా జెర్సీని డ్రీమ్ %శ×% స్పాన్సర్ చేసింది. ఈ పేరు జెర్సీ మధ్యలో ముద్రించారు. దీనికి కిట్ స్పాన్సర్ అడిడాస్ లోగో కూడా ఉంది. ఐసీసీ టోర్నీలో జెర్సీ ముందు భాగంలో దేశం పేరు రాయాల్సి ఉంటుంది. దీనికి ఐసీసీ లోగో కూడా ఉంది. దీని కోసం,

# కొండాడే చేవేళ్ల

## హస్తానికి బీటలు - తుక్కుకు కారు

- కేంద్రంలో మోడీజీ 3.0 ప్రభుత్వం ఖాయం
- మహేశ్వరం నియోజకవర్గంలో కమలందే హవా
- అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, మే 13 (జనం సాక్షి) :** మహేశ్వరం నియోజకవర్గంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను ఉదయం నుంచి పరిశీలించారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. మీర్పేట్ లో కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు మహేశ్వరం, జల్‌పల్లి, తుక్కుగూడ, సరూర్నగర్, బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లలో ఓటింగ్ సరళి... బూత్‌లను పరిశీలించారు అందెల. యువ, పట్టణ ఓటర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా శ్రేణులను సమాయత్తం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి భారీ మేజార్టీతో గెలవటం ఖాయమని జోస్యం చెప్పారు. జల్ పల్లిలో బీజేపీ అభ్యర్థి కేవీఆర్ తో కలిసి మధ్యాహ్నం ఓటింగ్ కేంద్రాలను సందర్శించారు అందెల. ఉదయం 8 గంటలకు స్వగ్రామం నాదర్ గుల్ లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు శ్రీరాములు యాదవ్. తెలంగాణలో డబుల్ డిజిట్ ఎంపీలు గెలవటంతోపాటు కేంద్రంలో నరేంద్రమోడీజీ 3.0 సర్కారు ఏర్పాటు చేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు శ్రీరాములు అందెల. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రాంతం అభివృద్ధి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికే సాధ్యం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏ లక్ష్మారెడ్డికే సురేష్**



**మోమిన్ పేట మే 13( జనం సాక్షి) :** చేవెళ్ల ప్రాంతం అభివృద్ధి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డితోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ లక్ష్మారెడ్డి కోల్కొంద మాజీ సర్పంచ్ సర్పంచ్ కొనింటి సురేష్‌లు పేర్కొన్నారు సోమవారం మోమిన్ పేట కోల్కంద మేక వనంపల్లి మొరంగపల్లి టేకులపల్లి వెల్‌చాల్ ఎనకతల దుర్గం చెరువు అమ్రాధికలాన్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఏ లక్ష్మారెడ్డి కొన్నింటి సురేష్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలంటే రంజిత్ రెడ్డికే ఓటు వేసి గెలిపించుకోవడమే సరైనదని తెలిపారు. తద్వారా చేవెళ్ల ప్రాంతం అభివృద్ధిలో ముందడుగు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి మండల కోఆప్షన్ సభ్యులు ఎండి బోఫ్,దాత్ పటేల్ శ్రీనివాస్ రెడ్డి ఎండి ఆసిఫ్ మొహమ్మద్ అస్లాం సిరాజ్ సంగమేశ్వర్ సంగన్న పటేల్, శంకరప్ప, సంజీవరెడ్డి, ఖాజాపాష, వీరన్న, రాజు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ బూత్ వద్ద ఓటర్లుతో ముచ్చటిస్తున్న మధుయాష్కీ గౌడ్

**ఎల్ బి నగర్ మే 13 (జనం సాక్షి )**

ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి మద్దతుగా ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ నియోజక వర్గంలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకొన్నారు. కార్యకర్తలను, నాయకులను మోటివేషన్ చేస్తూ పోలింగ్‌శాతం పెంచేందుకు కృషి చేశారు. ఓటర్స్ నాడీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సమస్యలెమైన ఉంటే రండి పరిష్కారిస్తామన్నారు. హయత్‌నగర్, మనసురాబాద్, ఎల్‌బి నగర్, చంపాపేట్ దిల్‌సుక్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. మాజీ కార్పొరేటర్ లక్ష్మి ప్రసన్న ఉమేషగౌడ్ పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు

- అంతాయిపల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ గౌతం
- శామీర్ పేట పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్న బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్
- తూముకుంట మున్సిపల్ లో 59. 58 శాతం
- శామీర్ పేట మండలంలో 67.28శాతం పోల్






**శామీర్ పేట (జనంసాక్షి) :** ఉమ్మడి శామీర్‌పేట మండలంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం తూముకుంట మున్సిపల్ శామీర్ పేట మండలం, మూడు చింతలపల్లి మండలంలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గ.ల వరకు పోలింగ్ నిర్వహించారు. తూముకుంట మున్సిపల్, శామీర్‌పేట మండలం, మూడు చింతలపల్లి మండలంలో వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, వికలాంగులు, మహిళలు, యువతీలు, యువకులు ఎంతో ఉత్సాహంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు.

**అంతాయిపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్**

తూముకుంట మున్సిపల్ పరిధిలోని అనకాపల్లిలో జిల్లా కలెక్టర్ గౌతమ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ సరళి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన నాయకులు. ఉమ్మడి శామీర్ పేట మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను నాయకులు సందర్శించి పోలింగ్ సరళి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రం శామీర్ పేట పోలింగ్ కేంద్రంలోఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పోలింగ్ సరళి విధానాన్ని పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి షామీర్పేట పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ఉమ్మడి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ విధానాన్ని అడిగి తెలుసుకున్నాడు. బొమ్మ రాస్ పేటలో నక్క ప్రభాకర్ గౌడ్ తన ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రాష్ యాదవ్ మూడు చింతలపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.

**పోలింగ్ బూత్‌లో మొదటి ఓటును వినియోగించుకున్న కొత్త రామారావు...**

ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సెయింట్ జోసెఫ్ స్కూల్లో సోమవారం పోలింగ్ ప్రారంభం అవ్వగానే మొదటి ఓటును వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రెండువ ఓటు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మైపాల్ రెడ్డి వినియోగించుకున్నారు.

**డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లో కార్పొరేటర్ శిరీష..**

డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తమ ఓటు హక్కును ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ స్కూల్లో వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం లాంటిదని అన్నారు. అవినీతిని సూటిగా ప్రశ్నించే ధైర్యం లేనప్పుడు ఓటు ద్వారా తీర్పు చెప్పాలన్నారు.

**ప్రభుత్వం తోపాట రాజకీయ పార్టీలు ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కల్పించాలి..**

లోక్సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం పోలింగ్ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కాప్రా సర్కిల్ పరిధిలోని వివిధ పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతులలో ఏజెంట్లుగా పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను పోలింగ్ శారీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మరోసారి రానున్నది బిజెపి ప్రభుత్వ మే అని అన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఓటింగ్ శాతం పెరగడానికి ప్రభు త్వ యంత్రాంగంతో పాటు వివిధ రాజకీయ పార్టీలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు నాదం, సీనియర్ నాయకులు కాసుల సురేందర్ గౌడ్, కొమ్ము నర్సింగ్, మచ్చ లక్ష్మణ్ గౌడ్, ఇస్లావత్ హరినాయక్, శ్రీకాంత్ వంశరాజ్, తదితరులు పాల్గొన్నారు.

**పోలీసులతోపాటు సాయుధ బలగాలు ఒక టీంగా ఏర్పడి భద్రత కల్పిస్తున్నాం..**

**రాచకొండ సిపి తరుణ్ జోష్.**

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ ఎం ఆర్ ఆర్ స్కూల్ భవనంలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 86, 87, 89, 90 లను రాచకొండ సిపి తరుణ్ జోష్, రాచకొండ డిసిపి పివి పద్మజ్యోతితో కలిసి సందర్శించారు. సెక్టార్ రిటర్నింగ్ ఆఫీసర్‌ను ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా పోలీస్ సిబ్బందితోపాటు వివిధ సాయుధ బలగాలు ఒక టీంగా పనిచేసి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను కల్పించమన్నారు. కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాలలో ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరుగుతుందన్నారు. పౌరులకు భద్రతతో పాటు వారి హృదయాలలో శాంతి, ప్రశాంతత, సామరస్య భవాని అందించడానికి మేమంతా కృషి చేస్తున్నామన్నారు.



# ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు..



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 13 (జనంసాక్షి) :** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అంతాయిపల్లి లో ఓటు హక్కును వినయోగించుకున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ఈటెల రాజేందర్ కుటుంబసభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు.





# ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు మే 13 (జనంసాక్షి) :** చేవేళ్ల పార్లమేంట్ ఎన్నికల సందర్భంగా తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. అదేవిధంగా ఆర్బిఓఎల్ సిఈఓ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు పట్టణంలోని 13వ వార్డులో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఓటు హక్కుకు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఘనవిజయం సాధించబోతున్నారని ధీమ వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న కౌన్సిలర్ నిరజ బాల్రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం

- ఐదు గంటల వరకు 67.67 శాతం పోలింగ్...పెద్ద ఎత్తున ఓటేసిన ప్రజలు.
- వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు.
- ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రక్రియపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మానిటరింగ్.
- పలు పోలింగ్ కేంద్రాల పరిశీలన
- అర్ధరాత్రి స్ట్రాంగ్ రూములకు చేరుకున్న ఈవీఎంలు




**కరీంనగర్ బ్యూరో, మే 13 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షణలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. దీంతో పోలింగ్ ప్రక్రియ పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవహాల్లో సాఫీగా సాగింది. పోలింగ్ ప్రక్రియ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగింది. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ 67.67 శాతం నమోద యింది. పార్లమెంట్ పరిధిలో 2194 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 17,97,150 మంది ఉన్నారు, ఇందులో పురుషులు 8,77,483, మహిళలు 9,19,565 మంది ఉన్నారు. ట్రాన్స్ జెండర్లు 102 మంది, ఓవర్సీస్ ఎలక్ట్రోస్ 178, 18 నుంచి 19 సంవత్సరాల మధ్య యువత 46,701 మంది, సర్వీస్ ఎలక్టోర్స్ 1018 మంది ఉన్నారు.. 7 గంటల నుంచి 9 గంటల వరకు పోలింగ్ శాతం 10.01, 9 నుంచి 11 గంటల వరకు 26.14 శాతం, 11 గంటల నుంచి ఒంటిగంట వరకు 45.11 శాతం, ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు 58.24 శాతం, మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు 67.67 శాతం పోలింగ్ నమోదయింది. అదేవిధంగా నియోజకవర్గాల వారీగా చూస్తే సాయంత్రం ఐదు గంటల వరకు కరీంనగర్ నియోజకవర్గంలో 55.82 శాతం పోలింగ్, చొప్పదండిలో 70.13, వేములవాడలో 71.26, సిరిసిల్లలో 69.58, మానకొండూర్ లో 71.11, హుజురాబాద్ లో 68.67, హుస్నాబాద్ నియోజక వర్గంలో 73.63 శాతం పోలింగ్ నమోదయింది. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కరీంనగర్లో మహిళా డిగ్రీ, వానికేతన్ డిగ్రీ కళాశాల, ముక్రాంపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. చొప్పదండిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మానకొండూర్ లో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్లో ఆర్డీఓ కే మహేశ్వర్, హుజురాబాద్ లో ఆర్డీవో రమేష్ బాబు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఉదయం ఏడు గంటల నుంచే ఓటు వేసేందుకు ప్రజలు క్యూ కట్టారు. పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించు కున్నారు. వయో వృద్ధులు, దివ్యాంగులు కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్ ఏర్పాటు చేశారు. వాహన సౌకర్యం సమకూర్చారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 2194 పోలింగ్ కేంద్రాల్లో బ్యాలెట్స్ యూనిట్లు 5500, కంట్రోల్ యూనిట్లు 2743, వీవీ ప్యాట్స్ ను 3077 ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బంది 10,200 మంది విధులు నిర్వర్తించారు. సీపీ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 2500 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగింది. సోమవారం అర్ధరాత్రి వరకు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలు కరీంనగర్ లోని స్ట్రాంగ్ రూములకు చేరుకున్నాయి. పోలింగ్ అధికారులు, సిబ్బంది తగిన భద్రత మధ్య వాహనాల్లో ఈవీఎం లను కరీంనగర్ కు తరలించారు. స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలను భద్రపరిచారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, అధికారులు పర్యవేక్షించారు. ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో 24 గంటల పాటు నిఘా ఉండనుంది. మొత్తానికి పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

# పోలింగ్ బహిష్కరించిన గ్రామాలు

- తమ గ్రామాలను నిర్లక్ష్యం చేశారని నిరసన



హైదరాబాద్, మే13 (జనంసాక్షి): తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రాష్ట్రంలోని పలు గ్రామాల ప్రజలు సోమవారం జరుగుతున్న పోలింగ్‌ను బహిష్కరించారు. తమ గ్రామ సమస్యలు పరిష్కరించడం లేదంటూ.. ఆ యా గ్రామాల ప్రజలు పోలింగ్‌కు దూరంగా ఉన్నారు.

నాగర్ కర్నూలు మండలంలోని బల్మూర్‌లో మైనింగ్‌కి ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆ క్రమంలో పోలింగ్‌ను బహిష్కరించినట్లు వారు తెలిపారు. అలాగే ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు మండలం రాయమాదారంలో గ్రామస్తులు సైతం పోలింగ్‌ను బహిష్కరించారు. ఎన్ఎస్పీ కాలువపై వంతెన నిర్మించలేదని వారు ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలింగ్ బహిష్కరించినట్లు వారు పేర్కొన్నారు.అదే విధంగా యాద్రాద్రి జిల్లా పోచంపల్లి మండలంలోని కనుముక్కల గ్రామస్తులు ఈ ఎన్నికలను బహిష్కరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేసినా.. వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికలను బహిష్కరించినట్లు వారు స్పష్టం చేశారు. అయితే తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇస్తే.. ఓటు వేసేందుకు తామంతా సిద్ధమని కనుముక్కల గ్రామస్తులు ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా నిర్మల్ జిల్లాలోని కడెం మండలంలోని అల్లంపల్లి గ్రామస్తులు కూడా పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. తమ గ్రామంలో రహదారి సమస్య ఉందని.. దీనిని చాలా కాలంగా ప్రభుత్వం పరిష్కరించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మరోమారు పాఠశాలలకు బాంబు బెదిరింపులు

- వెంటనే రంగంలోకి దిగి తనిఖీలు చేసిన పోలీసులు

**లక్నో, మే13 (జనంసాక్షి) :** దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అకతాయిల ఆగడాలు రోజు రోజుకు శృతి మించుతున్నాయి. ఎయిర్ పోర్టులు, పాఠశాలలు, ఆసుపత్రులకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఆ క్రమంలో ఆ సమయంలో సదరు సంస్థల సిబ్బంది పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. తాజాగా ఉత్తరప్రదేశ్ లక్నోలోని గోమతి నగర్‌లో పలు పాఠశాలలకు సోమవారం ఉదయం ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులను గ్రౌండ్‌లోకి తరలించి.. మీ పిల్లలను ఇంటికి తీసుకు వెళ్లాలంటూ.. వారి తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం సమాచారం అందించింది. మరోవైపు పోలీసులు, భద్రత సిబ్బంది, బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్ బృందం ఆ యా పాఠశాలలకు చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తుంది. ఇంకోవైపు ఆదివారం న్యూఢిల్లీలోని బురారీ, సంజయ్ గాంధీ ఆసుపత్రులకు సైతం బాంబు బెదిరింపులు వచ్చాయి.అలాగే అంతకుముందు న్యూఢిల్లీలోని వివిధ పాఠశాలలకు ఇదే తరహాలో బాంబు బెదిరింపులు అందాయి. ఇక నాగపూర్, గోవా, జైపూర్ విమానాశ్రయాలకు సైతం బాంబు బెదిరింపులు అందాయి. పోలీసులు, భద్రత సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ఇవన్నీ నకిలీ బెదిరింపులని వారు తేల్చి చెప్పారు. ఇంకోవైపు.. ఈ బాంబు బెదిరింపులపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇటుక బట్టీలకు అక్రమంగా బొగ్గు రవాణా..



- విలాసాగర్ బట్టీల వద్ద డంపులు..
- సింగరేణి అధికారుల ఆరా..
- పోలీసుల అదుపులో ఇద్దరు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :** జిల్లాలోని ఇటుక బట్టీలకు అక్రమంగా బొగ్గు రవాణా అవుతోంది. జిల్లాలోని అనేకచోట్ల బొగ్గుతో ఇటుక బట్టీలను కాల్చుతున్నారు. ఇటుక బట్టిల వద్ద విచ్చలవిడిగా బొగ్గు కనిపిస్తున్నా, వారిని అడిగేవారు కరువయ్యారు. విచ్చలవిడిగా అక్రమంగా బొగ్గును తెరచాటున తెప్పించుకుంటూ ఇటుక బట్టీలకు వాడుతున్నారు. సింగరేణిలో పగడ్బందీగా సెక్యూరిటీ ఉన్నప్పటికీ, దొడ్డిదారిన ఈ బొగ్గు ఇటుక బట్టీలకు ఎలా వెళ్తుంది అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇంటి దొంగలే ఇటుక బట్టీలకు అక్రమంగా విక్రయిస్తున్నారా.. లేక ఇటుక బట్టీల వ్యాపారులే సింగరేణి లో ఉన్న బొగ్గును తస్కరించి పట్టుకెళ్తున్నారా..? అనే విషయాలు రహస్యంగానే ఉండిపోతున్నాయి. దీనిపై అధికారులు పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా విలాసాగర్ బట్టీల వద్ద బొగ్గు అక్రమ నిల్వలు ఉన్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై సింగరేణి అధికారులు ఆరా తీస్తున్నారు. పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం విలాసాగర్ లో ఉన్న ఇటుక బట్టీలకు సింగరేణి బొగ్గు వాడుతున్నారు. అయితే ఆ బొగ్గు ఎక్కడి నుండి తీసుకు వచ్చారోననే అనుమానాలున్నాయి. ఈ బొగ్గును అనుమతులు లేకుండా తరలించి పెద్ద ఎత్తున నిల్వ చేసినట్లు సింగరేణి అధికారులకు సమాచారం అందింది. దీంతో ఆదివారం రాత్రి రామగుండం, భూపాలపల్లి సింగరేణి సెక్యూరిటీ, అధికారులు తమ సిబ్బందితో దాడులు చేశారు. ఈ దాడుల్లో ఇటుక బట్టీల వద్ద సుమారు 50 టన్నుల బొగ్గు నిల్వ ఉండటంతో పట్టుకున్నట్లు సమాచారం. సంబంధిత ఇటుక బట్టిల వ్యాపారులు, అక్కడ పనిచేస్తున్న వారు దీనికి సంబంధించిన రశీదులు చూపక పోవడంతో అక్కడే ఉన్న ఇద్దరిని కాటారం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ బొగ్గు వారికి ఎక్కడి నుండి వచ్చింది, కొనుగోలు చేశారా..తస్కరించారా? ఏ ప్రాంతానికి చెందిన గ్రేడ్ బొగ్గు అనే విషయం తెలుసుకునేందుకు రామగుండం సింగరేణి అధికారులు శాంపిల్స్ తీసుకుని టెస్ట్ కు పంపించినట్లు తెలిసింది. గోదావరిఖని పరిధిలో ఓ కాంట్రాక్టర్ ద్వారా బొగ్గు పక్కదారి పట్టినట్లుగా అందిన సమాచారంతో అధికారులు అనుమానిస్తూ ఆ కోణంలో వివరాలు సేకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటుక బట్టిలు నిర్వహించే వారు చంద్రాపూర్ లో బొగ్గు కొనుగోలు చేసినట్లు రసీదులు చూపించారని, సింగరేణి అధికారులు మాత్రం అంత దూరం నుండి అంత వ్యయం వెచ్చించి ఇటుక బట్టిలకు బొగ్గు ఇక్కడికి తెచ్చే అవకాశం లేదనేది అభిప్రాయం వ్యక్తం చేస్తూ తమదైన శైలిలో వివరాలు సేకరిస్తున్నారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకునేందుకు సింగరేణి అధికారులు ముందుకు వెళుతున్నారు. ఈ విషయం సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం కు తెలియడంతో దీనిపై పూర్తి విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది..



# ఓటింగ్ కేంద్రాల వద్ద సెల్ఫీపాయింట్

- ఇసి నిర్ణయంతో సత్ఫలితాలు




**హైదరాబాద్, మే 13 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. ఓటు వేసేందుకు వయోజనులు ఉదయమే పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలని ఎన్నికల సంఘం ప్రజలకు పిలుపునిచ్చింది. ఓటు హక్కు విధిగా ఉపయోగించుకోవాలని సెలబ్రిటీలు కోరారు. ఈ సారి పోలింగ్ కేంద్రాల వద్ద సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. జనాలు సెల్ఫీ అంటే ఇంట్రెస్ట్ చూపించడంతో వారి అభీష్టం మేరకు సెల్ఫీ పాయింట్ నెలకొల్పారు. దీంతో కొందరు ఓటు అంటే ఇంట్రెస్ట్ చూపని వారు కూడా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేస్తున్నారు. ఓటు వేసిన తర్వాత సెల్ఫీ దిగుతున్నారు. ఆ పిక్స్ వాట్సాప్ స్టేటస్, వాట్సాప్ గ్రూపులు, ఫేస్ బుక్, ఎక్స్‌లో షేర్ చేస్తున్నారు. మేము ఓటేశాం.. మరి మీరు అని ఫ్రెండ్స్‌ను అడుగుతున్నారు. ఓటు హక్కు గురించి సోషల్ మీడియా వేదికగా అవగాహన కల్పిస్తున్నారు. ఆ సెల్ఫీ పాయింట్ మీద ఇలా రాసి ఉంది. 'మెరుగైన భవిష్యత్ కోసం ఓటు వేయండి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు నీ ఆయుధం. ఈ రోజు నేను నా ఓటు హక్కును వినియోగించుకున్నాను. మరి మీరు అని' రాసి ఉంది. సెల్ఫీ పాయింట్ అని కింద ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం, నియోజకవర్గం పేరు కూడా ఉంది. ఓటు హక్కు బాధ్యతను ఎన్నికల సంఘం సెల్ఫీ పాయింట్ ద్వారా తెలియజేసింది. సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయడం వల్ల జనాల నుంచి మంచి స్పందన లభిస్తోంది. గతంలో కన్నా ఓటింగ్ శాతం పెరుగుతోంది. ఈ విషయం పోలింగ్ శాతం చూస్తే అర్థమవుతోంది. సాయంత్రం వరకు అది మరింత పెరిగే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు అంచనా వేశారు. తెలంగాణలో ఈ రోజు వాతావరణం కూడా చల్లగా ఉండటం ఓటింగ్ శాతం పెరిగేందుకు కలిసి వస్తోంది.

### బిఎల్‌ఓల నిర్లక్ష్యంతో పోలింగ్ చీటీలు లేక

# ఇబ్బంది పడ్డ ప్రజలు

- మొరాయించిన ఈవీఎంలు





పెద్దవంగర, మే 13 (జనంసాక్షి) : మండలంలో పోలింగ్ చీటీలు లేకపోవడంతో బిఎల్ఓలకు ప్రజలకు మధ్య జరిగిన ఘర్షణ పెద్దవంగర మండలంలో మొత్తం 20 గ్రామపంచాయతీలకు గాను 31 బూతులలో సోమవారం పోలింగ్ జరిగింది. మండలంలో చిన్న చిన్న అవాంతరాల తప్ప పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పెద్దవంగరలో పోలింగ్ చీటీలు సరిగా పంపిణీ చేయలేదని బిఎల్ఓ లకు ప్రజలకు మధ్య ఘర్షణ జరిగింది. ఎన్నికల పోలింగ్ శాతాన్ని పెంచాలని ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. ఎన్నికల ముందు రోజు వరకు బిఎల్ వో లు ఆయా బూత్ కు సంబంధించిన పోలింగ్ చీటీలను నిబంధనల ప్రకారం ప్రజలకు అందజేయాలి. పెద్దవంగరకు చెందిన బూత్ నెంబర్ 200, 201, 202, 203 కు సంబంధించిన బిఎల్వోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలకు పోలింగ్ చీటీలు సక్రమంగా అందజేయలేదు. దీంతో ఎన్నికల రోజు అనగా సోమవారం హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రజలు తన ఓటు హక్కును సద్విని చేసుకోవడానికి పోలింగ్ కేంద్రానికి రావడంతో తమ ఓటు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ చీటీలు తమకు అందజేయలేదని బి ఎల్ ఓ లకు ప్రజలకు మధ్య కొంత సేపు ఘర్షణ జరిగింది. సంబంధించిన అధికారులు వచ్చి బిఎల్ఓ లపై ఆగ్రహం వ్యక్తం చేసి నూతన చీటీలు రాసి ఇవ్వడంతో ప్రజలు అసహన వ్యక్తం చేస్తూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

**మొరాయించిన ఈవీఎంలు**

మండలంలోని ఎల్బీ తండా బూత్ నెంబర్ 199లో, చిట్యాల గ్రామంలోని 222 బూత్ నెంబర్ లో దాదాపు 30 నిమిషాల పాటు పోలింగ్ కు అంతరాయం జరిగింది. పోలింగ్ తిరిగి కొనసాగింది. మండలంలోని ఆయాబూతులను తాసిల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్ సందర్శించి ఇలాంటి సమస్యలు రాకుండా తల చర్యలు తీసుకున్నారు.

# సిబిఎస్ఇ ఫలితాలలో పారమిత ప్రభంజనం



**కరీంనగర్ బ్యూరో, మే 13 (జనం సాక్షి) :** సోమవారం రోజు సిబిఎస్ఇ విడుదల చేసిన 10వ , 12వ తరగతి ఫలితాలలో పారమిత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, అధ్భుత విజయాలను సాధించినారు. పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10 వతరగతిలో 100% ఉత్తీర్ణత , 12వ తరగతి పిసిఎం , పిసిబి ఫలితాలలో కూడా 100% ఉత్తీర్ణత సాధించారు. 10వ తరగతి ఫలితాల్లో మన్వా మెహ్వాష్ 97.47 అగ్రగామిగా నిలిచింది. లక్ష్మిహసిని 95.6%, నందన్ ప్రణవ్ 95.2%, స్ఫూర్తి 95%. ఆశిష్ 94.6% లు తర్వాతి స్థానాల్లో నిలచారు. 46% విద్యార్థులు 80% కంటే ఎక్కువ మార్కులు సాధించారు. కాగా 12వ తరగతిలో ఎంపీసీ లో గట్టు మనస్విని 94% అగ్రస్థానంలో నిలిచారు. నిర్మల కృష్ణ తేజ 91% దేశీని సహర్ష్ 90%తో తర్వాత స్థానాల్లో నిలచారు. బైపీసీలో బొమ్మడి శివ 95% శాతం తో అగ్రగామిగా నిలవగా అయాన్ 91 శాతంతో , బిఈఏ లో శ్రేష్ట 82% తో తర్వాత స్థానాలలో నిలిచారు. 10 ,12వ తరగతిలో విద్యార్థులు సాధించిన విజయాలు వారి కృషికి నిదర్శనమని ఇందుకు ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని విద్యార్థులను పాఠశాలల అధినేత డా .ఇ. ప్రసాదరావు అభినందించారు. వారికి మద్దతునిచ్చిన ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, ఉపాధ్యాయులను , సమన్వయకర్తలను అభినందించారు. పాఠశాల విద్యార్థుల విజయానికి గర్వపడుతున్నామని, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి పాఠశాల మూలమని కొనియాడారు.


Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105